

తలుపు లేకుండా ఉన్న మరుగుదొడ్లు



ర్యాక్‌లు లేకపోవడంతో మంచాలపై ఉంచిన బ్యాగ్‌లు, దుస్తులు

ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీలో సమస్యలు తిష్టవేశాయి. విద్యార్థులను వణికిస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం పుణ్యమా అని అద్దె కళాశాలలో నడుస్తున్న ఒంగోలు ట్రిపుల్ ఐటీలో కనీస వసతులు కరువయ్యాయి. ముఖ్యంగా నగరంలోని దక్షిణ బైపాస్‌లో ఉన్న రావ్ అండ్ నాయుడు క్యాంపస్ పరిస్థితి దారుణంగా తయారైంది. పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఎలుకలు, దోమలతో సహవాసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఎలుకలు కొరికినా పట్టించుకునే వారే లేరు. ఇక విద్యార్థులకు సరిపడా బాత్‌రూంలు లేవు. నీటి వసతి అంతంతమాత్రమే. క్యాంపస్‌లో తమకు భద్రత లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్న పరిస్థితి. అధికారులు ఎంతకీ స్పందించకపోవడంతో విసుగుచెందిన వారు సోమవారం ఏకంగా రోడ్డెక్కారు.

వామ్మో.. ట్రిపుల్ ఐటీ!

- కనీస వసతులు కరువు
- బాత్‌రూంల పరిస్థితి అధ్వానం
- దోమల బెడదతో ఇక్కట్లు
- 70మందిని కొరికిన ఎలుకలు
- పారిశుధ్యం అసలే లేదు
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- విసిగిపోయి రోడ్డెక్కిన విద్యార్థులు
- సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా
- సంఘీభావం తెలిపిన దామచర్ల



ఒంగోలులోని ట్రిపుల్ ఐటీ కాలేజీ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థినులు



ట్రిపుల్ ఐటీ కళాశాల హాస్టల్ గదులను పరిశీలిస్తున్న దామచర్ల



వసతులు లేవు



కళాశాలలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. బాత్‌రూంలు బాగా లేవు. నీటి వసతి సరిగా లేదు. దోమల బెడదతో నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నాం. ఎలుకలు తిరుగుతున్నాయి. సామాన్లను ఎక్కడ పెట్టాలో తెలియక ఇబ్బంది పడుతున్నాం. అధికారులు పట్టించుకోవాలి.

మణి, ట్రిపుల్ ఐటీ విద్యార్థి

అమ్మాయిల పరిస్థితి మరింత దారుణం



కళాశాలలో అమ్మాయిల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మా వ్యక్తిగత గోప్యతకు ఇబ్బందికరంగా ఉంది. బాత్‌రూంల తలుపులు, కిటికీలు పగిలిపోయి ఉన్నాయి. దోమల దెబ్బకు తట్టుకోలేక పోతున్నాం. అందరికీ దద్దుర్లు వచ్చాయి. నిద్ర కూడా కరువైంది.

-వాత్సల్య, ట్రిపుల్ ఐటీ విద్యార్థిని

ఒంగోలు (విద్య), ఫిబ్రవరి 26 : ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వసతుల లేమితో అల్లాడుతున్నారు. ఒంగోలుతోపాటు మంజూరైన శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి సొంత భవనాలను సమకూర్చారు. ఒంగోలులో మాత్రం అద్దె భవనాల్లోనే ఎటువంటి సౌకర్యాలు లేకుండా నెట్టుకొస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటైన నాలుగు ట్రిపుల్ ఐటీల్లో ఒంగోలు ట్రిపుల్ ఐటీ పరిస్థితే చాలా దారుణంగా తయారైంది. ఇప్పటివరకూ అసలు జిల్లాలో ఎక్కడ ఏర్పాటు చేస్తారన్న దానిపైనే పాలకులకు స్పష్టత లేని పరిస్థితి. ఏళ్లుగా అద్దె భవనాల్లోనే నడిపిస్తున్నారు. ఇక ప్రధానంగా నగరంలోని దక్షిణ బైపాస్‌లో ఉన్న రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లోని ట్రిపుల్ ఐటీ విభాగంలో కనీస వసతులు కరువై విద్యార్థులు అల్లాడిపోతున్నారు. అక్కడ నాలుగు హాస్టల్ బ్లాక్‌లు ఉండగా బ్లాక్‌కు 250మంది ఉంటున్నారు. ఒక్కో రూముకు 25మంది విద్యార్థులు ఉన్నారు. కాగా బ్లాక్ మొత్తానికి కలిపి పది బాత్‌రూంలు మాత్రమే ఏర్పాటు చేశారు. అందులో ఐదు ఎప్పుడూ మరమ్మతులలోనే ఉంటున్నాయి. మిగిలిన ఐదింటితోనే 250మంది సర్దుకోవాల్సి వస్తోంది. బాత్‌రూంలు తక్కువగా ఉండటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్య ఉంది.

ఎలుకలు, దోమల బెడద

హాస్టల్ గదులలో ఎలుకలు స్వైరవిహారం చేస్తున్నాయి. వాటి బెడదతో విద్యార్థులు వణికిపోతున్నారు. ఇప్పటికి సుమారు 70మందిని ఎలుకలు కొరికినట్లు వారు చెబుతున్నారు. అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదు. హాస్టల్ భవనంలో కనీస వసతులు లేవు. కేవలం తరగతి గదులనే వారికి హాస్టల్ గదులుగా కేటాయించారు. అవసరమైన ర్యాక్(అలమారా)లు లేవు. రోజూ తమ సామన్లను పగలంతా మంచాలపై ఉంచాల్సిన పరిస్థితి. రాత్రికి రాగానే వాటిని తీసి మంచం కింద ఉంచి పడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. విద్యుత్ స్విచ్‌బోర్డులు పగిలిపోవడంతో ఏ స్విచ్ వేస్తే ఎక్కడ షాక్ తగులుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కళాశాల ప్రాంగణంలో మురుగు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమకాటు వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. బాత్‌రూంల నుంచి కూడా మురుగునీరు వస్తుండటంతో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. విద్యార్థుల హాస్టల్ గదుల కిటికీలకు ఏర్పాటు చేసిన మెష్‌లు కూడా చిరిగిపోయాయి. దీంతో రాత్రుళ్లు దోమల దెబ్బకు పిల్లలు నిద్రపోలేకపోతున్నారు. తాగునీటి వనరు దగ్గర కూడా చెత్తాచెదారం పేరుకున్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.

పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దామచర్ల

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వెంటనే అక్కడకు చేరుకున్నారు. దీంతో విద్యార్థులు ఆయన ఎదుట తమ గోడును వెళ్లబోసుకున్నారు. కళాశాలలో కనీస సౌకర్యాలు లేక నరకం అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జనార్దన్‌ను తమ గదులకు తీసుకెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులను చూపించారు. అన్ని ట్రిపుల్ ఐటీల్లో మాదిరిగానే తమ వద్ద ఫీజులు వసూలు చేస్తూ కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గదులలోని దయనీయ పరిస్థితిని చూసి జనార్దన్ చలించిపోయారు. వెంటనే కలెక్టర్ దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు ట్రిపుల్ ఐటీ అధికారులతో మాట్లాడి ఆందోళనను విరమించారు.

రోడ్డెక్కిన విద్యార్థులు

ఇన్నేళ్లుగా ఓర్చుకున్న విద్యార్థులు సహనం నశించి సమస్యల పరిష్కారం కోసం సోమవారం రోడ్డెక్కారు. మూకుమ్మడిగా తరగతులను బహిష్కరించి క్యాంపస్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేశారు. సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్థులు ఈ నిరసనలో పాల్గొన్నారు. అధికారులకు తమ సమస్యలను పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక రోడ్డెక్కాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు దోమకాటు వల్ల ఏర్పడిన దద్దుర్లను చూపించి తమ దుస్థితిని తెలియజేశారు. తమ వ్యక్తిగత భద్రతకు ఆటంకంగా ఉందని వాపోయారు.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ట్రిపుల్ ఐటీ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు చేస్తున్న ధర్నాకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మద్దతు తెలిపారు. కలెక్టర్ క్యాంపస్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



పీడీ శీనారెడ్డికి సమ్మె నోటీసు ఇస్తున్న డ్వామా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

నేటి నుంచి డ్వామా ఉద్యోగుల సమ్మె

- సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా
- పీడీకి నోటీసులు అందజేత

ఒంగోలు (కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం నుంచి సమ్మెబాట పడుతున్నారు. సమస్యలను పరిష్కరించాలని అనేకసార్లు ఉన్నతాధికారులను కలిసినా పట్టించుకోకపోవడంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. సుమారు నాలుగు వేలమంది ఉద్యోగులు సమ్మెకు దిగుతుండటంతో కార్యకలాపాలన్నీ స్తంభించనున్నాయి. డ్వామాలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గ్రేడ్ ఫిక్సేషన్ చేయాలని, 23శాతం పీఆర్సీ అమలుచేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎస్‌టీఈలో చేర్చాలని ప్రధానంగా వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని డ్వామా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కవిత, సురేష్ తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా డ్వామా పీడీ శీనారెడ్డికి యూనియన్ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారు. మంగళవారం నుంచి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆయనకు తెలిపారు.



ఉప్పుగుండూరు వద్ద ప్రారంభించిన అండర్‌పాస్

రైల్వే అండర్ పాస్ ప్రారంభం

- వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని మోదీ

నాగులుప్పలపాడు (ఒంగోలు రూరల్), ఫిబ్రవరి 26 : మండలంలోని ఉప్పుగుండూరు రైల్వేస్టేషన్‌కు ఉత్తరాన ఆర్‌యూబీ 225 రైల్వే అండర్ పాస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ అండర్‌పాస్ సముద్ర తీరప్రాంత గ్రామాల ప్రజల రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీఎం రైల్వే అభివృద్ధి, ప్రజలకు సేవలపై ప్రసంగించగా స్థానికులు వీక్షించారు. ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏడీఈ కె.శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ కె.సురేంద్ర, కమర్షియల్ సూపర్‌వైజర్ జి.సత్యనారాయణ, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ వి.ముని, రైల్వే స్టేషన్‌మాస్టర్ శ్రీనివాసరావు, నీలాయపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు, పొగాకు బోర్డు సభ్యులు పొద వరప్రసాదు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల సంక్షేమం

- రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా పనిచేయాలి
- 'జయహో బీసీ'లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 26 : 'బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే పార్టీ ఆవిర్భవించింది. బీసీలను మోసం చేసిన వైసీపీ ఓటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి' అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో జయహో బీసీ కార్యక్రమం సోమవారం నగరంలోని బృందావనం ఫంక్షన్ హాలులో నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దామచర్ల మాట్లాడుతూ నాడు ఎన్టీరామారావు బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అన్ని రంగాల్లోనూ బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, చట్టసభల్లోనూ వారిని కూర్చునేలా చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను విడగొట్టి 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, వాటికి ఒక్క పైసా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. సబ్‌ప్లాన్ నిధులు ఇవ్వకపోవడంతోపాటు బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యే రుణాలను తొలగించిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ తొలగించిన బీసీ పథకాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. వైసీపీని శాశ్వతంగా ఓడించడానికి పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాలని దామచర్ల పిలుపునిచ్చారు. నూకసాని మాట్లాడుతూ గతేడాది జరిగిన మినీ మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన విధంగా బీసీల రక్షణ చట్టం తీసుకువస్తారని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 37మంది బీసీలపై దాడులు చేసి పొట్టన పెట్టుకున్నదన్నారు. వైపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో బీసీ విద్యార్థులకు రీయింబర్సుమెంట్, విదేశీ విద్య, కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాలు అందించామన్నారు. వీటన్నింటినీ తొలగించిన దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.



బీసీ సదస్సులో అభివాదం చేస్తున్న దామచర్ల, నూకసాని, ఇతర టీడీపీ నాయకులు

అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నందిగం బ్రహ్మయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్, నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, వైవీ.సుబ్బారావు, కొఠారి శ్రీనివాసరావు, ఇ.సుబ్రమణ్యం, పెళ్లూరి చినవెంకటేశ్వర్లు, టి.అనంతమ్మ, టి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ఆది నుంచే వేట

- మాగుంటను వెంటాడిన జగన్
- చివరి యత్నంగా మానసిక దాడి
- టికెట్ ఇవ్వకుండా అవమానం
- ఇవే అంశాలపై నేడు, రేపు అనుచరులతో ఒంగోలు ఎంపీ చర్చలు
- కందుకూరులో సిద్ధం సామగ్రిని ఎవరూ తీసుకోని వైనం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

కష్టాల్లో ఉన్నప్పుడు రారమ్మని పిలిచారు. అధికారంలోకి రాగానే ఎదురుదాడి ప్రారంభించారు. తొలుత ఆర్థిక వనరులపై దాడి. ఆ తర్వాత ఆయన మాటచెల్లకుండా అధికారులపై ఆంక్షలు. ఇంకోవైపు కేంద్రం నుంచి అభివృద్ధి పనులకు నిధులు తెస్తే రాష్ట్రా వాటా నిధులివ్వకుండా అడ్డుకోవడం. ఎదురువెళ్లి నమస్కరించినా అగౌరవపరిచి పొమ్మనకుండా పొగబెట్టడం. తాజాగా సోషల్ మీడియాలో పాపమంతా బీజేపీదే అన్న అసత్య ప్రచారాలకు దిగడం. ఇవన్నీ ఒంగోలు వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి విషయంలో సీఎం జగన్, ఆయన పార్టీ సాగించిన అకృత్యాలు. ఈనేపథ్యంలో మాగుంట మంగళ, బుధవారాల్లో ఒంగోలులో మకాం వేసి అనుచరులు, అభిమానులతో మంతనాలు జరిపి తన రాజకీయ భవితవ్యంపై తుదినిర్ణయాన్ని అధికారికంగా తీసుకోనున్నారు.

వ్యాపారాలపై ఆంక్షలు

వైసీపీ 2019లో ఎలాగైనా విజయం సాధించాలన్న ఆకాంక్షతో వైసీపీ స్థానికంగా పేరు, ప్రతిష్టలున్న నేతలందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అందులో భాగంగా మాగుంటతో రాయబారాలు నడిపి ఆయనపై ఒత్తిడి చేసి పార్టీలో చేర్చుకుని ఒంగోలు ఎంపీగా రంగంలోకి దింపింది. ఘనవిజయం సాధించిన మాగుంట ఎప్పటిలాగే వైసీపీలో చురుకైన పాత్ర పోషించే ప్రయత్నం చేయగా ఆరంభంలోనే ఆయనకు చుక్కెదురైంది. ఆయన వ్యాపార లావాదేవీలు, కార్యకలాపాలపై ఆంక్షలు విధించింది. సింగరాయకొండ ఫ్యాక్టరీని మూతవేసింది. రాష్ట్రంలోనే లిక్కర్ వ్యాపారాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత నియోజకవర్గంలో ఆయన చేసే అభివృద్ధి పనులకూ ఆటంకాలు కల్పించింది. ఉదాహరణకు కేంద్రప్రభుత్వం నుంచి కొన్ని అభివృద్ధి పనులకు నిధులు రాబట్టినా వాటిని రాష్ట్రం అడ్డుకుంది. చివరికి ఒంగోలు, సూరారెడ్డిపాలెం, గిద్దలూరు, టంగుటూరులలో రైల్వే ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణాలకు అనుమతులు తెచ్చారు. అయితే మాగుంట తెచ్చారు కాబట్టి ఆ బ్రిడ్జిలకు రాష్ట్రప్రభుత్వం వాటా ఇవ్వలేదు. దీంతో విసిగివేసారిన మాగుంట మొత్తం కేంద్రం నిధులతోనే ఆ పనులు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. అయినా భూసేకరణ విషయంలో ప్రభుత్వం సహకరించకపోవటంతో అవి ముందడుగు వేయలేదు. మరోవైపు ఎంపీ నిధులతో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతుంటే స్థానికంగా ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల ద్వారా అడ్డుపుల్లలు వేయించారు. అదేసమయంలో మాగుంట అనూహ్యంగా కేసుల్లో చిక్కుకున్నారు. అయితే ఏమిటి సమస్య అని సీఎం అడిగిన దాఖలాలు లేవు. ఇంత జరిగినా వైసీపీనే అంటిపెట్టుకుని ఉన్న ఆయనకు టికెట్ విషయంలో మొండిచేయి చూపారు.

చివర్లో మెలిక

ఇన్ని చేసినా సర్దుకుపోయిన మాగుంటకు టికెట్ లేదన్న అంశాన్ని పరోక్షంగా తెలియజేశారు. ఆయన అభిమతానికి వ్యతిరేకంగా కొన్ని షరతులు విధించారు. కాదు అంటే తన గడప తొక్కనివ్వద్దని జగన్ ఆదేశించారు. అయితే చివర్లో ఆయనకు టికెట్ లేదనే విషయాన్ని అధికారికంగా ప్రకటించకుండా మానసిక క్షోభకు గురిచేయడం ప్రారంభించారు. మాగుంటకు కలిసి మాట్లాడే అవకాశం ఇవ్వకపోగా చెవిరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా నియమించారు. ముందుగానే పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఒంగోలు లోక్‌సభలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను చేర్పులు మార్పులతో ఖరారుచేశారు. పార్టీ బాధ్యతలు అప్పగించి ఒంగోలు పంపిన చెవిరెడ్డికి మాత్రం ఎంపీ అభ్యర్థి అనే విషయాన్ని అధికారికంగా ప్రకటించకుండా ఆపేశారు. ఇటీవల ఒంగోలు వచ్చిన జగన్ వేదిక కింద ముఖ్య నాయకులందరితో మీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డేనని బహిరంగంగా చెప్పారు. కానీ ఇప్పటి వరకూ జగన్ అధికారికంగా ఒంగోలు ఎంపీ అభ్యర్థిని ప్రకటించకపోవటం విశేషం. తనకు నచ్చని మాగుంటను మానసిక క్షోభకు గురిచేసి తన పలుకు బడిని తగ్గించేందుకు ఆయన బయటకెళ్లాడు కాబట్టి కొత్త అభ్యర్థిని ఇచ్చానని ప్రకటించేందుకు ఈ వ్యవహారం నడుపుతున్నట్లు తేటతెల్లమవుతోంది. తాజాగా తన సోషల్ మీడియా ప్రతినిధుల ద్వారా మాగుంట నడవడికపై విషంకక్కే ప్రయత్నం ప్రారంభించారు.

మాగుంట కీలకమంతనాలు

ఈ దశలో ఎంపీ మాగుంట మంగళ, బుధవారాల్లో నియోజకవర్గంలోని తన అనుచరులు, అభిమానులతో కీలక మంతనాలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఒంగోలులో జరిగిన సీఎం సభకు కూడా పార్టీపరంగా ఆహ్వానించకపోవడంతోపాటు వైసీపీలో తనకు జరిగిన అవమానాలను, వ్యాపారపరంగా వ్యక్తిగతంగా, గౌరవమర్యాదల పరంగా తాను ఎదుర్కొన్న ఇబ్బందులను అభిమానులకు వివరించి తన రాజకీయ భవితవ్యంపై వారి అభిప్రాయం తెలుసుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. నిజానికి మాగుంట కుమారుడు రాఘవరెడ్డికి టీడీపీ టికెట్ ఇచ్చేందుకు ఆ పార్టీ అధిష్టానం ఎప్పుడో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వైసీపీలో తన ప్రయత్నాలు ఫలించని దశలో ఆ వైపు అడుగులువేసేందుకు సిద్ధమయ్యారు. అయితే తాజాగా మాగుంట టీడీపీ వైపు అడుగులను బీజేపీ అడ్డుకుంటున్నదంటూ ప్రచారం ప్రారంభించటం ఆయన అభిమానుల్లో మరింత ఆగ్రహాన్ని రగిలించింది. తదనుగుణంగా మాగుంట మంగళ, బుధవారాల్లో అనుచరులతో మంతనాలు జరిపి 29వతేదీ వైసీపీకి గుడ్‌బై చెప్పాలని భావిస్తున్నట్లు తెలిసింది.

వైసీపీ సామగ్రి తీసుకోని కందుకూరు నేతలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరులో వైసీపీకి అనూహ్యమైన ఎదురుదెబ్బ తగిలింది. అక్కడున్న సీనియర్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని కాదని తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన విద్యాసంస్థల అధిపతి పెంచలయ్య కుమార్తె అరవిందను పార్టీ ఇన్‌చార్జిగా జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చేనెల 3వ తేదీ మేదరమెట్లకు సమీపంలో జరిగే సిద్ధం బహిరంగసభకు వైసీపీ సిద్ధమైంది. ఆ మేరకు ఆ సభలో పాల్గొనాల్సిన మూడు జిల్లాల్లోని నియోజకవర్గాలన్నింటికీ ప్రచార సామగ్రి పంపడాన్ని వైసీపీ ప్రారంభించింది. ఆ ప్రకారం కందుకూరుకు సంబంధించిన ప్రచార సామగ్రి సోమవారం ప్రత్యేక వాహనంలో అక్కడికి చేరాయి. అయితే అరవింద ఇంతవరకూ కందుకూరు రాకపోగా మహీధర్‌రెడ్డి కార్యాలయం మాత్రం కొనసాగుతోంది. దీంతో ఐప్యాక్ ప్రతినిధులు సామగ్రి వాహనాన్ని మహీధర్‌రెడ్డి కార్యాలయానికి పంపారు. ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉండగా కార్యాలయ సిబ్బంది ఆయనకు చెప్పకుండా మేము ఎలాంటి సామగ్రి తీసుకోలేమని తేల్చిచెప్పారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో లారీని వెనక్కు పిలిపించుకున్నారు.

రూ. 23వేలు జరిమానా

ఎస్ఐ జగన్‌మోహన్‌రావుకి మూడేళ్ల జైలు

ఒంగోలు(క్రైం),ఫిబ్రవరి 26 : గతంలో జె.పంగులూరు ఎస్ఐగా పనిచేసిన జగన్‌మోహనరావుకు మూడేళ్ల జైలు, రూ.23వేల జరిమానా విధిస్తూ న్యాయాధికారి అమ్మనరాజు సోమవారం తీర్పు ఇచ్చారు. గొల్లమూడి తిరుపాలు అనే వ్యక్తిని ఎస్ఐ జగన్‌మోహనరావు పోలీస్ స్టేషన్‌లో కులంపేరుతో దూషించి, దాడి చేసినట్లు 2016లో కేసు నమోదైంది. ఈ మేరకు అప్పట్లో ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీగా పనిచేసిన బాలసుందరరావు అట్రాసిటీతో పాటు, దాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఒంగోలు 8వ అదనపు జిల్లాకోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. న్యాయాధికారి అమ్మనరాజు సాక్షులను విచారించి ఎస్ఐ జగన్‌మోహనరావుని దోషిగా ప్రకటించారు. మూడేళ్ల జైలు, రూ.23వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ ఏపీపీ సి.శ్రీనివాసమూర్తి వాదనలు వినిపించారు.



మోటర్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పలు సంఘాల నాయకులు

పంటలకు మద్దతు ధర కల్పించాలని బైక్ ర్యాలీ

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించాలని పలువురు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు మోటర్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో వివిధ రైతు సంఘాల నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జీవీ కొండారెడ్డి, కే వీరారెడ్డి, హనుమారెడ్డి, పీవీఆర్ చౌదరి, కంకణాల ఆంజనేయులు, దాసరి సుందరం, ఎంఎస్‌సాయి, రాజగోపాల్, ఆర్. మోహన్, చావలి సుధాకర్, మనోహర్, ఎం. అయ్యపురెడ్డి, రమేష్, హుస్సేన్‌లు మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు కల్పించాలని మోదీ ప్రభుత్వంలో రైతులు లక్షా 60వేల మంది చనిపోయారన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన కాల్పులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రం తెస్తున్న చట్టాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంతనూతలపాడులో నిరసన

సంతనూతలపాడు : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అప్పటివరకు ఉద్యమం కొనసాగుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు అన్నారు. సంయుక్త కిసాన్‌మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సంతనూతలపాడులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ట్రాక్టర్లతో రైతులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జే.జయంత్‌బాబు, కే.సుబ్బారావు, ఎస్.వెంకటేశ్వర్లు, పి.వెంకట్రావు, పి.అంజనేయులు, బి.సుబ్బారావు, ఆదిలక్ష్మి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు .



బాబు ష్యూరిటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్

టీడీపీతోనే అన్నివర్గాలకు మేలు

● నియోజకవర్గ అభ్యర్థి విజయ్‌కుమార్

మద్దిపాడు, ఫిబ్రవరి 26: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సామాజికవర్గాలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి బీఎన్ విజయకుమార్ అన్నారు. సోమవారం సీతారాంపురం కొస్టాల్ సెంటర్లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారిపైనే దాడులు చేయిస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేదన్నారు. తన సొంత సోదరి షర్మిలకే అన్యాయం చేశారన్నారు. వైసీపీ పాలనలో అన్నిరంగాలు కుదేలైపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, మండవ రంగారావు, సర్పంచ్ మండవ శివానందరావు, మారెళ్ల హరికుమార్, కోమటినేని ప్రసాద్, దేవబత్తిన ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : జిల్లాలో శనగ సాగు చేసిన రైతులు మంగళవారం నుంచి సీఎం యాప్‌లోపేర్లు నమోదు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. రైతులు పండించిన శనగలను మద్దతు ధరతో నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. శనగలకు క్వింటా కనీస మద్దతు ధర రూ. 5,440గా నిర్ణయించారన్నారు. ఈక్రాప్‌లో శనగ పంటను నమోదు చేసుకున్న రైతులందరూ ఆర్‌బీకేలు, పీఏసీ/పీహెచ్‌ల ద్వారా శనగ పంటను అమ్ముకొనేందుకు సీఎంయాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ పేర్లు నమోదు చేసుకొనే సమయంలో పంట నూర్పిడి తేదీని కూడా నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా రైతులు పండించిన పంటను అమ్ముకొనే తేదీ రిజిస్టర్ మొబైల్ నెంబరుకు సమాచారం వస్తుందని తెలిపారు. శనగలు తేమశాతం 14శాతం లోపు ఉండాలన్నారు, ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలలో ఉండే విధంగా రైతులు శనగలను చూసుకోవాలన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ కోరారు.



ప్రజాపోరు-2 కార్యక్రమంలో మాట్లాడుతున్న యోగయ్య యాదవ్

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం

బీజేపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి యోగయ్య

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి సాగనంపేందుకు కంకణం కట్టుకోవాలని బీజేపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆపార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాపోరు-2 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒంగోలులోని మస్తాన్‌దర్గా సెంటర్, మంగమూరు రోడ్డు జంక్షన్, గాంధీరోడ్డు, నిర్మల్‌నగర్, లాయర్‌పేట కూడళ్లలో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెనుకబడిన వర్గాలపై అరాచకాలు పెరిగాయన్నారు. బీసీలు ఇప్పటికైనా బయటకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శెగ్గం శ్రీనివాసరావు, పి. కృష్ణారెడ్డి, రాము, రామాంజనేయులు, సంజీవ్‌కుమార్, లక్ష్మీ, పి. పద్మావతి, డి. శివాజీ, రాయపాటి అజయ్, సీతారామయ్య, గుర్రం సత్యనారాయణ, దుర్గేష్, చాపల హరికృష్ణ, గుర్రం రంగనాథ్, తిరుమల, మిరియం శ్రీనివాసరావు, రాజేష్ వర్మ తదితరులు ఉన్నారు.

పనికిరాని ఇళ్ల పట్టాలతో మోసం

వాటిలో అక్రమాలు వెలికి తీస్తాం

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 26 : పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ దొంగ పట్టాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆ దొంగ పట్టాలకు ఓ సైకో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను మాయ చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ విమర్శించారు. సోమవారం ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాలులో జరిగిన జయహో బీసీ సభలో దామచర్ల మాట్లాడారు. ఈనెల 23న ఒంగోలులో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి నానా హడావుడి చేసిన వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. నగారానికి 10 కిలోమీటర్ల దూరంలో సెంటు భూమి ఇచ్చి వైసీపీ గొప్పలు పోతుందన్నారు. అయితే ఇళ్ల పట్టాల పంపిణీలో అక్రమాలు జరిగాయన్నారు. అధిక శాతం వైసీపీకి చెందినవారికే ఇచ్చారని, అవి కూడా చట్టబద్ధమైనవి కావని, ఓ కాగితం ఇచ్చి అవి పట్టాలని చెప్పుకుంటున్నారని, వాటి లెక్కలు తాము అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమాల నిగ్గు తేలుస్తామని అన్నారు.

తెలుగుదేశంపార్టీలో చేరేందుకు అనేకమంది సిద్ధంగా ఉన్నారని, ఎవరు వచ్చినా స్వాగతించి, గౌరవిస్తామని దామచర్ల తెలిపారు. అలాగే ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని ఆయన అన్నారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ఇవ్వడమే కాకుండా అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలం ఇస్తామన్నారు. వైసీపీ చేసిన మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని, పట్టాలు ఇచ్చాం కదా అని సంతోషపడితే సరిపోదన్నారు. అందులోని అక్రమాలను టీడీపీ బహిర్గతం చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.



జయహో బీసీ సభలో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 26 : జిల్లాలో మార్చిలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు పాల్పడినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మార్చి 1నుంచి ఇంటర్మీడియేట్, 18 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ ప్రారంభమవుతాయన్నారు. ఇంటర్ పరీక్షలకు 44,733 మంది విద్యార్థులు హాజరు కానుండగా అందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 21,570 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 23,163 మంది ఉన్నారన్నారు. మొత్తం 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను తనిఖీలు చేసిన తర్వాతనే అనుమతిస్తారన్నారు. తనిఖీలు నిర్వహించి విద్యార్థుల వద్ద నిషేధిత మెటీరియల్ లేదని నిర్ధారించుకున్నాకే వారికి ప్రవేశం ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా హాలులోకి అనుమతించమన్నారు. కళాశాలల యాజమాన్యాలు మార్కుల కోసం అడ్డదారులు తొక్కితే కాపియింగ్ నిరోధ క చట్టం వర్తింపజేస్తామని ఆయన హెచ్చరించారు. అన్ని పరీక్షా కేంద్రాలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసి వాటిని ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం, ఆర్ఐవో కార్యాలయం, విజయవాడలోని ఇంటర్ బోర్డు కార్యాలయానికి అనుసంధానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 29,224 మంది విద్యార్థులు హాజరు కాకుండా అందుకోసం 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.44 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షల్లో పేపర్ లీకేజీని అడ్డుకొనేందుకు క్యూఆర్‌కోడ్ ప్రశ్నపత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఐదు పరీక్షా కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి ప్రత్యేకంగా సీసీకెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ ఓపెన్ సొసైటీ పరీక్షలకు ఇంటర్‌లో 5,258 మంది, పదవ తరగతిలో 1,660 మంది హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో డీఈవో సుభద్ర, ఆర్ఐవో ఎ. సైమన్ విక్టర్, పరీక్షల ఏసీ కే శివకుమార్‌లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : పదవ తరగతి పరీక్షలను జిల్లాలో సజావుగా, పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో సోమవారం పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది నుంచి ప్రశ్నపత్రాలు క్యూఆర్ కోడెడ్ విధానంలో వస్తున్నందున చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల్లో సదుపాయాలతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరిగే విధంగా చూసుకోవాలన్నారు సమస్యాత్మక పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టిస్ జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో డిఇఓ సుభద్రతో పాటు ఆ శాఖ అధికారులు ఉన్నారు.

స్పందన అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : స్పందనలో వచ్చిన ప్రతి అర్జీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం డయల్ యువర్ కలెక్టర్ అనంతరం జరిగిన స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు రకాల సమస్యలను విన్నవించారు. ఆయా సమస్యలపై కలెక్టర్ మాట్లాడుతూ ఒకే సమస్యపై ప్రజలను కార్యాలయాల చుట్టూ పదే పదే తిప్పుకోకుండా ఆయా అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు పంపాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలపై అధికారుల వద్దకు వెళ్తే కచ్చితంగా పరిష్కారం అవుతుందనే నమ్మకం అర్జీదారుల్లో కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఆర్. శ్రీలతతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.



స్పందనలో అర్జీదారుల సమస్యలను వింటున్న కలెక్టర్, ఇతర అధికారులు

వలంటీర్లకు తాయిలాలు !

మంత్రి క్యాంపు కార్యాలయంలో ఒక్కొక్కరికీ రూ.5వేలు పంపిణీ

ప్రలోభాలకు తెరతీసిన సురేష్

సింగరాయకొండ, ఫిబ్రవరి 26 : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసీపీ ముందస్తుగానే ప్రలోభాల పర్వానికి తెరలేపింది. కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి సురేష్ ఈ వ్యవహారాన్ని మరింత ముమ్మరం చేశారు. తాయిలాల ఎరచూపి తనకు అనుకూలంగా మరల్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు వారి ప్రజా జీవితంలో ఎన్నడూ లేనంత వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. వైసీపీ తరఫున ఎన్నికల రణరంగంలో దూకుతున్న అభ్యర్థులకు రానురాను గెలుపుపై ధీమా సన్నగిల్లుతోంది. దీంతో పలువర్గాల వారికి తాయిలాలు ఇచ్చి మచ్చిక చేసుకునే పనిలో వారు తలమునకలయ్యారు. సింగరాయకొండలోని మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో మండలంలో పలు గ్రామాల వలంటీర్లకు సోమవారం రూ.5వేల చొప్పున పంపిణీ చేశారు. ఒక పక్క సురేష్ పాత సింగరాయకొండ గ్రామంలో పర్యటిస్తుంటే, మరో పక్క ఆయన కార్యాలయంలో సిబ్బంది వలంటీర్లకు నగదు పంపిణీలో నిమగ్నమయ్యారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి సురేష్ గెలుపు కోసం పనిచేయాలని వారికి సూచించారు. ముమ్ముందు మరిన్ని ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. వరుసగా నియోజవర్గంలోని అన్ని మండలాల్లోని వలంటీర్లకు నగదు పంపిణీ చేయనున్నట్లు సమాచారం. త్వరలోనే సచివాలయ సిబ్బందికి కూడా నజరానాలు ఇవ్వడానికి మంత్రి సురేష్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. వైసీపీ కొండపి నియోజవర్గ ఇన్‌చార్జిగా మంత్రి సురేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన నియోజకవర్గంలో ప్రలోభాల పర్వానికి తెరతీశారు. తొలుత సెమీక్రిస్మస్ వేడుకల పేరిట నియోజకవర్గంలో ఉన్న పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఆతరువాత ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పుస్తకాలపై వైసీపీ రంగులతోపాటు జగన్, మంత్రి సురేష్ ఫోటోలు ముద్రించారు. మూడు మండలాలకు కలిపి ఒక పెద్ద సమావేశాలను ఏర్పాటుచేసిన మంత్రి సురేష్, వైసీపీ నాయకులు విద్యార్థులను మీ అమ్మానాన్నల చేత ఓట్లు వేయించండి అని కోరారు. దీంతో పుస్తకాల పంపిణీ వెనుక ఉన్న కుటిలం అర్థమైంది. ఇటీవల నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని మెజారిటీ విలేకరులకు ఆయన క్యాంపు కార్యాలయంలో ప్యాంటు, షర్టు, చీరతో కూడిన గిఫ్ట్‌బాక్స్‌ను అందజేశారు. త్వరలో ఓటర్లకు కూడా గిఫ్ట్‌లు పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నట్లు వినికిడి. కొండపి నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అని పలు సభల్లో మంత్రి సురేష్ చెప్పారు. ఇప్పటి వరకూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఆయన పర్యటించినా ప్రజల నుంచి సానుకూలత రాలేదన్న ప్రచారం నడుస్తోంది. దీంతో గెలుపు కోసం మంత్రి నానా తిప్పలు పడుతున్నారన్న చర్చ ప్రజల్లో నడుస్తోంది. అందులో భాగంగా నిరంతరం ప్రలోభాల పర్వాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

హెచ్‌సీజీ హాస్పిటల్‌లో క్యాన్సర్‌పై అవగాహన

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 26 : నగరంలోని హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్‌లో క్యాన్సర్ లక్షణాలు, చికిత్సపై అవగాహన కల్పించారు. సోమవారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సదస్సుకు ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. రమణారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిని క్యాన్సర్ ప్రభావితం చేస్తున్నప్పటికీ కొన్ని రకాల క్యాన్సర్‌లు మాత్రం లక్షణాలు అస్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. యాంజియోసార్కోమా (చర్మ క్యాన్సర్) అనేది రక్తనాళాలు, శోషరస నాళాలు, లైనింగ్‌లో ఏర్పడతాయని అన్నారు. తరచుగా గడ్డలు, వాపుతో ప్రారంభం అవుతుందని, సంకేతాలు భిన్నంగా ఉంటాయన్నారు. కొండ్రోసార్కోమా (బోన్ క్యాన్సర్) అనేది మృదులాస్థి కణాలలో అభివృద్ధి చెందే ఒక రకమైన బోన్ క్యాన్సర్ అన్నారు. అలాగే పిత్తాశయం క్యాన్సర్ ప్రారంభం అయ్యే దశలో కామెర్లు, చర్మం, కళ్ళు పసుపురంగులోకి మారడం జరుగుతుందని, దీర్ఘకాలికంగా పొత్తికడుపులో నొప్పి, అనుకోకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. అడ్రినోకార్టికల్ కార్సినోమా అనేది హార్మోన్ ఉత్పత్తి చేసి ప్రభావితం చేస్తుందని, దీనిని వివరించలేనిదని, బరువు పెరగడం, అధిక రక్తపోటు, చర్మం సాగిన సంకేతాలు కలిగి ఉంటాయన్నారు. వీటితోపాటు థైమోమా క్యాన్సర్ రొమ్ము, ఎముక కిందఛాతీ ఎగువ భాగంలో కనిపించే లక్షణం అన్నారు. దీని వలన శ్వాస తీసుకోవడం వంటి ఇబ్బందులు ఉంటాయన్నారు. వీటిని ముందుగానే గుర్తిస్తే తగిన చికిత్సతో ఫలితాలు ఉంటాయని తెలిపారు.



ఫిర్యాదుదారుల సమస్యను వింటున్న ఎస్పీ పరమేశ్వరరెడ్డి

పెరుగుతున్న మోసాలు

● ఎస్పీకి అందుతున్న ఫిర్యాదులు

ఒంగోలు (క్రైం) ఫిబ్రవరి 26: జిల్లాలో స్పందన ఫిర్యాదులలో మోసాలకు పాల్పడుతున్న వారిపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. సోమవారం ఎస్పీ స్పందనకు వచ్చిన ఫిర్యాదులు అనేక రకాల మోసాలకు సంబంధించినవి కావడం గమనార్హం.స్థానిక పోలీసు కార్యాలయంలో జరిగిన పోలీసు స్పందనకు 82 మంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డికి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

● తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని కనిగిరి మండలానికి చెందిన ఓ మహిళ నమ్మబలికి రూ. 8.25లక్షలు నగదు తీసుకొని తిరిగి రెండు లక్షలు ఇచ్చిందని, మిగిలిన డబ్బులు ఇవ్వలేదని పెదచెర్లోపల్లి మండలానికి చెందిన బాధితురాలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

● ఆరోగ్యశాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని తాళ్లూరు మండలానికి చెందిన షరీఫ్ రూ. 50 వేలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా నగదు తిరిగి ఇవ్వడంలేదని ఒంగోలు సమతానగర్‌కు చెందిన ఓ మహిళ ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

స్పందనలో వచ్చిన ఫిర్యాదులు సావదానంగా విన్న ఎస్పీ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించమని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ కె.కిషోర్‌బాబు , ట్రాఫిక్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, దిశ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి నాటక ప్రదర్శనలు

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 26 :ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనంద రావు రచించిన పడమటి గాలి నాటకం 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేటి నుంచి మూడు రోజులు నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు ఆనందరావు తెలిపారు. స్థానిక హైదరీ క్లబ్ ఆవరణలో కొప్పోలు పండు క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించే నాటకోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం 7.15కు, అదేవిధంగా బుధవారం రాత్రి 7.15 గంటలకు పడమటి గాలి సంక్షిప్త నాటకం, గురువారం రాత్రి పక్కింటి మొగుడు నాటిక ప్రదర్శితమవుతాయన్నారు.కళాకారులు, నాటకాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మారుతున్న కాలానికి అనుగుణంగాపై క్విస్‌లో సదస్సు

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 26 : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'మారుతున్న కాలానికి అనుగుణంగా' పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సైకాలజిస్టు విజయలక్ష్మి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఎలా నడవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ నిడమానూరి సూర్య కళ్యాణ్‌చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ దక్షిణామూర్తి తదితరులు ఉన్నారు.

అవీ..ఇవీ..

నేటినుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 26 : జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 7,190 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, స్థానిక మంగమూరు డొంక సమీపంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ యాక్షన్ ఇండియా, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, రైజ్ కృష్ణసాయి ప్రకాశం, రైజ్ కృష్ణసాయి గాంధీ ఇంజనీరింగ్ కళాశాల, మార్కాపురం శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష అయినందున గంట ముందుగా అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు.

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 26:స్థానిక వికలాంగుల సంక్షేమ హాస్టల్లో ఉండి ప్రయివేటు కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థి చదువుకు శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలపర్ల యోహాన్ అనే విద్యార్థి ఒక కన్ను కోల్పోయినప్పటికీ ఎంతో పట్టుదలతో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడని, అయితే చదువుకు అయ్యే ఖర్చులు భరించలేని పరిస్థితులలో తమ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని, నూతన వస్త్రాలను అందించామని అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని శివం ఫౌండేషన్ చేస్తున్న ఆర్థిక సహాయం అభినందనీయమని నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో దొంతు శ్రీను, చిక్కాల కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



పేద విద్యార్థికి సహాయం అందిస్తున్న శివం ఫౌండేషన్ సభ్యులు

నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ

సంతనూతలపాడు, ఫిబ్రవరి 26: నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కంప్యూటర్ నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఎండ్లూరు డొంకవద్ద ఉన్న మహిళ ప్రాంగణంలో మూడు నెలల పాటు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. వయస్సు 15 నుంచి 45 సంవత్సరాల మధ్యగల నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్. 9963005209 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

సామాజిక తనిఖీపై ప్రజావేదిక

ఉపాధి పథకం కింద జరుగుతున్న పనులపై బుధవారం ప్రజావేదిక సంతనూతలపాడులోని మండలపరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో ఎం.శ్రీహరి సోమవారం ఓప్రకటనలో తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- మంత్రి నాగార్జున

మద్దిపాడు, ఫిబ్రవరి 26: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సోమవారం జరిగిన మద్దిపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మద్దిపాడు మండలంలో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ వాకా అరుణ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో వెల్లంపల్లి- రాజులమిట్టకు రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని మంత్రి నాగార్జున హెచ్చరించారు. ఘడియపూడి సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ గార్లపాడు ఎస్సీ కాలనీలో విద్యుత్ లైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంపీటీసీలు కోటిరెడ్డి, ప్రభాకర్‌దాస్, వైస్ ఎంపీపీ వెంకట్రావు, సర్పంచ్‌లు మం డవ శివానందరావు, కాకర్ల విజయకుమార్, చిట్టిపోయిన అనిల్, వెల్లంపల్లి ఎంపీటీసీ గంగాభవానితదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మేరుగ

పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ఒంగోలు(రూరల్),ఫిబ్రవరి 26 : పీఎం విశ్వకర్మ పథకంలో పెండింగ్ దరఖాస్తులను మార్చి 4వ తేదీ లోపు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ఆయన మునిసిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు, వార్డు కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. దరఖాస్తులు గ్రామ సర్పంచ్‌ల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు. మునిసిపాల్టీలలో కమిషనర్‌లు వీటిపై శ్రద్ధపెట్టాలని సూచించారు.

ఘనంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవం

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 26 : నగరంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలు 8వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక మంగమూరు రోడ్‌లోని పాఠశాల ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్కూలు డైరెక్టర్ జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉన్నత విద్య, విలువలతో కూడిన క్రమశిక్షణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఉపయోగపడుతుందని తెలిపారు. గడిచిన ఏడు సంవత్సరాలుగా విద్యార్థులు, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనువుగా విద్యబోధన అందిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు జగదీష్ బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన ర్యాంప్ వాక్, రంగోలి, విజేతలకు జగదీష్ బహుమతులు అందజేశారు.. ప్రిన్సిపాల్ అపర్ణ, వైస్ ప్రిన్సిపాల్ దుర్గా భవాని, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న స్కూలు డైరెక్టర్ జగదీష్

శ్రీచైతన్యలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : స్థానిక వీఐపీ రోడ్డులోఉన్న శ్రీచైతన్య సీ-బ్యాచ్‌లో సోమవారం కుటుంబ పండుగ(ఫ్యామిలీ ఫెస్ట్)ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచి ప్రిన్సిపాల్ అపర్ణ మాట్లాడుతూ మారుతున్న నేటి సమాజంలో తల్లిదండ్రులు, పెద్దల పట్ల పిల్లలు మంచిగా ప్రవర్తించాలని, గౌరవ మర్యాదలు కలిగి ఉండటంతోపాటు నైతిక విలువలను విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే తరానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. అనేక మంది తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లలను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో బ్రాంచి డీన్ శ్రీనివాసరావు, ఆర్ఐ అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పిల్లలను ఆశీర్వదిస్తున్న తల్లిదండ్రులు

రైలుకింద పడి వృద్ధుడు ఆత్మహత్య

ఒంగోలు (క్రైం) ఫిబ్రవరి 26: రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం ఒంగోలు - కరవది మధ్యలో రైల్వే ట్రాక్ పై జరిగింది. సుమారు 60 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధుడు తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తెలుపు రంగు చొక్క, పంచె ధరించి ఉన్నాడు. అతని కుడి చెంప మీద పులిపిరి ఉందని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే సీఐ శ్రీకాంత్ బాబు తెలిపారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు 9440904870, 9440887143, 7013915467 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

151 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

టంగుటూరు, ఫిబ్రవరి 26 : రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చెల్లమ్మతోటలోని బ్రహ్మంగారి ఆలయం ఆవరణలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గుంటూరు జిల్లా పెదకాకానిలోని శంకర కంటి వైద్యశాల వైద్యులు హాజరై 151 మందికి పరీక్షలు చేశారు. 78 మందికి కళ్లలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వారందరికీ శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించి ప్రత్యేక బస్సుల్లో పెద కాకాని ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్‌ల అనంతరం వీరందరినీ తిరిగి టంగుటూరు చేర్చనున్నట్లు వినీల ఫౌండేషన్ ప్రతినిధి రావూరి తిరుమల రాధాకృష్ణ తెలిపారు. శిబిరంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రావూరి చంద్రశేఖర్, మురళీకృష్ణారెడ్డి, కావ్య, వైద్య సిబ్బంది రాజ్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు రావూరి రమేష్‌బాబు, గోపీసాయికృష్ణ, బైసాని సుబ్బారావు, ప్రసాద్, సురేంద్ర పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

టంగుటూరు, ఫిబ్రవరి 26 : ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళ వారం నిర్వహిస్తున్నట్లు ఏపీవో సుభాషిణి తెలిపారు. 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు చేపట్టిన పనులపై ఇప్పటికే ఆడిటింగ్ ముగిసిందన్నారు. ఆ నివేదికను ప్రజాప్రతినిధులు, ప్రజలముందుంచేందుకు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్వామా పీడీ శీనారెడ్డి, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీ పాల్గొంటారన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఏపీవో కోరారు.

గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన మంత్రి సురేష్



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ, ఫిబ్రవరి 26 : మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకే, హెల్త్‌సెంటర్‌ను మంత్రి ఆదిమూలపు సురేష్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కాలనీలతోపాటు అయ్యప్పనగర్, బాలిరెడ్డినగర్, మల్లికార్జుననగర్, గౌడగట్లవారిపాలెంలో ఆయన పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరి రాజ్యలక్ష్మి, వైసీపీ నేతలు యన్నాబత్తిన చిన్నా, సామంతుల రవికుమార్‌రెడ్డి, గాలి నరసింహారావు, బాలాజీ పాల్గొన్నారు.

రైతు ఉద్యమంపై దాడులు ఆపాలి



నల్లబెలూన్లతో నిరసన వ్యక్తంచేస్తున్న వామపక్షాల నాయకులు

కొండపి, ఫిబ్రవరి 26 : వ్యవసాయ రంగం కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పంజాబ్, హర్యానా సరిహద్దులలో జరుగుతున్న రైతు ఉద్యమంపై ప్రభుత్వం చేస్తున్న దాడులను ఆపాలని ప్రజాసంఘాల నాయకులు కేజీ మస్తాన్, నాగరాజు, లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో నల్లబెలూన్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శుభకరన్ హత్యకు కారకులైన హర్యానా పోలీసులపై కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వై.చంద్రశేఖర్, మాణిక్యారావు, బుజ్జి, రూబెన్, అంగలకుర్తి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వల్లూరమ్మ హుండీ ఆదాయం రూ.26.19లక్షలు

వల్లూరు (టంగుటూరు), ఫిబ్రవరి 26 : మండలంలోని వల్లూరమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు సోమవారం జరిగింది. మొత్తం 10 హుండీలను 152 రోజుల వ్యవధికి లెక్కించారు. రూ.26,19,452 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.వేణుగోపాల్, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ పర్యవేక్షించారు.

5న చినగంజాంలో టీడీపీ బీసీ నేతల ఆత్మీయ సమావేశం

చినగంజాం, ఫిబ్రవరి 26 : స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో మార్చి 5వ తేదీ సాయంత్రం 4గంటలకు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో బీసీ, టీఎన్‌టీయూసీ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు టీడీపీ బీసీ యాదవ సాధికార సమితి జిల్లా కన్వీనర్ నక్కల వీరరాఘవులు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ బీసీ మండల అధ్యక్షుడు వాటుపల్లి ఏడుకొండలు అధ్యక్షతన సోమవారం జరిగిన టీఎన్‌టీయూసీ సభ్యులు, బీసీల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు నరహరి శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులు, బీసీల సమస్యలను టీడీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, పర్చూరు నియోజకవర్గ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు దండుప్రోలు తిరుపతిరావు, కె.రామాంజనేయులు, కె.విష్ణు, కె.రాముడు, సంఖ్యా శ్రీను, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలను వివరించండి

- సమన్వయ కమిటీ సమావేశంలో దామచర్ల జనార్దన్



మాట్లాడుతున్న జనార్దన్

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 26 : 'ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రతి ఇంటికీ వెళ్ళండి, వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించండి' అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ సూచించారు. సోమవారం ఒంగోలులోని ఎన్టీఆర్‌భవన్‌లో ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం నుంచి నగరంలో డివిజన్‌ల వారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి నిత్యం ప్రజల మధ్య ఉండి, వైసీపీ అరాచకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. అదేవిధంగా టీడీపీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలను చైతన్యం చేసి, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. డివిజన్‌లలో పార్టీ కార్యాలయాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో ముందుకెళ్ళాలని అందరి ఏకైక లక్ష్యం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, వైవీ సుబ్బారావు, కొఠారి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

నగరంలోని 17వ డివిజన్‌కు చెందిన పలువురు వైసీపీ యూత్ సోమవారం దామచర్ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బడే అనిత, పి. అనీల్ కుమార్, పి. పవన్ కుమార్, వి. నాగసాయి. కే.యశ్వంత్, తదితరులు పార్టీలో చేరారు. వారికి దామచర్ల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి అన్నం అంజమ్మ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల నిల్వకు అనుమతి తప్పనిసరి

కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులకు బోర్డు సెక్రటరీ వేణుగోపాల్ సూచన



కోల్డ్ స్టోరేజీల ప్రతినిధులతో సమీక్షిస్తున్న వేణుగోపాల్

ఒంగోలు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కోల్డ్‌స్టోరేజీల్లో పొగాకు బేళ్ల నిల్వ చేసేందుకు బోర్డు అధికారుల నుంచి అనుమతి పొందాలని బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ స్పష్టం చేశారు. రైతులు, బోర్డు సిబ్బంది నుంచి ట్రాన్సిట్ రవాణా పత్రాలు పొందాలని, అలాగే కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు కూడా అలాంటి పత్రాలు తెచ్చిన రైతుల బేళ్లను మాత్రమే అనుమతించాలన్నారు. కోల్డ్‌స్టోరేజీల్లో పొగాకు బేళ్ల అధికంగా నిల్వ చేస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి అంశాలపై సోమవారం స్థానిక ఆర్ఎం కార్యాలయంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కోల్డ్‌స్టోరేజీల నిర్వాహకులతో సెక్రటరి వేణుగోపాల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పొగాకు పంట సాగు, ఉత్పత్తి అమ్మకాలు తదితర అన్ని అంశాలు బోర్డు పర్యవేక్షణలో ఉంటాయన్నారు. అందువల్ల ఖచ్చితంగా ట్రాన్సిట్ పత్రాలు పొందాలన్నారు. అలా కాకుండా ఎవరైనా అనధికారికంగా బేళ్లను నిల్వ చేసేందుకు తెస్తే తక్షణం విజిలెన్స్ అధికారులకు తెలియజేయాలని కోల్డ్ స్టోరేజీ యజమానులకు చెప్పారు. బేళ్లను స్టోరేజిల నుంచి వేలం కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు కూడా సంబంధిత బోర్డు సిబ్బంది నుంచి ట్రాన్సిట్ పత్రాలు తెచ్చిన రైతుల బేళ్లను డెలివరీ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎస్‌బీఎస్ ప్రాంతీయ మేనేజర్ ఎం. లక్ష్మణరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. వలసల నివారణకు కృషి చేస్తా

» బెంగళూరులో కనిగిరి ప్రాంత ప్రజల ఆత్మీయ సమావేశంలో టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి



బెంగళూరులో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 26 : వచ్చే ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వలసల నివారించి తీరుతానని కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బెంగళూరులో కనిగిరి ప్రాంత ప్రజలు, వ్యాపారుల, పారిశ్రామికవేత్తలతో సోమవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కనిగిరిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాలుగా అనువుగా ఉందన్నారు. కనిగిరి ప్రాంతంలో ఫార్మాహబ్‌ను ఏర్పాటు చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కనిగిరిలో నిమ్జ్ ఏర్పాటైతే ఎంతో మందికి ఉపాధి లభించడంతో పాటు ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. నిమ్జ్, ఫార్మా వస్తే ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఒక్క చాన్స్ అంటూ వచ్చిన జగన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను నిండా ముంచారన్నారు. రాష్ట్రంలో ఒక్క కంపెనీని కూడా ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగులు ఎక్కువై వసలు పెరిగిపోయాయని ఉగ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరోసారి పొరపాటు జరగకుండా పాలనా దక్షత ఉన్న చంద్రబాబును సీఎంగా ఎన్నుకోవాలని ఉగ్ర విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేది మీ ఓటేనని చెప్పారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు సాధించాలనే తపన, సంకల్పం ఉండాలన్నారు. అప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. తనపై నమ్మకంతోనే చంద్రబాబు తొలిజాబితాలో టికెట్‌ను కేటాయించారన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ముచేయ కుండా మీరంతా తనను ఆశీర్వదించి పంపాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న కనిగిరి ప్రజలంతా తనకు అండగా ఉండాలని విన్నవించారు. తనను గెలిపిస్తే వలసల నివారణకు తొలిప్రాధాన్యతను ఇస్తానన్నారు. తొలుత కనిగిరి ప్రాంతానికి చెందిన బెంగళూరు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు డాక్టర్ ఉగ్రకు అపూర్వ స్వాగతం పలికారు. డాక్టర్ ఉగ్రను సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో తామందరం మీ వెంట ఉండి గెలిపించుకుంటామని హామీనిస్తూ అఖండమెజార్టీతో గెలిపించి టీడీపీ జెండాను ఎగురవేద్దామని ప్రతిజ్ఞ చేశారు. బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లుయాదవ్, సానికొమ్ము తి రుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, పట్టణపార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



ఉగ్రను అభినందిస్తున్న పామూరు నేతలు

దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న నేతలు

కనిగిరి, ఫిబ్రవరి 26: దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో జాన్ ఇర్విన్‌కు వినతిపత్రం అం దచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా భూములను ఆక్రమంగా కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ని యోజకవర్గంలోని పీసీపల్లి మండలంలోని పెదిఇర్లపాడు పంచాయతీ పరిధిలోని మెట్లవారిపల్లి కోదండరామాపురం గ్రామానికి చెందిన సర్వే 1101, 1129, 1106, 1104 నెంబర్లలోని 44 ఎకరాల భూమిని 2 ఎకరాల చొప్పున 22 మంది దళితులకు 1994లో పంపిణీ చేసినట్లు తెలిపారు. పట్టాలు పొందిన రైతులు సాగు చేస్తున్నారన్నారు. ప్రకృతి సహకరించకపోవడంతో బావులు ఎండిపోయి నష్టపోయారన్నారు. దీంతో కౌలు పేరుతో ఆ భూమిని ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల పెద బాలయ్య, చిన్న బాలయ్య, నారాయణ, గ్రామస్థులు ఉన్నారు.

'భవనాసి' రైతులకు సాగునీటి కష్టాలు

- పూర్తిస్థాయిలో లేని చెరువు నీరు
- లోలెవల్ కాలువ నుంచి హైలెవల్‌కు పంపింగ్
- తప్పని అదనపు భారం



లోలెవల్ కాలువ నుంచి హైలెవల్ కాలువకు ట్రాక్టర్ల పంప్ సెట్‌ల ద్వారా పంపింగ్ చేస్తున్న నీరు

అద్దంకి, ఫిబ్రవరి 26 : భవనాసి ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు తప్పటం లేదు. భవనాసి చెరువు పరిధిలోని ఆయకట్టులో సుమారు వెయ్యి ఎకరాలు ఉంది. పాత తూము, లోలెవల్, హైలెవల్ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి విడుదల జరుగుతుంది. సాధారణంగా సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల జరిగితే భవనాసి చెరువు నిండా నీరు ఉంటాయి. ఈ ఏడాది సాగర్ ఆయకట్టులో సాగుకు నీరు విడుదలకాలేదు. దీంతో భవనాసి చెరువులో నీరు కూడా రోజురోజుకూ తగ్గిపోతోంది. దీంతో హైలెవల్ కాలువకు నీరు పారుదలకు నిలిచిపోయింది. భవనాసి నీటిని నమ్ముకొని రైతులు హైలెవల్ కాలువ ఆయకట్టులో సుమారు 300 ఎకరాలలో మొక్కజొన్న, శనగ సాగు చేశారు. మొక్కజొన్న పంటకు నీటి తడులు అవసరం కావటంతో రైతులకు సాగునీటి కష్టాలు తప్పటం లేదు. లోలెవల్ కాలువకు విడుదలవుతున్న నీటిని గోపాలపురం వద్ద హైలెవల్ కాలువకు ట్రాక్టర్లకు పంప్‌సెట్‌లు ఏర్పాటుచేసి పంపింగ్ చేస్తున్నారు. దీంతో రైతులకు అదనపు వ్యయం అవుతుంది. ఒక్కో ఎకరాకు నీటి తడుల కోసం సరాసరిన 5 వేల రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. పంట చివర దశలో నీటి తడులు లేకపోవటంతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్న ఆందోళనతో అదనపు వ్యయాన్ని సైతం భరిస్తున్నారు.

ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి

సిబ్బందికి ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచన



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

కనిగిరి, ఫిబ్రవరి 26 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి ఆయన సందర్శించారు. తొలుత రికార్డులను పరిశీలించిన ఎస్పీ డివిజన్ స్థాయి సీఐ, ఎస్ఐలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితిలు, నేర నియంత్రణ, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల విధులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగించే వారిపై నిఘా పెట్టి వారికి హెచ్చరికలు చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. స్టేషన్‌లలో ఎక్కువగా ఏఏ కేసులు నమోదు అవుతున్నాయో విచారించారు. పెండింగ్ కేసుల్లోని పీవోసీఎస్‌వో వంటి గ్రేవ్ కేసులతో దర్యాప్తు వేగవంతం చేసి సాక్ష్యాధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. పెట్రోలింగ్, బీట్‌లు ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న ఈ తరుణంలో సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సిబ్బంది, అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. అనంతరం కార్యాలయం ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ రామరాజు, సీఐలు వెంకటేశ్వరరావు, రామానాయక్, కొండపి సీఐ పాండురంగారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

వామపక్షాల ధర్నా



ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

కనిగిరి, ఫిబ్రవరి 26 : రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం కనిగిరిలో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వామపక్ష నాయకులు మాట్లాడుతూ రైతుల తమ సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన చేస్తుంటే, సమస్యలను పరిష్కరించకపోగా రైతులపై కాల్పులు జరపడం కేంద్ర ప్రభుత్వ నిరకుంశ వైఖరికి నిదర్శనమన్నారు. రైతులు నష్టపోయే విధంగా బీజేపీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రమాదకరమన్నారు. దీనిని ఏవత్ దేశమంతా వ్యతిరేకించాలన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతు అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలే కానీ అధోగతి చేసేందుకు ప్రభుత్వాలు పూనుకోవడం దుర్మార్గమన్నారు. డబ్ల్యూటీవో పరిధి నుంచి వ్యవసాయరంగాన్ని మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు యాసిన్, పీసీకేశవరావు, గుజ్జుల బా లిరెడ్డి, జీపీ రామారావు, ఖాసింవలి, పవన్‌కల్యాణ్, అంజి రాము, పిచ్చ య్య, ఏడుకొండలు, నరేంద్ర సీహెచ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

చిదంబరేశ్వరస్వామికి సూర్యకిరణాభిషేకం



చిదంబరేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాలు

చినగంజాం, ఫిబ్రవరి 26 : స్థానిక గంగాపార్వతీ సమేత చిదంబరేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారి లింగాకారాన్ని సోమవారం సూర్యదయ వేళ కొన్ని నిమిషాల పాటు భానుని లేలేత కిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ కార్తీక మాసం, శివుని పుట్టిన రోజు, మాఘ మాసంలో సూర్య కిరణాలు స్వామిని అభిషేకిస్తూ ఉంటాయని తెలిపారు. సోమవారం ఉదయం 7.05 గంటల నుంచి నాలుగు నిమిషాల పాటు స్వామి లింగాకారాన్ని భానుడి కిరణాలు తాకినట్లు తెలిపారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యకిరణాలు స్వామి వారిని అభిషేకించే దృశ్యాన్ని భక్తులు తిలకించారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

దొంగ ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న పువ్వాడి

పామూరు, ఫిబ్రవరి 26 : వచ్చే ఎన్నికల్లో దొంగోట్లతో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు సూచించారు. పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలతో ఆయన బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ, ఓటు నమోదు కార్యక్రమాలపై చర్చించారు.వంద ఓట్లకు ఒక గృహ సారథిని నియమించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పట్టణంలో టీడీపీకి 10వేలకు పైగా మెజార్టీ వచ్చేలా కష్టపడి పనిచేయాలన్నారు. టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ డీపీ మ నోహర్, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యు లు సయ్యద్ అమీర్‌బాబు, షేక్ ఖాజారహంతుల్లా ఆర్ఆర్ రఫి, పట్టణ ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్‌బాషా, ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య, పువ్వాడి వెంకట్‌చౌదరి. బూత్ కమిటి ఇన్‌చార్జులు ఎం.నరసింహారావు, ఎస్.నాగేంద్రచారి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

పేద ప్రజలే టీడీపీకి అండ

• మార్కాపురం ప్రచారంలో కందుల నారాయణరెడ్డి • బేస్తవారపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 26: పేద ప్రజలే టీడీపీకి అండదండ అని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక మల్లారెడ్డి కాలనీలో టీడీపీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో సోమవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కందుల మల్లారెడ్డి కాలనీ స్థలాలు తమ కుటుంబ సొంత స్థలాలని వాటిని పేదలకు కేటాయించామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి, కందుల వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారపేట : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని బేస్తవారపేట మాజీ సర్పంచ్ గాజుల వి.శ్వనాథం అన్నారు. బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బేస్తవారపేటలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు కలసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ, జనసేనా ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డ నిధి ద్వారా మహిళలకు ఏటా రూ.18వేలు అందించనున్నారన్నారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగకపోగా పంచాయతీ నిధులు కూడా స్వాహా చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అన్నారు. నాడు రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని వివరించారు. కార్యక్రమంలో గాజుల విశ్వనాథం దూదెకుల సైదులు, ముప్పూరి రాము, దూదెకుల ఆదాం, సందు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు టౌన్ : టీడీపీ యాప్‌ను అందరూ వినియోగించుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో బేస్తవారపేట మండలం గలిజేరుగుళ్ల పంచాయతీలోని చెన్నుపల్లె గ్రామానికి చెందిన ఈర్నేని గోపాల్ చురుగ్గా వినియోగిస్తున్నందున పార్టీ అధిష్ఠానం నుంచి అభినందనలు అందుకున్నాడు. ఈ సందర్భంగా అధిష్ఠానం టేబుల్ స్టాండ్ సైకిల్ సింబల్‌ను పంపించింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి గోపాల్‌కు అందచేసి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, గుంటక చిన్నకొండయ్య, దుత్తా బాలీశ్వరయ్య, బోదనపోయిన గోపాలక్రిష్ణ, పాల్గొన్నారు.


బేస్తవారపేటలో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

తర్లుపాడు : రానున్న ఎన్నికల్లో వైసీపీకి నూకలు చెల్లుతాయని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారులు రోహిత్‌రెడ్డి, విగ్నేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని ఓబాయపల్లెలో 'బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం రావడం తథ్యమన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో తండ్రి నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, దౌర్జన్యాలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యాక్షులు కంచెర్ల కాశయ్య, టీడీపీ నాయకులు పి.గోపినాథ్ చౌదరి, నంబుల లక్ష్మయ్య కొండారెడ్డి, అచ్చిరెడ్డి, నాలి బాలయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



సైకిల్ సింబల్‌ను అందజేస్తున్న అశోక్‌రెడ్డి, కరపత్రాలు అందజేస్తున్న నారాయణరెడ్డి కుమారులు

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

• ఏబీఎం చర్చి స్థలంలో ఆక్రమణలు తొలగించాలి
• సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పాస్టర్ల నిరసన


నిరసన తెలుపుతున్న పాస్టర్లు

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 26: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఏబీఎం ఆస్తులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పాస్టర్లు ధర్నా చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం అందించారు. ముందుగా స్థానిక బస్టాండ్ కూడలి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి పెద్దఎత్తున సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీఎం ఆస్తులలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసి, ఏబీఎం హైస్కూల్ గేట్లు తెరవాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కోరారు. కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యపై పాస్టర్లు, క్రైస్తవులు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించకపోతే వేలసంఖ్యలో దళిత క్రైస్తవులు, పాస్టర్ల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రతో సబ్‌కలెక్టర్ మాట్లాడి మీ సమస్యకు ఒక వారంలో పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో వెనుతిరిగారు. కార్యక్రమంలో బాప్టిస్ట్ ఫెలోషిప్ డైరెక్టర్ దేవానందం, న్యాయవాది చిలక చక్రవర్తి, పాస్టర్‌లు అబ్రహం, ఐజాక్, గుర్రం శేఖర్, జేడీ, లక్ష్మయ్య, పాస్టర్ ఆంధ్రూస్, ఆదం, బూదాల రాజేష్, ఆరు మండలాల పాస్టర్లు, మహిళలు, దళిత నాయకులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం


షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 26: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన ఎన్జీవో షాపింగ్ కాంప్లెక్స్‌ను సోమవారం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, నాగార్జున రెడ్డిలు యూనియన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని రూములను రిబ్బన్ కట్ చేసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఎన్జీవో ఉద్యోగుల కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం షాపింగ్ కాంప్లెక్స్ నుంచి వచ్చిన ఆదాయాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్జీవో సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, సెక్రటరీ శివారెడ్డి, జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, డివిజన్ అధ్యక్షులు బీఎస్ శాస్త్రీ, సెక్రటరీ వి.శ్రీనివాసులు, ఎన్జీవో సంఘం నాయకులు, ఎన్జీవోస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

కొనకనమిట్ల, ఫిబ్రవరి 26 : మండల కేంద్రం కొనకనమిట్లలోని కళ్యాణ మండపంలో సోమవారం వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. తాను రాజకీయాల్లోకి రాకమునుపే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ మోరాశంకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు అక్కిదాసరి ఏడుకొండలు, వైఎస్ఆర్‌క్రాంతిపథం అధికారులు, పలువురు ఎంపిటీసీ సభ్యులు, సర్పంచులు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతా

బేస్తవారపేట, ఫిబ్రవరి 26 : గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి తాను పాటుపడతానని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. సోమవారం బేస్తవారపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బండ్ల మూడి వెంకటరాజయ్య, కొండా రఘునాథ్‌రెడ్డి, వెన్నా బాస్కర్‌రెడ్డి, బి.ప్రేమానంద్, టీవీ.ఎస్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఈఈ తీరుపై ఉద్యోగుల ఆగ్రహం


నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 26: స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉద్యోగులు సోమవారం నిరసన తెలిపారు. ఈఈ తీరుపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే మాస్ లీవ్ తప్పదని హెచ్చరిం చారు. మార్కాపురం విద్యుత్ శాఖలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పీవీ నాగేశ్వరరావు కొందరిపై ప్రేమతో మరి కొందరిపై వివక్షతో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అధ్యక్షులు రమణారెడ్డి, రామారావు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మంజూరు లేని పోస్టులను హెటిలైజేషన్ కింద ఆర్డర్ ఇవ్వడం సరికాదన్నారు. ఈఈ అనుకూల వ్యక్తులకు సంబంధించి పోస్టులు ఇచ్చారన్నారు. లేని పోస్టులు కూడా సృష్టించారన్నారు. మార్కాపురం పట్టణంలో 4, గిద్దలూరులో ఇద్దరిని నియమించినట్లు తెలిపారు. దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పనిభారం పెరిగిందన్నారు. అక్కడ మాత్రం పోస్టులు ఇవ్వడం లేదన్నారు. క్రూ లైన్‌మెన్ పోస్టులను 2005లో రద్దు చేశారన్నారు. దానికి విరుద్ధంగా అధికారి వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఆయనకు గిట్టని యూనియన్‌లో కొనసాగుతున్న ఉద్యోగులపై కక్షసాధింపులు తగవన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు

'సాహితి' ఫేర్‌వెల్ వేడుకల్లో ముత్తుముల

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 26 : క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సాహితి జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ కార్యక్రమం ఎస్ఎస్ కన్వర్షన్ హాలులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పరీక్షలు జీవన్మరణ సమస్య కానేకాదని, ఆత్మవిశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. చదువుల్లో భవిష్యత్తులో రాణించాలంటే సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమంలో రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.కొండారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, దుత్తా బాలీశ్వరయ్య, పాఠశాల కరస్పాండెంట్ రంగస్వామిరెడ్డి, రామిరెడ్డి, ఎం.చంద్రశేఖర్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, సుబ్బారెడ్డి, శివ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

మార్కాపురం వన్‌టౌన్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ సాధన జూనియర్ కళాశాలలో సోమవారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్ విద్య అనేది విద్యార్థుల కెరీర్‌కు 'గేట్ వే' వంటిదన్నారు. కెరీర్ ప్లాన్ చేసుకొని అధ్యాపకులు ఇచ్చే సలహాలు పాటించాలన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్ చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురి కావొద్దన్నారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం, ప్రశ్నించేతత్వం పెరగాలన్నారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్‌ను వ్యసనంగా మార్చుకోరాదన్నారు. కార్యక్రమంలో మొఘిలి సుభాష్, ఏఎంసీ చైర్మన్ ఎం.షంషీర్ అలీబేగ్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్, పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రవిచంద్రకుమార్, కళాశాల డైరెక్టర్లు వీఆర్‌కే ప్రసాద్, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్ బాబు, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

వెలిగొండను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

ఏపీ రైతుసంఘం నాయకులు



ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 26 : పశ్చిమ ప్రకాశానికి సాగు, తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని సోమవారం ఏపీ రైతు సంఘం ఎర్రగొండపాలెం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం సభ్యుల బృందంతో కలసి ప్రదర్శనగా వెళ్లి ఎర్రగొండపాలెం తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పశ్చిమ ప్రకాశంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి ఉంటే ఈ వేసవిలో తాగునీటి సమస్య ఉండేది కాదని లేఖలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాధన్ కమిటి సిఫార్సు పంటలకు మద్దతు ధరల చట్టం అమలు చేయాలని అన్నారు. డిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపిన హర్యానా పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. డిల్లీ సరిహద్దుల్లో పోలీసు కాల్పుల్లో మృతి చెందిన ఐదుగురు రైతులకు ఎక్సుగ్రేసియా చెల్లించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బి రామయ్య, కార్యవర్గసభ్యులు కేవి కిష్టగౌడ్, రైతు సంఘం నాయకులు ఆవుల యోగయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, వై వెంకటశివయ్య, సాంబయ్య, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

పద్మనాభ స్వామి అలంకరణలో వేణుగోపాలుడు

తర్లుపాడు, ఫిబ్రవరి 25: తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత బ్రహ్మోత్సవాల సందర్భంగా పద్మనాభ స్వామి అవతారంలో వేణుగోపాలుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు కారంపూడి వెంకటరమణాచార్యులు, భార్గవ రామాచార్యులు, కూనపులి రమణయ్యశర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి తర్లుపాడు పురవీధుల్లో మేళతాళాలతో, డప్పు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి వార్లుపోసి కాయాకర్పూరాలు సమర్పించారు. ఉభయదాతలు వాడేల రామకోటేశ్వరరావు-రాజ్యలక్ష్మీ, వాడేల సీతారామయ్య- రాగమ్మ, వాడేల శివరావ్- లలితమ్మ, వాడేల వెంకటేశ్వర్లు-రాజ్యలక్ష్మీ, కృష్ణప్రసాద్-మల్లీశ్వరి, వాడేల సూర్యనారాయణరావు-స్వర్ణలత, వాడేల మురళీబాబు-సుబ్బమ్మలు, పవన్‌కుమార్- సూర్యఅపర్ణలు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశరెడ్డి, ఆలయ అనువంశిక జవాజి విజయ భాస్కర్‌రావు, వివిధ వాహనాల ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.


పద్మనాభస్వామి అలంకరణలో వేణుగోపాలుడు

సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక వైద్య బృందం

పెద్దదోర్నాల, ఫిబ్రవరి 26: స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రత్యేక వైద్య బృందం సోమ వారం పరిశీలించింది. ఈ సందర్భంగా వైద్యశాలలోని ఓపీ విభాగం, పడక గదులు, రికార్డులు, చిన్నపిల్లల పరీక్షా విభాగం, ప్రసూతి విభాగం, వైద్యశాలలోని పరికరాలు, పరిసరాలను నిశితంగా పరిశీలించారు. వైద్యంకోసం వచ్చిన రోగులను, ప్రసవం జరిగిన మహిళలతో మాట్లాడారు. వైద్యం ఎలా అందుతుంది, మందులు సక్రమంగా ఇస్తున్నారా, ప్రభుత్వం నుండి రావాలసిన ప్రోత్సాహం లభించిందా..? అని బృందంలోని వైద్య నిపుణులు సుష్మ అడిగి తెలుసుకున్నారు. బాగానే అందుతున్నాయని కరంటు పోతే ఇబ్బందికరంగా ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఆక్సిజన్ కూడా అరకొరగా ఉందని ఆమె దృష్టికి తెచ్చారు. దీంతో వైద్యశాల సూపరిండెంట్ భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామన్నారు. అనంతరం ఆమె వైద్యశాల సిబ్బందితో చర్చించారు. వైద్యశాలలో, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులను ప్రేమతో చూడా లని, సమయంలో వైద్యం అందించాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక బృందంలోని విజయ వాడకు చెందిన వైద్యాధికారి మురళీకృష్ణ, జిల్లా క్వాలిటీ కన్సల్టెన్సీ కృష్ణప్రసాద్, స్థానిక వైద్యాధికారులు రసూల్, సంజీవయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


రోగులతో మాట్లాడుతున్న సుష్మ

రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శ్రీకారం

గిద్దలూరు, ఫిబ్రవరి 26 : గిద్దలూరు రైల్వేస్టేషన్‌లో 11.70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్ పద్దతిలో శంకుస్థాపన చేశారు. ప్రధాని మోడీ శంఖుస్థాపన చేసే లైవ్ కార్యక్రమాన్ని స్థానిక రైల్వేస్టేషన్ 1వ నెంబరు ఫ్లాట్‌ఫామ్‌లో స్క్రీన్ ద్వారా ప్రయాణికులు, ప్రజలు తిలకించారు. ఈ నిధులతో రైల్వేస్టేషన్‌లోని 3 ఫ్లాట్‌ఫారాలపై ప్రయాణికులు వేచి ఉండేందుకు అదనంగా పై కప్పు నిర్మాణం, పార్కింగ్ ప్లేస్ ఆధునీకరణ, నూతన టికెట్ కౌంటర్ ఏర్పాటు, ఇతరత్రా పనులకు వెచ్చించనున్నట్లు రైల్వే నోడల్ ఆఫీసర్ తిరుమలరావు పేర్కొన్నారు. కోచ్ ఇండికేషన్ బోర్డులు లేకపోవడం వలన రైలు వచ్చిన సందర్భంలో తాము ఎక్కాల్సిన కోచ్ ఎక్కడో తెలియక ప్రయాణికులు పరుగులు పెడుతూ కిందపడి గాయాలపాలు అవుతున్న సందర్భాలు చాలా ఉన్నాయని, ఈ నిధుల్లోనే కోచ్ ఇండికేషన్ బోర్డులు అన్ని ఫ్లాట్‌ఫారాలపై ఏర్పాటు చేయాలని సభకు హాజరైన పలువురు వక్తలు రైల్వే అధి కారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్.డి.రామక్రిష్ణ, కమిటీషనర్ వి.శ్రీనివాసరావు, ఎన్‌జిఒ సంఘ అధ్యక్షులు నరేష్‌బాబు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి, వివిధ పార్టీల నాయకులతోపాటు మాజీ సైనికుల సంఘం ప్రతినిధులు, స్థానిక స్టేషన్‌మాస్టర్ నాయబ్‌రసూల్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కంభం : కంభం రైల్వేస్టేషన్ ఆధునీకరణలో భాగంగా అమృత్‌భారత్ స్కీమ్‌లో భాగంగా మంజూరైన రూ.11.70 కోట్ల నిధుల పనులను ప్రధాని నరేంద్రమోడి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్‌తోపాటు ప్రకాశం జిల్లా బీజేపీ కోశాధికారి బాదం మనోహర్, బీజేపీ మండల నాయకులు పల్లె శ్రీనివాసులు, మంచాల ప్రసాద్, రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన పలు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మార్కాపురం రూరల్ : మార్కాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల కోసం అమృత్ భారత్ స్కీమ్ ద్వారా రూ.11.60కోట్ల కేటాయించి వర్చువల్‌గా పనులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం మార్కాపురం రైల్వేస్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి బహు మతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ పీవీ కృష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ అన్ని రంగాలను అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే దేశంలో రైల్వే శాఖను ఆధునిక హంగులతో ప్రయాణికులకు అవసరమై అన్ని సౌకర్యా లను కల్పిస్తూ అత్యాధునిక రైళ్లను నడిపిస్తున్నారని అన్నారు. రైల్వే శాఖ సీనియర్ సీవీ డీపీఎం దినేష్ కుమా ర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమైన స్టేషన్‌లో ఒకటైన మార్కాపురం రోడ్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రయాణ ప్రాంగణం, ట్రాఫిక్ వసతులు, వెయిటింగ్ గదులు, సమాచార సూచికలతో పాటు ఉత్తమ శ్రేణి రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సూరింటెండెంట్ జనార్ధన్, బీజేపీ నాయకులు శాసనాల సరోజిని, వి.శ్రీనివాసరావు, పొట్టి సుబ్బారావు, కమర్షియల్ క్లర్కులు షేక్ సాల్మ సుల్తానా, సుభాని, మర్షియల్ సూపర్ వైజర్ విజయకుమార్, స్టేషన్ మేనేజర జనార్ధన్ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.


గిద్దలూరులో శంకుస్థాపన పనుల్లో పాల్గొన్న నాయకులు

అవీ..ఇవీ..

మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

• పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు


మార్కాపురం రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న మహిళలు

తర్లుపాడు, ఫిబ్రవరి 26: తర్లుపాడులోని నాయుడుపల్లె కాలనీ, రైల్వే గేట్ వద్ద ఉన్న బీసీ కాలనీలో నెలరోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. దీనిపై అధికారులకు చెప్పినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో తర్లుపాడు-మార్కాపురం రోడ్డుపై మహిళలు అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. నెల రోజుల క్రితం జలజీవన్ మిషన్ పథకం కింద పైపులైన్ వేస్తూ, గతంలో ఉన్న లైన్‌ను పగలగొట్టడంతో సమస్య ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చోద్యంచూస్తున్నారు. దీనిపై పలుమార్లు గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. కిలోమీటరు దూరం నుంచి ఆటోలలో, బైకులపై నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడడంతో మహిళలు సోమవారం రోడ్డెక్కారు. ఎట్టకేలకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాస్తారోకో చేస్తున్న మహిళలకు వద్దకు వచ్చి మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో బోరు వేయిస్తానని అప్పటి వరకు నీటి సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో ఏరువ పాపిరెడ్డి, చిట్టి వెంకటమ్మ, లచ్చమ్మతో పాటు మరో 100 మంది మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షబే-బరాత్


సందేశమిస్తున్న ఆసీఫ్ మహమ్మద్

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 26: ముస్లింల పవిత్ర షాబాన్ మాసంలో వచ్చే షబే-బరాత్ పర్వదినాన్ని సోమవారం తెల్లవారుజాము వరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని అన్ని మసీదులలో ప్రత్యేక నమాజ్‌లు, బయాన్‌లు, దువా నిర్వహించారు. ఖబరస్తాన్‌లకు వెళ్లి దువాలు నిర్వహించారు. మర్కస్ జామియా మస్జీద్‌లో షబే-బరాత్ పురష్కరించుకుని చిన్నారి సయ్యద్ ఇస్మాయిల్ అయ్యాన్ ఆలపించిన నాత్ గీతం ఆకట్టుకుంది. మౌలానా ఆసీఫ్ షేక్ మహమ్మద్ సాదిక్ సందేశమిస్తూ, ఇస్లాంలో హింసకు తావులేదన్నారు. పరమత సహనం ఉందన్నారు. ఇస్లాం అంటే ఒక జీవన విధానం అని తెలిపారు. మసీద్‌లలో సోమవారం తెల్లవారిజాము వరకు నమాజ్‌లు చదువుతూ విబాదత్ నిర్వహించారు.

నేడు ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 26 : పట్టణంలోని షాదీఖానాలో ఈనెల 27వ తేది మంగళవారం ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మండల చైర్మన్ మహమ్మద్‌షరీఫ్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్‌అహమ్మద్, స్థానిక టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొననున్నారని, నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ సోదరులు ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

నూతన ఎంపీడీవోగా గౌసియాబేగం


గౌసియాబేగంను సన్మానిస్తున్న సిబ్బంది

పొదిలి, ఫిబ్రవరి 26 : నూతన ఎంపీడీవోగా షేక్ గౌసియాబేగం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాల వారీగా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యాలయ సిబ్బందితో గ్రామాలు పర్యటించి వారి సూచనలు మేరకు గ్రామాభివృద్దికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ నలతిమ్మ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టీడీపీ

• ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి
• 17వ వార్డులో బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ
• టీడీపీలో 50 కుటుంబాల చేరిక


టీడీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 26 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టీడీపీ అని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం 17వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బీసీ నాయకులు రంపె గంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీని టీడీపీలో చేరాయి వారికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక, నిరంకుశ పరిపాలన సాగిస్తున్న జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికలలో తాను టీడీపీ, జనసేన బలపరచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. పార్టీలో చేరిన వారిలో రంపె చిన్నగంగయ్య, పగడాల పిచ్చయ్య రంపె శ్రీను, గంగాధర్, రవిశంకర్, విజయ్, గంగుల సిద్దయ్య, ఇరగనబోయిన చెన్నయ్య, దూదేకుల కాశయ్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు, పగడాల బాబుమహేష్, రంపె పోలమ్మ, జింకా రాజకుమారి, క్రిష్ణవేణి, గంగుల వెంకటరంగమ్మ, పందనబోయిన లక్ష్మీదేవి, బొంతా రంగయ్య, పార్టీలో చేరారు.

కాలువపల్లి బీసీ నాయకుల చేరిక

రాచర్ల మండలం కాలువపల్లి గ్రామానికి చెందిన లోమడ శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి 10 కుటుంబాలు టీడీపీలో. వీరందరికీ ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి


ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న నేతలు

కనిగిరి, ఫిబ్రవరి 26: దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో జాన్ ఇర్విన్‌కు వినతిపత్రం అం దచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా భూములను ఆక్రమంగా కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలోని పెదఇర్లపాడు పంచాయతీ పరిధిలోని మెట్లవారిపల్లి కోదండరామాపురం గ్రామానికి చెందిన సర్వే 1101, 1129, 1106, 1104 నెంబర్లలో ని 44 ఎకరాల భూమిని 2 ఎకరాల చొప్పున 22 మంది దళితులకు 1994లో పంపిణీ చేసినట్లు తెలిపారు. పట్టాలు పొం దిన రైతులు సాగుచేస్తున్నారన్నారు. ప్రకృతి సహకరించకపోవడంతో బావులు ఎండిపోయి నష్టపోయారన్నారు. దీంతో కౌలు పేరుతో ఆ భూమిని ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల పెద బాల య్య, చిన్న బాలయ్య, నారాయణ, గ్రామస్థులు ఉన్నారు.

ఎట్టకేలకు తాళ్లూరులో పరీక్షా కేంద్రం

- అవకాశం కల్పించిన ఇంటర్ బోర్డు
- ప్రిన్సిపాల్ ప్రత్యేక కృషితో మంజూరు
- 16 ఏళ్ల తరువాత తొలగనున్న విద్యార్థుల కష్టాలు



తాళ్లూరు ఉటుకూరు కోటయ్య జీజే కాలేజీ

తాళ్లూరు, ఫిబ్రవరి 26 : ఇంటర్ పరీక్షలు వచ్చాయంటే తాళ్లూరు ఉటుకూరు కోటయ్య జూనియర్ కళాశాల విద్యార్థులకు కష్టాలే. పరీక్షలు రాసేందుకు ప్రతిరోజూ వ్యయప్రయాసలకోర్చి రానుపోను 50 కిలోమీటర్లు ప్రయాణించాల్సిందే. సుమారు 16 సంవత్సరాల తర్వాత ఎట్టకేలకు వారి కష్టాలు తీరనున్నాయి. తాళ్లూరులోనే ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటు కానుంది. పూర్వ విద్యార్థిలు, పూర్వ అధ్యాప కులు, ప్రస్తుత ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణ బోర్డు సభ్యులు కొండపల్లి ఆంజనేయులు ప్రత్యేక కృషి వల్ల ఇంటర్ బోర్డు అధికారులు ఇక్కడకు పరీక్షా కేంద్రం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వాలు పలు గ్రూపులను రద్దు చేయడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. దీంతో దాదాపు 16 ఏళ్ల క్రితం ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని రద్దు చేశారు. ఇంటర్ విద్యార్థులు దర్శి, అద్దంకి ప్రాంతాలకు పరీక్షల సమయంలో ఎన్నో ఇబ్బందులుపడుతూ పరీక్షలు రాస్తున్నారు. రోజూ 2 గంటల ముందుగానే ఆటోల్లో వెళ్తుండడంతో విలువైన సమయం వృథా అవడంతోపాటు పరీక్షలు కూడా సక్రమంగా రాయలేని పరిస్థితి ఉండేది. గతంలో ఉన్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తారక్‌నాథ్ కూడా ఇంటర్ పరీక్షా కేంద్రం కోసం యత్నించినా దాని ఏర్పాటు సాధ్యంకాలేదు. శివరాంపురం గ్రామానికి చెందిన కళాశాల పూర్వ విద్యార్థి, కళాశాల ప్రిన్సిపాల్‌గా వచ్చిన కొండపల్లి ఆంజనేయులు తాళ్లూరులో ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేశారు. విద్యార్థుల ఇబ్బందులను ఆర్ఐవో, ఆర్‌జేడీల దృష్టికి గ్రామస్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ఆంజనేయులు పలుమార్లు తీసుకెళ్లారు. ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేశారు. తాళ్లూరు, ముడ్లమూరు కేజీబీవీల్లో ఇంటర్ కోర్సులను ఏర్పాటు చేశారు. బాలికల్లో మానసిక ఒత్తిడి తగ్గించి, పరీక్షలు ప్రశాంత ప్రశాంత వాతావరణంలో రాసేందుకు ఇంటర్ బోర్డు అవకాశం కల్పిస్తూ ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తాళ్లూరు ఉటుకూరు కోటయ్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో తాళ్లూరు, ముండ్లమూరు కేజీబీవీ జూనియర్ కళాశాల బాలికలు, తాళ్లూరు వీకేజీజేసీ విద్యార్థులు 200 మంది పరీక్షలు రాయనున్నారు.

మార్చి 1 నుంచి 18వ తేదీ వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఎట్టకేలకు తాళ్లూరులో ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటు వల్ల విద్యార్థుల కష్టాలు తొలగాయని ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ శ్రేణుల్లో ఉత్తీర్ణులవుతారని తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


శంకుస్థాపన చేస్తున్న నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

దర్శి, ఫిబ్రవరి 26 : పట్టణంలోని నాల్గవ వార్డులో సీసీ రోడ్లు, మురుగు కా ల్వల నిర్మాణానికి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి పట్టణంలో దాదాపు అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకులు గోరంట్ల రవికుమార్, వైస్ చైర్మన్లు జీ స్టీవెన్, తలారి కోటయ్య సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, మాజీ సర్పంచ్ జీసీ గురవయ్య, ఏఈ శ్రీనివాస్, నాయకులు దారం సుబ్బారావు, సంగా తిరుపతిరావు, రామగిరి, దినకర్, రంగా, కనకం సైదా, వీరనాగిరెడ్డి, అనీల్, బత్తుల శ్రీనాద్, అంజినాయుడు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్

తాళ్లూరు, ఫిబ్రవరి 26 : కళాశాల స్థాయి నుంచే విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి ఉన్నతులుగా ఎదిగి సమాజ సేవలో భాగస్వాములు కావాలని వీకే జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీఎం శ్రీధర్ అన్నారు. స్థానిక వీకేజీజేసీ కళాశాల 46 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన సోమవారం జరిగిన వేడుకల్లో మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారన్నారు. ఉన్నత శిఖరాలు అధిష్ఠించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మార్చిలో జరుగనున్న ఇంటర్ పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వై.గురవయ్య, పార్వతీబాయ్, కోటేశ్వరరావు, బి.లక్ష్మయ్య పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.


విభిన్న ప్రతిభావంతుల సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

బూచేపల్లి ట్రస్ట్‌తో సహకారమందిస్తాం

విభిన్న ప్రతిభావంతుల సేవా కేంద్రం ప్రారంభంలో జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

దొనకొండ, ఫిబ్రవరి 26 : దివ్యాంగుల సంక్షేమానికి బూచేపల్లి ట్రస్ట్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. దొనకొండ ప్రధాన రహదారిలో మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ముండ్లా వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీవీఎస్ఆర్ విభిన్న ప్రతిభావంతుల సేవా కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం ఎన్నో పథకాలను అందిస్తుందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దొనకొండలో విభిన్న ప్రతిభావంతులకు సేవలు అందించేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన వెంకట రావును అభినందిస్తూ కార్యాలయానికి అవసరమైన కంప్యూటర్లను ట్రస్టు ద్వారా అందిస్తామని తెలిపారు. దివ్యాంగులకు సహకారమందిస్తామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద సచివాలయాల కన్వీనర్ గుంటు పోలయ్య అధ్యక్షతన నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన వలంటీర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ఎంపీడీవో వసంతరావునాయక్, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి, దేవానంద్, వైసీపీ మండల ఇన్‌చార్జి రమణారెడ్డి, మండల వైసీపీ మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, బీఎస్ రాజు, తమ్మనేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, పిల్లి ఓబుల్‌రెడ్డి, మండల కోఆప్షన్ షేక్ గఫార్, పలువురు అధికారులు, మరికొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దగ్గుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా కార్యదర్శి మురికిపూడి వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మేకల ఆశీర్వాదం, మరికొందరు దివ్యాంగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

3న సిద్ధం సభ

దర్శి : ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని మేదరమెట్ల సమీపంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 3న జరిగే ఈ సభలో సీఎం పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో మా జీ ఎంపీపీలు కోటయ్య, దేవదానం, మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ చెన్నారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కేవీరెడ్డి పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి రిమాండ్

పామూరు, ఫిబ్రవరి 26 : మండలంలోని పోతవరం గ్రామంలో వృద్ధురాలిపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ ఎం.రామానాయక్ తెలిపారు. నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించగా దర్శి సబ్ జైలుకు పంపించినట్లు తెలిపారు.

ఆశీర్వదించండి.. వలసల నివారణకు కృషి చేస్తా

- బెంగళూరులో కనిగిరి ప్రాంత ప్రజల ఆత్మీయ సమావేశంలో టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి


బెంగళూరులో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 26 : వచ్చే ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వలసల నివారించి తీరుతానని కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బెంగళూరులో కనిగిరి ప్రాంత ప్రజలు, వ్యాపారుల, పారిశ్రామికవేత్తలతో సోమవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కనిగిరిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాలుగా అనువుగా ఉందన్నారు. కనిగిరి ప్రాంతంలో ఫార్మాహబ్‌ను ఏర్పాటు చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కనిగిరిలో నిమ్జ్ ఏర్పాటైతే ఎంతో మందికి ఉపాధి లభించడంతో పాటు ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. నిమ్జ్, ఫార్మా వస్తే ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఒక్క చాన్స్ అంటూ వచ్చిన జగన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలను నిండా ముంచారన్నారు. రాష్ట్రంలో ఒక్క కంపెనీని కూడా ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగులు ఎక్కువై వసలు పెరిగిపోయాయని ఉగ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరోసారి పొరపాటు జరగకుండా పాలనాదక్షత ఉన్న చంద్రబాబు ను సీఎంగా ఎన్నుకోవాలని ఉగ్ర విజ్ఞప్తి చేశా రు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేది మీ ఓటేనని చెప్పారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు సాధించాలనే తపన, సంకల్పం ఉండాలన్నారు. అప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. తనపై నమ్మకంతోనే చంద్ర బాబు తొలిజాబితాలో టికెట్‌ను కేటాయిం చారన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ముచేయ కుండా మీరంతా తనను ఆశీర్వదించి పంపాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న కనిగిరి ప్రజలంతా తనకు అండగా ఉండాలని విన్న వించారు. తనను గెలిపిస్తే వలసల నివారణకు తొలిప్రాధాన్యతను ఇస్తానన్నారు. తొలుత కనిగిరి ప్రాంతానికి చెందిన బెంగళూరు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు డాక్టర్ ఉగ్రకు అపూర్వ స్వాగతం పలికారు. డాక్టర్ ఉగ్రను దుశ్శాలువాలతో సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో తామందరం మీ వెంట ఉండి గెలిపించుకుంటామని హామీనిస్తూ అఖండమెజార్టీతో గెలిపించి టీడీపీ జెండాను ఎగురవేద్దామని ప్రతిజ్ఞ చేశారు. బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లుయాదవ్, సానికొమ్ము తి రుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, పట్టణపార్టీ అధ్యక్షుడు త మ్మినేని శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.


ఉగ్రను అభినందిస్తున్న పామూరు నేతలు

సామాజిక న్యాయం కోసం టీడీపీని గెలిపించాలి



మాట్లాడుతున్న తెలుగు యువత నాయకుడు సుబ్బు..ఓట్ ఫర్ సీబీఎన్ కరపత్రాలను చూపుతున్న విద్యార్థులు

దర్శి, ఫిబ్రవరి 26 : అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే టీడీపీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రైవేటు కాలేజీలో తెలుగు యువత ఆధ్వర్యంలో 'ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను గమనించి సమర్థవంతమైన పాలన అందించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో యువత టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షుడు యాదగిరి వాసు, తెలుగు మహిళ నాయకురాలు ఎం.శోభారాణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పువ్వాడి

దొంగ ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి

పామూరు, ఫిబ్రవరి 26 : వచ్చే ఎన్నికల్లో దొంగోట్లతో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు శ్రేణులకు సూచించారు. పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలతో ఆయన బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ, ఓటు నమోదు కార్యక్రమాలపై చర్చించారు. పట్టణంలో 18 బూత్‌లు ఉన్నాయని ప్రతి వార్డుల్లో వెయ్యికి పైగా ఓట్లు ఉన్నాయన్నారు. వంద ఓట్లకు ఒక గృహ సారథిని నియమించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పట్టణంలో టీడీపీకి 10వేలకు పైగా మెజార్టీ వచ్చేలా కష్టపడి పనిచేయాలన్నారు. సమావేశంలో టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ అమీర్‌బాబు, షేక్ ఖాజారహంతుల్లా ఆర్ఆర్ రఫీ, పట్టణ ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్‌బాషా, ఇ ర్రి కోటిరెడ్డి. పందిటి హరీష్, తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య, పువ్వాడి వెంకట్‌చౌదరి. బూత్ కమిటి ఇన్‌చార్జులు ఎం.నరసింహారావు, ఎస్.నాగేంద్రచారి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అరాచక వైసీపీ ఇక అంతం

జనసేన పార్టీ నాయకుడు వెంకట్

ముండ్లమూరు, ఫిబ్రవరి 26 : మరికొద్ది రోజుల్లో అరాచక వైసీపీ అంతమై, ప్రజలు మెచ్చిన టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటువుతుందని జనసేన పార్టీ నేత గరికపాటి వెంకట్ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని పులిపాడులో టీడీపీ నాయకులతో పర్యటించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో వెంకట్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో సమస్యలను తెలుసుకున్నారు. జగన్‌రెడ్డి దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడా చేయలేదన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వెంకట్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో శ్రేణులు ఉమ్మడిగా కలిసి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు గుద్దేటి చిన నారాయణరెడ్డి, ఏరేసి వెంకటేశ్వరరెడ్డి, పిచ్చిరెడ్డి, రమణారెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాశయ్య నాయక్, తిరుపతి స్వామి, కాశీ రామారావు, గోపీ, ఆనందరావు, సామేలు, కాశీరాజు పాల్గొన్నారు.


టీడీపీ నాయకులతో గ్రామంలో పర్యటిస్తున్న వెంకట్



బీపీ మిషన్లను అందజేస్తున్న లయన్స్ ప్రతినిధులు

సీహెచ్‌సీకి బీపీ మిషన్ల అందజేత

దర్శి, ఫిబ్రవరి 26 : కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఐదు బీపీ మిషన్లను లయన్స్ క్లబ్ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు తమ్మవరపు ఫణిబాబు, కార్యదర్శి పానుగంటి సత్యనారాయణగుప్తా, ట్రెజరర్ గుడిపాటి అశోక్ వైద్యాధికారులకు బీపీ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన సందర్భంగా సేవా కార్యక్రమాలో భాగంగా రోగులకు పరీక్షలు చేసేందుకు బీపీ మిషన్లు సమకూర్చినట్లు తెలిపారు. అలాగే అంగన్‌వాడీలో చిన్నారులకు 110 కుర్చీలు సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే ఆంజనేయులు, వైద్యాధికారులు డాక్టర్ సుమన్, డాక్టర్ గీతాపద్మ, లయన్స్ క్లబ్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు అంజనేయులు, కృష్ణారెడ్డి, నర్సారెడ్డి, సేవకుడు జీవీ రత్నం పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కనిగిరి, ఫిబ్రవరి 26 : రైతలకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం కనిగిరిలో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వామపక్ష నాయకులు మాట్లాడుతూ రైతుల తమ సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన చేస్తుంటే, సమస్యలను పరిష్కరించకపోగా రైతులపై కాల్పులు జరపడం కేంద్ర ప్రభుత్వ నిరకుంశ వైఖరికి నిదర్శనమన్నారు. రైతులు నష్టపోయే విధంగా బీజేపీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రమాదకరమన్నారు. దీనిని ఏవత్ దేశమంతా వ్యతిరేకించాలన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతు అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలే కానీ అధోగతి చేసేందుకు ప్రభుత్వాలు పూనుకోవడం దుర్మార్గమన్నారు. డబ్ల్యూటీవో పరిధి నుంచి వ్యవసాయరంగాన్ని మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు యాసిన్, పీసీకేశవరావు, గుజ్జుల బాలిరెడ్డి, జీపీ రామారావు, ఖాసింవలి, పవన్‌కల్యాణ్, అంజి రాము, పిచ్చయ్య, ఏడుకొండలు, నరేంద్ర సీహెచ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టి బైకిస్టు మృతి

కనిగిరి, ఫిబ్రవరి 26: మోటర్ బైక్‌పై వెళ్తూ ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి కనిగిరి గార్లపేట రోడ్డులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కనిగిరి నుంచి పోలా వెంకటేశ్వర్లు (50) అనే వ్యక్తి పూటుగా మద్యం సేవించి బైకుపై గార్లపేట రోడ్డులో వెళ్తున్నారు. అదే రోడ్డులో పునుగోడు వైపు నుంచి కనిగిరికి వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. దీంతో తలకు బలమైన గాయమై అక్కడి కక్కడే మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి

సిబ్బందికి ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచన



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

కనిగిరి, ఫిబ్రవరి 26 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి అన్నారు. డీఎస్పీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి ఆ యన సందర్శించారు. తొలుత రి కార్డులను పరిశీలించిన ఎస్పీ డివిజన్ స్థాయి సీఐ, ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితిలు, నేర నియంత్రణ, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల విధులు తదితర అం శాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగించే వారిపై నిఘా పెట్టి వారికి హెచ్చరికలు చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్ కేసుల్లోని పీవోసీఎస్‌వో వంటి గ్రేవ్ కేసులతో దర్యాప్తు వేగవంతం చేసి సాక్ష్యాధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా చూడాలన్నారు. పెట్రోలింగ్, బీట్‌లు ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సమస్యాత్మక ప్రాంతాలపై దృషి సారించాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించే సిబ్బంది, అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. అనంతరం కార్యాలయం ఎస్పీ మొక్కలు నాటారు. డీఎస్పీ రామరాజు, సీఐలు వెంకటేశ్వరరావు, రామానాయక్, కొండపి సీఐ పాండురంగారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యం పొందుతూ బాలుడి మృతి

దొనకొండ, ఫిబ్రవరి 26 : మండలంలోని బాదాపురం గ్రామంలో గత నెల 27న తోటి పిల్లలతో పాఠశాల భవనంపై ఆడుకుంటూ అకస్మాత్తుగా కరెంట్ షాక్‌కు గురై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలుడు సోమవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. బందెల బాలకోటయ్య, మేరమ్మ చిన్న కుమారుడు బందెల చరణ్ (8) పాఠశాల భవనంపై ఆడుకుంటూ భవనం సమీపంలో చేతికందేలా ఉన్న కరెంట్ తీగలకు తగిలి షాక్‌కు గురయ్యాడు. అప్పటి నుంచి వైద్యం పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.









ప్రమాదంలో మృతి చెందిన అన్నదమ్ముళ్లు ప్రసాద్, కిషోర్ నాగయ్య, (ఫైల్)

దూసుకొచ్చిన.. మృత్యువు

- కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి
- నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన ముగ్గురు డ్రైవర్లు...
- వీరిలో ఇద్దరు అన్నదమ్ములు

బల్లికురవ, ప్రత్తిపాడు(కాకినాడ), ఫిబ్రవరి 26: పంక్చర్ అయిన లారీ టైరు మారుస్తున్న డ్రైవర్లపై మృత్యుశకటంలా ఆర్టీసీ బస్సు దూసుకువచ్చింది. ఈ ఘటనలో ముగ్గురు డ్రైవర్లు ప్రాణాలు కోల్పోగా అమ్మవారి ఆలయ సేవకుడు కూడా మృత్యువాతకు గురయ్యాడు. ఈ ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సమీపంలో పాదాలమ్మ గుడి వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం వేకువజామున జరిగింది.

వివరాల్లోకి వెళితే.. బల్లికురవ మండలంలోని నక్కబొక్కలపాడుకు చెందిన దాసరి ప్రసాద్ (45), దాసరి కిషోర్(40) అన్నదమ్ములు. వారిద్దరూ లారీ డ్రైవర్లుగా పని చేస్తున్నారు. వారం క్రితం రెండు లారీలకు బాడుగకు వెళ్లారు. వీరితోపాటు ఎస్సీ కాలనీకి చెందిన బండి నాగయ్య(24) అనే మరో డ్రైవర్ కూడా వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున వారు తీసుకెళ్లిన ఒక లారీకి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు హైవే రోడ్డుపై టైరు పంక్చర్ కావటంతో ముగ్గురు టైర్లు మార్చుతున్నారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు వారిపై వెళ్లింది. అదే క్రమంలో పాదాలమ్మ ఆలయం వద్దగల షెల్టర్ నుంచి బహిర్భూమికి వెళ్తున్న ఆలయ సేవకుడు దివిలి లోవరాజు(29)ను కూడా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు డ్రైవర్లు, ఆలయ సేవకుడు తీవ్ర గాయాలతో సంఘటనాస్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనకు కారణమైన ఆర్టీసీ బస్సును డ్రైవర్ నిలుపుదల చేయకుండా రాజమహేంద్రవరం తీసుకు వెళ్లిపోయాడు. బస్సు లో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ సంఘటనపై పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి విచారణ నిర్వహించారు. నాలుగు మృతదేహాలను ఆటోలపై స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి సాయంత్రం పోస్టుమార్టం నిర్వహించి మృతుల బంధువులకు అప్పగించారు. దీనిపై ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద వార్త తెలియగానే నక్కబొక్కలపాడు గ్రామం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. ఎంతో కాలం నుంచి అన్నదమ్ములు డ్రైవర్లగా పనిచేస్తున్నారని ఇలాంటి ప్రమాదం జరగుతుందని కలలో కూడా ఊహించ లేదని వారి బంధువులు అంటున్నారు. వెంటనే వారి బంధువులు ఘటనా స్థలికి తరలివెళ్లారు.



ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు ఇదే

సోదరులిద్దరూ కలిసే వెళ్లారు..

దాసరి ప్రసాద్, దాసరి కిషోర్ కొంత కాలం నుంచి ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇద్దరికి వివాహాలయ్యాయి. కిషోర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా, వారు ఆయనతో సంబంధం లేకుండా వేరే ప్రాంతంలో ఉంటున్నారు. ప్రసాద్‌కు భార్య వరలక్ష్మి, తొమ్మిది, పదో తరగతి చదువుతున్న కుమార్తెలు లక్ష్మీ కిరణాంజలి, లిఖిత ప్రసన్న ఉన్నారు. వీరు బల్లికురవ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఒకే ఇంట్లో అన్నదమ్ముళ్ల ప్రమాదంలో మృతి చెందిన వార్తవిని వారి కుటుంబ సభ్యులు, బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు.

కుమారుడిని సరిగా చూడకుండానే..

బండి నాగయ్య గతంలో వ్యవసాయ కూలీ పనులు చేసేవాడు. కొంతకాలం నుంచి లారీడ్రైవర్‌గా వెళుతున్నాడు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగయ్యకు భార్య, రెండేళ్ల కుమార్తె ఉంది. 21 రోజుల క్రితం కుమారుడు జన్మించాడు. ఆదివారం రాత్రి భార్యకు ఫోను చేసి సోమవారం ఉదయం జరిగే కుమారుడి స్నానం ఫంక్షన్‌కు వస్తానని, చేయాల్సిన పనులన్నీ భార్యకు చెప్పాడు. తెల్లవారితే భర్త వస్తాడని ఎదురుచూస్తున్న భార్య లిల్లీరేస్‌కు ప్రమాదంతో భర్త మృతి చెందాడని తెలిసి బోరున విలపించింది. తన కుమారుడిని సరిగా చూసుకోకుండానే పరలోకానికి తన భర్త వెళ్లిపోయాడని ఆమె రోదనలు చూపరులను కంట తడి పెట్టించాయి.



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఆస్పత్రి వద్ద విషాదంలో మునిగిపోయిన మృతుల బంధువులు

సంక్షేమం సందేహం

- వాయిదాలతో లబ్ధిదారుల్లో ఆందోళన
- ఎన్నికల కోడ్ ముంచుకొస్తున్నా తాత్సారం
- నిరవధికంగా వాయిదా పడిన చేయూత పథకం
- అదే బాటలో విద్యాదీవెన, ఈబీసీ నేస్తం పథకాలు

చేయూత వాయిదా పడింది.. విద్యా దీవెన వాయిదా వేశారు.. ఈబీసీ నేస్తం ఇప్పుడు కాదంటున్నారు.. మొత్తంమీద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న సంక్షేమ పథకాల అమల్లో సందేహాలు నెలకొంటున్నాయి. ఆయా పథకాల నగదు ఎప్పుడు పడుతుందో.. అసలు పడుతుందా లేదా అనేది అనుమానంగా ఉంది. ఒక వైపు ఎన్నికల కోడ్ తరుముకొస్తుంటే, మరోవైపు ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తేదీలను వాయిదా వేస్తూ వస్తోంది. తాజాగా ఈ నెల 26న అమలు చేస్తామని ప్రకటించిన వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. జగనన్న విద్యాదీవెన, ఈబీసీ నేస్తం పథకాలు కూడా అదే బాటలో ఉన్నాయి. దీంతో లబ్ధిదారుల్లో ఆందో ళనలు నెలకొన్నాయి.

గుంటూరు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఆ వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఆ తర్వాత సంక్షేమ పథకాల అమలుకు ఎన్నికల సంఘం చెక్ పెడుతుంది. ఇదంతా తెలిసి కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలను వాయిదా వేస్తూ వస్తోంది. ఈ నెల 26న ప్రారంభం కావాల్సిన నాలుగో విడత చేయూత పథకాన్ని తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారో కూడా చెప్పకుండా ప్రభుత్వం వాయిదా వేసింది. దీంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2 లక్షల 70 వేల మంది లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కావాలనే ఎన్నికల కోడ్ వచ్చే వరకు తాత్సారం చేస్తూ వస్తోందేమోనన్న అనుమానం లబ్ధిదారుల నుంచి వ్యక్తమవుతోంది.



వాయిదాల పర్వంతో వంచన


వాయిదా పద్ధతిని అనుసరిస్తూ ప్రభుత్వం ఆది నుంచి సంక్షేమ పథకాలను నీరుగారుస్తూ వస్తోంది. 2019 అధికారంలోకి వచ్చిన వెంటనే పథకంపై హడావుడి చేసిన ప్రభుత్వం 2020 ఆగస్టు 12 వరకూ ఆ పథకం ఊసే ఎత్తలేదు. అధికారం చేపట్టిన 14 నెలల వరకూ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనైనా ప్రారంభించలేదు. ఆ తర్వాత 2021 జూన్‌లో రెండో దఫా చేయూత నగదు అందించిన ప్రభుత్వం మరో 16 నెలల తర్వాత 2022 సెప్టెంబరు 23న మూడో దఫా చేయూత అందించింది. మూడో దఫా చేయూత అంది ఇప్పటికి 16 నెలలు కావస్తున్నా నాలుగో దఫా చేయూత విడుదల చేయలేదు. కిందటేడాది సెప్టెంబరు నుంచి చేయూత ఇదిగో.. అదిగో అంటున్న ప్రభుత్వం ఇప్పటి వరకూ పథకాన్ని ప్రారంభించలేదు. తొలుత అక్టోబరులో అని, ఆ తర్వాత జనవరిలో అని, అటు పిమ్మట ఫిబ్రవరి చివర్లో అని, ఆఖరికి అది కూడా వాయిదా వేశారు. దీంతో లబ్ధిదారులు ఈసురోమంటున్నారు.

● ప్రకటనల్లోనే.. క్యాలెండరు

ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండరు విడుదల చేస్తాం. ఆ ప్రకారం పథకాలను అమలు చేస్తాం అని బడాయి మాటలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో లబ్ధిదారులను అడుగడుగునా వంచించింది. ప్రతి ఏటా అమలు చేస్తానన్న పథకాలను వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ నెట్టుకొస్తోంది. ఐదేళ్ల పాలనలో ఒక్క సంక్షేమం కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఐదేళ్లలో వైఎస్సార్ చేయూత నాలుగు దఫాలకు మూడు దఫాలు, అమ్మఒడి ఐదేళ్లకు నాలుగు దఫాలు మాత్రమే అమలు జరిగింది. ఆసరా పథకం నాలుగో దఫా బటన్ నొక్కినా ఇప్పటి వరకూ లబ్ధిదారుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బు మాత్రం జమకాలేదు. జగనన్న విద్యాదీవెన మూడు, నాలుగు దఫాలుగా విద్యార్థులకు దక్కడం లేదు. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం పరిస్థితి అంతే. ప్రభుత్వం ఏనాడో ప్రకటించాల్సిన ఈబీసీ నేస్తం, విద్యాదీవెన పథకాలను కూడా ఫిబ్రవరికి వాయిదా వేసింది. ఎన్నికల కోడ్ వచ్చే లోపు అవి కూడా అమలవుతాయో లేదో అనుమానమే.



ఇసుక దందా



- రోజు నాలుగు ఎక్స్‌కవేటర్లతో ఇసుక అక్రమ తవ్వకాలు
- సుమారు 250 టిప్పర్లు... 200 ట్రాక్టర్ల రవాణా
- రూ.కోటి విలువ ఉంటుందని అంచనా
- చినగంజాం, కడవకుదురు మధ్య ఆర్‌ఓబీ సమీపంలో దందా
- చినగంజాం మండలస్థాయి అధికారపార్టీ నేత హల్‌చల్
- ఎన్జీటీ ఉత్తర్వులు బేఖాతర్
- ప్రైవేటు సైన్యం... ప్రత్యేక నిఘా
- అందరికీ కనిపిస్తున్నా.. సెబ్, మైనింగ్ అధికారులకు కనిపించని వైనం

చీరాల, ఫిబ్రవరి 26: పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలంలోని ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా రోజుకు సుమారు 250 టిప్పర్లు, 200 ట్రాక్టర్లు ఇసుక అక్రమంగా తరలుతోంది. రోజూ అక్రమంగా తరలే ఇసుక విలువ సుమారు రూ.కోటి ఉంటుందని అంచనా. అధికారపార్టీకి చెందిన మండలస్థాయి నేత ఈ దందాని కొనసాగిస్తున్నాడు. ఇతనికి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఓ మాజీమంత్రి, నియోజకవర్గ పార్టీ నేత అండదండలు ఉన్నాయని ప్రజలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలు, రవాణా ఎక్కడో మారుమూలన జరగటం లేదు. 216 జాతీయ రహదారిలోని కడవకుదురు ఆర్‌ఓబీ సమీపంలో చినగంజాం, కడవకుదురు మధ్య రైల్వేట్రాక్‌కు తూర్పున జరుగుతుంది. ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఉత్తర్వులను లెక్కచేయకుండా ఏకంగా నాలుగు ఎక్స్‌కవేటర్లతో ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ తవ్వకాలు సాగిస్తుండటం వారి బరితెగింపునకు పరాకాష్ఠ. అయితే ఇవేవీ సెబ్, మైనింగ్ అధికారులకు కనిపించక పోవటం విశేషం.

ఏ భూమి అయినా..

చినగంజాం మండలంలో అధికారికంగా ఇసుక రీచ్‌లు లేవు. అయితే ఆ మండల స్థాయి నేత కన్ను పడితే అది ప్రభుత్వ భూమి అయినా, పట్టా భూమి అయినా, అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు తెరతీస్తాడు. తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిలో కూడా తన పొక్లయినర్లతో ఇసుక అక్రమ తవ్వకాలు సాగించటం అతని తెంపరితనానికి నిదర్శనం. సదరు మండల నేత తన ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం అందించిందేకు అన్ని శాఖల్లో వేగులను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. అలా అందిన సమాచారంతో ఎక్కడికక్కడ దుకాణం సర్దుతారు. ఈ లోపు ఎవరన్నా అధికారులు వస్తే వారిని ఎదిరించేందుకు ప్రైవేటు సైన్యంగా కొంతమంది ఉంటారు. వారిని పెంచి పోషిస్తుంటారు.



పంట పొలాలపై దుమ్ము లేపుతూ ఇసుక రవాణా

ఫిర్యాదులు అందినపుడు...

పత్రికల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు సంబంధించి కథనాలు వచ్చినపుడు, లేదా ఎవరినుంచైనా రాతపూర్వకంగా ఫిర్యాదులు అందినపుడు మాత్రమే అధికారులు కంటితుడుపు చర్యలతో మమ అనిపిస్తున్నారు. దీంతో ఆ అక్రమార్కుని సహజవనరుల దోపిడీకి అడ్డు, అదుపూ లేకుండా పోతుంది. గతంలో జనసేనపార్టీ పరంగా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై ఆందోళనకు చేపట్టిన చర్యలను పోలీసులు నీరుకార్చారు. అప్పట్లో ఒకటి రెండురోజులు అక్రమ ఇసుక తవ్వకాలను నిలువరించారు. పట్టుబడ్డ టిప్పర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తరువాత షరా మామూలే. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు వినియోగించే పొక్లయినర్లు, టిప్పర్లు, ట్రాక్టర్లు పట్టుబడ్డప్పుడు ప్రభుత్వ శాఖల పరంగా చేపడతున్న చర్యలు కంటి తుడుపుగా ఉంటున్నాయి. అదేవిధంగా ఆయా వాహనాలపై విధించే అపరాధ రుసుము కూడా తక్కువగా ఉంటుంది.

రోడ్లు పాడయ్యాయి..



ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా పుణ్యమా అని మా రోడ్లు పాడయ్యాయి. పొలానికి వెళ్లే దారంతా గోతులు పడింది. కడవకుదురు రైల్వేగేటు నుంచి 216 జాతీయ రహదారికి వెళ్లే దారి అడుక్కో గుంతగా తయారైంది. భారీ టిప్పర్లు తిరగటంతో రోడ్డంతా దుమ్ము రేగుతోంది. ఆ దువ్వ చేలల్లో మేతను చుట్టుముడుతుంది. గేదెలు ఆ మేతను ఇష్టంగా తినలేకపోతున్నాయి. ఎవరికి చెప్పినా ప్రయోజనం లేదు. మా ఖర్మని సరిపెట్టుకోవాల్సి వస్తుంది. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

- పి.బ్రహ్మయ్య, కడవకుడుదురు, చినగంజాం మండలం

రైల్వేస్టేషన్లు.. జాతికి అంకితం

- కొన్ని పనులకు శంకుస్థాపన
- వీడియో లింకు ద్వారా ప్రారంభించిన ప్రధాని మోదీ
- గుంటూరులో హాజరైన బీజేపీ నేత సత్యకుమార్ డీఆర్ఎం ఎం. రామకృష్ణ



గుంటూరు రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ నేత సత్యకుమార్

గుంటూరు, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): పేదలకు విమానాశ్రయాల స్థాయి సదుపాయాలు కల్పించడమే అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ ముఖ్య ఉద్దేశమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన వీడియో లింకు ద్వారా ఏబీఎస్ఎస్ కింద అభివృద్ధి చేసిన రైల్వేస్టేషన్లను జాతికి అంకితం చేశారు. అలానే మరికొన్ని రైల్వేస్టేషన్ల ఆధునికీకరణకు శంకుస్థాపన చేశారు. కొత్తగా నిర్మించిన ఆర్‌యూబీలను ప్రారంభించారు. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ప్రధానమైన గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, బీజేపీ రాష్ట్ర నాయకుడు సత్యకుమార్, గుంటూరు డీఆర్ఎం ఎం.రామకృష్ణ, ఇతర అధికారులు, జెడ్‌ఆర్‌యూసీసీ, డీఆర్‌యూసీసీ సభ్యులు హాజరయ్యారు. ఏబీఎస్ఎస్ కింద రూ.17.13 కోట్ల వ్యయంతో బాపట్ల, రూ. 15.80 కోట్లతో గుంటూరు, రూ.40.67 కోట్ల తో మంగళగిరి, రూ.11.30 కోట్లతో నరసరావుపేట, రూ.11.30 కోట్లతో సత్తెనపల్లి రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పను లన్నీ పూర్తి అయితే ఉత్తమ శ్రేణితో కూడిన అనుభూతి ప్రయాణీకులకు కలుగుతుందని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ అన్నారు. అదేవిధంగా ఎన్ఎస్‌జీ-5 కేటగిరీకి చెందిన పలు స్టేషన్ల అభివృద్ధి పనులను, అలానే ఆర్‌యూబీలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలను గుంటూరు డివిజన్‌లో సోమవారం పండగ వాతావరణంలో నిర్వహించారు. స్థానిక పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వికసిత్ రైల్వేస్టేషన్ల కాన్సెప్ట్‌తో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధు లను కూడా పాల్గొనేలా చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏడీఆర్ఎంలు ఆర్.శ్రీనివాస్, కె.సైమన్, సీని యర్ డీఈఎన్ కోఆర్డినేషన్ జేవీ అనూష పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియపై అవగాహన ఉండాలి

కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల, ఫిబ్రవరి 26: రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో సోమవారం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, వీఎస్‌టీ, వీవీటీ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుగానే అవగాహన చేసుకుని సమర్థవంతంగా పోలింగ్‌విధులు నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎన్నికల విధుల మాస్టర్ ట్రైనర్స్, కలెక్టరేట్ తహసీల్దార్ సీతారామయ్య, జిల్లా ఆడిట్ అధికారి హరికృష్ణ, సీఐ మురళీకృష్ణ, బాపట్ల తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌లచే శిక్షణ ఇప్పించారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ వకుల్ జిందాల్, అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవో గంధం రవీందర్, రేపల్లె ఆర్డీవో షారోను, మున్సిపల్ కమిషనర్‌లు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌లు, మండలప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్ తదితరులు

నేను చేసిన సేవలను గుర్తించి ఓటెయ్యండి

బాపట్ల టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

బాపట్లరూరల్, ఫిబ్రవరి 26: నేను చేసిన సేవా కార్యక్రమాలు చూసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తనను గెలపించాలని బాపట్ల టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సోమవారం పడమర బాపట్ల పంచాయతీ వైఎస్సార్‌నగర్‌లో మీమాట - నా బాట, టీడీపీ - జనసేన జనబాట కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీర, చేతిసంచి, కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు అందజేయటం జరుగుతుందన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి 1500 రూపాయలు అందజేయటం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సుప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల టీడీపీ మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, టీడీపీ,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలకు చీర, కరపత్రాలను అందజేస్తున్న వేగేశన

నేటి నుంచి డ్వామా ఉద్యోగుల సమ్మె

సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా

నోటీసులు పీడీకి అందజేత



డ్వామా పీడీకి సమ్మె నోటీసు ఇస్తున్న ఉద్యోగులు

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 26 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం నుంచి సమ్మెబాట పడుతున్నారు. సమస్యలను పరిష్కరించాలని అనేకసార్లు ఉన్నతాధికారులను కలిసినా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. దీంతో మూడు ప్రధాన సమస్యలపై రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చేపట్టనున్నారు. సుమారు నాలుగు వేలమంది ఉద్యోగులు సమ్మెకు దిగుతుండటంతో కార్యకలాపాలన్నీ స్తంభించనున్నాయి. ప్రధానంగా డ్వామాలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గ్రేడ్ ఫిక్సేషన్ చేయాలని, ఉద్యోగులకు 23శాతం పీఆర్సీ అమలుచేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎస్‌టీఈలో చేర్చాలనే ప్రధాన డిమాండ్లతో చేపడుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని డ్వామా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కవిత, సురేష్‌లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. కాగా డ్వామా పీడీ శీనారెడ్డికి యూనియన్ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారు. మంగళవారం నుంచి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్తున్నట్లు యూనియన్ నాయకులు ఈ సందర్భంగా పిడికి వివరించారు.

పొగాకు బేళ్ల నిల్వకు అనుమతి తప్పనిసరి

కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులకు బోర్డు సెక్రటరీ వేణుగోపాల్ సూచన



కోల్డ్ స్టోరేజీల ప్రతినిధులతో సమీక్షిస్తున్న వేణుగోపాల్

ఒంగోలు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కోల్డ్‌స్టోరేజీల్లో పొగాకు బేళ్లు నిల్వ చేసేందుకు బోర్డు అధికారుల నుంచి అనుమతి పొందాలని బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ స్పష్టం చేశారు. రైతులు, బోర్డు సిబ్బంది నుంచి ట్రాన్సిట్ రవాణా పత్రాలు పొందాలని, అలాగే కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు కూడా అలాంటి పత్రాలు తెచ్చిన రైతుల బేళ్లను మాత్రమే అనుమతించాలన్నారు. కోల్డ్‌స్టోరేజీల్లో పొగాకు బేళ్లు అధికంగా నిల్వ చేస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి అంశాలపై సోమవారం స్థానిక ఆర్ఎం కార్యాలయంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కోల్డ్‌స్టోరేజీల నిర్వాహకులతో సెక్రటరి వేణుగోపాల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పొగాకు పంట సాగు, ఉత్పత్తి అమ్మకాలు తదితర అన్ని అంశాలు బోర్డు పర్యవేక్షణలో ఉంటాయన్నారు. అందువల్ల ఖచ్చితంగా ట్రాన్సిట్ పత్రాలు పొందాలన్నారు. అలా కాకుండా ఎవరైనా అనధికారికంగా బేళ్లను నిల్వ చేసేందుకు తెస్తే తక్షణం విజిలెన్స్ అధికారులకు తెలియజేయాలని కోల్డ్‌స్టోరేజీ యజమానులకు చెప్పారు. బేళ్లను స్టోరేజిల నుంచి వేలం కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు కూడా సంబంధిత బోర్డు సిబ్బంది నుంచి ట్రాన్సిట్ పత్రాలు తెచ్చిన రైతుల బేళ్లను డెలివరీ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎస్‌బీఎస్ ప్రాంతీయ మేనేజర్ ఎం. లక్ష్మణరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ ప్రారంభం

వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని మోదీ

నాగులుప్పలపాడు(ఒంగోలు రూరల్), ఫిబ్రవరి 26 : మండలంలోని ఉప్పుగుండూరు రైల్వేస్టేషన్‌కు ఉత్తరంగా గల ఆర్‌యూబీ 225 రైల్వే అండర్ పాస్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ అండర్‌పాస్ సముద్ర తీరప్రాంత గ్రామాలు రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీఎం రైల్వే అభివృద్ధి, ప్రజలకు సేవలు అనువిధానంపై ప్రసంగించగా స్థానికులు వీక్షించారు. ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏడీఈ కె.శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ కె.సురేంద్ర,కమర్షియల్ సూపర్‌వైజర్ జి.సత్యనారాయణ, సీనియర్ సెక్షన్‌ఇంజనీర్ వి.ముని, రైల్వే స్టేషన్‌మాస్టర్ శ్రీనివాసరావు, నీలాయపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు, పొగాకు బోర్డు సభ్యులు పొదా వరప్రసాదు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి

సిబ్బందికి ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచన



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

కనిగిరి, ఫిబ్రవరి 26 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి ఆయన సందర్శించారు. తొలుత రికార్డులను పరిశీలించిన ఎస్పీ డివిజన్ స్థాయి సీఐ, ఎస్ఐలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితిలు, నేర నియంత్రణ, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల విధులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి, త్వరతిగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగించే వారిపై నిఘా పెట్టి వారికి హెచ్చరికలు చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. స్టేషన్‌లలో ఎక్కువగా ఏఏ కేసులు నమోదు అవుతున్నాయో విచారించారు. పెండింగ్ కేసుల్లోని పీవోసీఎస్‌వో వంటి గ్రేవ్ కేసులతో దర్యాప్తు వేగవంతం చేసి సాక్ష్యాధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. పెట్రోలింగ్, బీట్‌లు ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న ఈ తరుణంలో సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సిబ్బంది, అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. అనంతరం కార్యాలయం ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ రామరాజు, సీఐలు వెంకటేశ్వరరావు, రామానాయక్, కొండపి సీఐ పాండురంగారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి రిమాండ్

పామూరు, ఫిబ్రవరి 26 : మం డలంలోని పోతవరం గ్రామంలో వృద్ధురాలిపై లైంగికదాడికి పాల్పడి న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ ఎం.రామానాయక్ తెలిపారు. నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ వి ధించగా దర్శి సబ్ జైలుకు పంపించినట్లు తెలిపారు.

వామ్మో ట్రిపుల్‌ఐటీ!

- కనీస వసతులు కరువు
- బాత్‌రూంల పరిస్థితి అధ్వానం
- దోమల బెడదతో ఇక్కట్లు
- 70మందిని కరిచిన ఎలుకలు
- పారిశుధ్యం అసలే లేదు
- పట్టించుకోని పాలకులు
- విసిగిపోయి రోడ్డెక్కిన విద్యార్థులు
- సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా
- వారికి సంఘీభావం తెలిపిన దామచర్ల

ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ ఐటీలో సమస్యలు తిష్టవేశాయి. విద్యార్థులను వణికిస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం పుణ్యమా అని అద్దె కళాశాలలో నడుస్తున్న ఒంగోలు ట్రిపుల్ ఐటీలో కనీస వసతులు లేవు. ముఖ్యంగా నగరంలోని దక్షిణ బైపాస్‌లో రావ్ అండ్ నాయుడు క్యాంపస్ పరిస్థితి దారుణంగా తయారైంది. పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఎలుకలు, దోమలతో సహవాసం చేయాల్సిన దుస్థితి. ఎలుకలు కరుస్తున్నా పట్టించుకునే వారే లేరు. ఇక విద్యార్థులకు సరిపడా బాత్‌రూం లేవు. నీటి వసతి అంతంతమాత్రమే. కాగా క్యాంపస్‌లో తమకు భద్రత లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. అధికారులు ఎంతకీ స్పందించకపోవడంతో విసుగుచెందిన విద్యార్థులు సోమవారం ఏకంగా రోడ్డెక్కారు.



ధర్నా చేస్తున్న విద్యార్థినులు

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 26 : ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వసతుల లేమితో అల్లాడుతున్నారు. ఒంగోలుతోపాటు మంజూరైన శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి సొంత భవనాలను సమకూర్చారు. ఒంగోలులో మాత్రం అద్దె భవనాల్లోనే ఎటువంటి సౌకర్యాలు లేకుండా నెట్టుకొస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటైన నాలుగు ట్రిపుల్ ఐటీలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ పరిస్థితే చాలా దారుణంగా తయారైంది. ఇప్పటివరకు అసలు జిల్లాలో ఎక్కడ ఏర్పాటు చేస్తామనే దానిపైనే పాలకులకు స్పష్టత లేని పరిస్థితి. ఏళ్లుగా అద్దె భవనాల్లోనే నడిపిస్తున్నారు. ఇక ప్రధానంగా నగరంలోని దక్షిణ బైపాస్‌లో ఉన్న రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లోని ట్రిపుల్ ఐటీ విభాగంలో కనీస వసతులు కరువై విద్యార్థులు అల్లాడిపోతున్నారు. కళాశాలలో నాలుగు హాస్టల్ బ్లాక్‌లు ఉండగా బ్లాక్‌కు 250మంది ఉంటున్నారు. ఒక్కొక్క రూముకు 25మంది విద్యార్థులు ఉన్నారు. కాగా బ్లాక్ మొత్తనికి కలిపి పది మాత్రమే బాతురూంలు ఏర్పాటు చేశారు. అందులో ఐదు ఎప్పుడూ మరమ్మతులలోనే ఉంటున్నాయి. మిగిలిన ఐదింటితోనే 250మంది సర్దుకోవాల్సి వస్తోంది. బాత్‌రూంలో తక్కువగా ఉండటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్య ఉంది.



ట్యాప్‌ల వద్ద ఇలా...

బాబోయ్ ఎలుకలు, దోమలు

అలాగే హాస్టల్ గదులలో ఎలుకలు స్వైరవిహారం చేస్తున్నాయి. వాటి బెడదతో విద్యార్థులు వణికిపోతున్నారు. ఇప్పటికి సుమారు 70మందిని ఎలుకలు కరిచినట్లుగా విద్యార్థులు చెబుతున్నారు. అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదు. హాస్టల్ భవనంలో కనీస వసతులు లేవు. కేవలం తరగతి గదులనే వారికి హాస్టల్ గదులుగా కేటాయించారు. వారికి అవసమైన ర్యాక్(అలమారా)లు లేవు. రోజూ తమ సామన్లను పగలంతా మంచాలపై ఉంచాల్సిన పరిస్థితి. రాత్రికి రాగానే వాటిని తీసి మంచం కింద ఉంచి పడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. విద్యుత్ స్విచ్‌బోర్డులు పగిలిపోవడంతో ఏ స్విచ్ వేస్తే ఎక్కడ విద్యుత్ షాక్ తగులుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కళాశాల ప్రాంగణంలో మురుగు, చెత్తచెదారం పేరుకుపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమకాటు వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. బాత్‌రూముల నుంచి కూడా మురుగునీరు వస్తుండటంతో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. విద్యార్థుల హాస్టల్ గదుల కిటికీలకు ఏర్పాటు చేసిన మెష్‌లు కూడా చిరిగిపోయాయి. దీంతో రాత్రుళ్లు దోమలు దెబ్బకు పిల్లలు నిద్రపోలేకపోతున్నారు. తాగునీటి వనరు దగ్గర కూడా చెత్తచెదారం పేరుకొని అపరిశుభ్రంగా ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.

రోడ్డెక్కిన విద్యార్థులు

ఇన్నేళ్లుగా ఓర్చుకున్న విద్యార్థుల సహనం నశించి సమస్యలు పరిష్కారం కోసం రోడ్డెక్కారు. సమస్యలతో విసిగిపోయిన విద్యార్థులు మూకుమ్మడిగా తరగతులను బహిష్కరించి క్యాంపస్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేశారు. సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్థులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ను అధికారులు గాలిలో పెట్టారు. సమస్యలతో సహజీవనం చేస్తున్న విద్యార్థులు సమస్యల పరిష్కారానికి తెగించి ఆందోళనకు దిగారు. అధికారులకు తమ సమస్యలను పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక రోడ్డెక్కాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు దోమకాటు వల్ల ఏర్పడిన దద్దుర్లను చూపించి తమ దుస్థితిని తెలియజేశారు. తమ వ్యక్తిగత భద్రతకు ఆటంకంగా ఉందని విద్యార్థులు వాపోయారు.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ట్రిపుల్ ఐటీ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు చేస్తున్న ధర్నాకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మద్దతు తెలిపారు. కలెక్టర్ క్యాంపస్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. క్యాంపస్‌కు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కనీస వసతులు లేవు

-మణి, విద్యార్థి

కళాశాలలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. బాత్‌రూములు బాగా లేవు. నీటి వసతి సరిగా లేదు. దోమల బెడదతో నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నాం. ఎలుకలు తిరుగుతున్నాయి. సామాన్లను ఎక్కడ పెట్టాలో తెలియక ఇబ్బందిపడుతున్నాం. అధికారులు పట్టించుకోవాలి.

అమ్మాయిల పరిస్థితి మరింత దారుణం

- వాత్సల్య, విద్యార్థిని

కళాశాలలో అమ్మాయిల పరిస్థితి మరి దారుణంగా ఉంది. తమ వ్యక్తిగత గోప్యతకు ఇబ్బందికరంగా ఉంది. బాత్‌రూముల తలుపులు, కిటికీలు పగిలిపోయి ఉన్నాయి. దోమల దెబ్బకు తట్టుకోలేక పోతున్నాం. అందరికీ దద్దుర్లు వచ్చాయి. నిద్ర కూడా కరువైంది.



బాత్రూం వద్ద అపరిశుభ్రత ఇలా...

పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దామచర్ల

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వెంటనే అక్కడకు చేరుకున్నారు. దీంతో విద్యార్థులు ఆయన ఎదుట తమ గోడును వెళ్లబోసుకున్నారు. కళాశాలలో కనీస సౌకర్యాలు లేక నరకం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జనార్దన్‌ను తమ గదులకు తీసుకెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులను చూపించారు. అన్ని ట్రిపుల్ ఐటీల్లో మాదిరిగానే తమ వద్ద ఫీజులు వసూలు చేస్తూ తమకు కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గదులలోని దయనీయ పరిస్థితిని చేసి ఆయన చలించిపోయారు. వెంటనే కలెక్టర్ దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్తానని తెలిపారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తానని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ట్రిపుల్‌ఐటీ అధికారులతో మాట్లాడి ఆందోళనను విరమించారు.



వసతులను పరిశీలిస్తున్న జనార్దన్

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నేతలు జనార్దన్, బాలాజీ, ఎరిక్షన్‌బాబు తదితరులు

రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా పనిచేయాలి

టీడీపీ 'జయహో బీసీ'లో దామచర్ల, నూకసాని పిలుపు

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 26 : 'బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే పార్టీ ఆవిర్భవించింది. రాబోయే ఎన్నికల్లో బీసీలను మోసం చేసిన వైసీపీ ఓటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి' అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో జయహో బీసీ కార్యక్రమం సోమవారం నగరంలోని బృందావనం ఫంక్షన్ హాలులో నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నందికం బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దామచర్ల మాట్లాడుతూ నాడు ఎన్టీరామారావు బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అన్ని రంగాల్లోనూ బీసీలకు ప్రాధన్యత ఇవ్వడంతోపాటు, చట్టసభల్లోనూ వారిని కూర్చునేలా చేశారన్నారు. టీడీపీతోనే బీసీలకు సంక్షేమం సాధ్యపడిందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను విడగొట్టి 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, వాటికి ఒక్క పైసా ఇవ్వకుండా మోసం చేశారన్నారు. సబ్‌ప్లాన్ నిధులు తొలగించడమే కాకుండా బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యే రుణాలను తొలగించిన సైకో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ తొలగించిన బీసీ పథకాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. బీసీలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి తగిన గుర్తింపు, గౌరవం ఇచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. సైకో వైసీపీని శాశ్వతంగా ఓడించడానికి పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాని దామచర్ల పిలుపునిచ్చారు. నూకసాని మాట్లాడుతూ గతేడాదిలో జరిగిన మినీ మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన విధంగా బీసీలకు చట్టబద్ధత కల్పిస్తారని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 37మంది బీసీలపై దాడులు చేసి పొట్టన పెట్టుకుందన్నారు. వైపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో బీసీ విద్యార్థులకు రీయింబర్సుమెంట్, విదేశీ విద్య, కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాలు అందించామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ తొలగించిన దుర్మార్గపు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అంతకముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, వైవీ.సుబ్బారావు, కొఠారి శ్రీనివాసరావు, ఇ.సుబ్రమణ్యం, పి.చినవెంకటేశ్వర్లు, టి.అనంతమ్మ, టి. రమాదేవి పాల్గొన్నారు.


రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

వామపక్షాల ధర్నా

కనిగిరి, ఫిబ్రవరి 26 : రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం కనిగిరిలో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వామపక్ష నాయకులు మాట్లాడుతూ రైతుల తమ సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన చేస్తుంటే, సమస్యలను పరిష్కరించకపోగా రైతులపై కాల్పులు జరపడం కేంద్ర ప్రభుత్వ నిరకుంశ వైఖరికి నిదర్శనమన్నారు. రైతులు నష్టపోయే విధంగా బీజేపీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రమాదకరమన్నారు. దీనిని ఏవత్ దేశమంతా వ్యతిరేకించాలన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతు అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలే కానీ అధోగతి చేసేందుకు ప్రభుత్వాలు పూనుకోవడం దుర్మార్గమన్నారు. డబ్ల్యూటీవో పరిధి నుంచి వ్యవసాయరంగాన్ని మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు యాసిన్, పీసీకేశవరావు, గుజ్జుల బా లిరెడ్డి, జీపీ రామారావు, ఖాసింవలి, పవన్ కల్యాణ్, అంజి రాము, పిచ్చయ్య, ఏడుకొండలు, నరేంద్ర సీహెచ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

వలసల నివారణకు కృషి చేస్తా

- బెంగళూరులో కనిగిరి ప్రాంత ప్రజల ఆత్మీయ సమావేశంలో టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి



బెంగళూరులో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 26 : వచ్చే ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వలసల నివారించి తీరుతానని కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బెంగళూరులో కనిగిరి ప్రాంత ప్రజలు, వ్యాపారుల, పారిశ్రామికవేత్తలతో సోమవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కనిగిరిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాలుగా అనువుగా ఉందన్నారు. కనిగిరి ప్రాంతంలో ఫార్మాహబ్‌ను ఏర్పాటు చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కనిగిరిలో నిమ్జ్ ఏర్పాటైతే ఎంతో మందికి ఉపాధి లభించడంతో పాటు ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. నిమ్జ్, ఫార్మా వస్తే ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఒక్క చాన్స్ అంటూ వచ్చిన జగన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలను నిండా ముంచారన్నారు. రాష్ట్రంలో ఒక్క కంపెనీని కూడా ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగులు ఎక్కువై వసలు పెరిగిపోయాయని ఉగ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరోసారి పొరపాటు జరగకుండా పాలనాదక్షత ఉన్న చంద్రబాబును సీఎంగా ఎన్నుకోవాలని ఉగ్ర విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేది మీ ఓటేనని చెప్పారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు సాధించాలనే తపన, సంకల్పం ఉండాలన్నారు. అప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. తనపై నమ్మకంతోనే చంద్రబాబు తొలిజాబితాలో టికెట్‌ను కేటాయించారన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ముచేయ కుండా మీరంతా తనను ఆశీర్వదించి పంపాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న కనిగిరి ప్రజలంతా తనకు అండగా ఉండాలని విన్న వించారు. తనను గెలిపిస్తే వలసల నివారణకు తొలిప్రాధాన్య తను ఇస్తానన్నారు. తొలుత కనిగిరి ప్రాంతానికి చెందిన బెంగళూరు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు డాక్టర్ ఉగ్రకు అపూర్వ స్వాగతం పలికారు. డాక్టర్ ఉగ్రను సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో తామందరం మీ వెంట ఉండి గెలిపించుకుంటామని హామీనిస్తూ అఖండమెజార్టీతో గెలిపించి టీడీపీ జెండాను ఎగురవేద్దామని ప్రతిజ్ఞ చేశారు. బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షుడు వెంకటేశ్వర్లుయాదవ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బూత్ లెవెల్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఈఆర్‌వో వెంకటేశ్వర్లు

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

పర్చూరు, ఫిబ్రవరి 26: బూత్‌స్థాయి అధికారులు ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి కె.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక రాజ్యలక్ష్మి కల్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి బూత్ లెవెల్ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు ఫాం 6,7,8 క్లయింలపై విచారణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించటమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. నూతన ఓటరుగా 18 నుంచి 20 సంవత్సరాల మధ్యలో వయస్సు కలిగిన వారికి ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. ఆపైబడిన వయస్సువారి దరఖాస్తులను నిశితంగా పరిశీలన చేయాలన్నారు. నూతన దరఖాస్తులపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆధారాలన్నీ సేకరించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో వసతులు ఉన్నాయో, లేవో గుర్తించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు సీహెచ్ సుబ్బయ్య ప్రమీల, ఆరు మండలాల బూత్‌లెవెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 26: జిల్లా ఉపాధి కార్యాలయం, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మంగళవారం 9 గంటల నుంచి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి ఎస్.విష్ణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 25కు పైగా కంపెనీలతో 2500 మందికి పైగా ఉపాధి కల్పించేందుకు ఈమెగా జాబ్ మేళా ఏర్పాటుచేసినట్టు పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

పర్చూరు, ఫిబ్రవరి 26: మార్టూరు మండలం ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో మార్చి 2న జరిగే వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యాపారులకు అండగా టీడీపీ నిలుస్తుందన్నారు. అనంతరం వాణిజ్య విభాగం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు మామిడిపాక హరిప్రసాద్, శ్రీరాం వెంకటసుబ్బారావు, కొల్లా శ్రీనివాసరావు(డాబా), పఠాన్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో ఎక్స్‌ప్రెస్ రెళ్లను ఆపాలి



రైల్వే ఏడీఆర్ఎం శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేస్తున్న చినగంజాం రైల్వేబోర్డు మెంబర్లు

చినగంజాం, ఫిబ్రవరి 26: ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని చినగంజాం రైల్వే బోర్డు మెంబర్లు షేక్ జిలానీ, కోలా సుబ్బారావు, కె.పద్మావతి, ఎం.అంకమ్మరాజ కోరారు. చినగంజాం రైల్వే స్టేషన్లో రిజర్వేషన్ కౌంటర్ కొనసాగించాలని, 17643-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 17488-17487తిరుమల ఎక్స్‌ప్రెస్‌లకు గతంలో ఉన్న స్టాపులను పునరుద్ధరించాలని కోరారు. చినగంజాం రైల్వేస్టేషన్ చుట్టుపక్కల మండలాలకు సంబంధించి సుమారు లక్షా యాభై వేల మంది ప్రజలకు కేంద్ర స్థానమని చెప్పారు. ఈ రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ లేకపోవడంతో 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న చీరాల, 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలు రైల్వే స్టేషన్లకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో ప్రజలు ఎంతో వ్యయప్రయాసలు పడి ప్రయాణం చేయవలసి వస్తుందని చెప్పారు. 12711-12712 నెంబరు గల పినాకిని ఎక్స్‌ప్రెస్, 12709-12710, 12733-12734 నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌లను ఆపాలని కోరుతూ రైల్వే ఏడీఆర్ఎం శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. ఉప్పుగుండూరు రైల్వే స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన అండర్‌పాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం వర్చువల్ ద్వారా ప్రారంభించే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు చినగంజాం రైల్వే బోర్డు మెంబర్లు వినతిపత్రం అందజేశారు.

ఆదర్శ రైతుకు సేవా నంది అవార్డు



అవార్డు అందుకుంటున్న పోతిని వెంకటరావు

పోతినవారిపాలెం(పర్చూరు), ఫిబ్రవరి 26: ఆధునిక పద్ధతిలో వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధిస్తూ రైతులకు ఆదర్శంగా నిలిచిన కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామ రైతు పోతిని వెంకటరావుకు సేవా నంది నేషనల్ అవార్డు దక్కింది. అఖిల భారత సహకార సంస్థ నేతృత్వంలో అవార్డు ఎంపిక కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయంలో అభ్యుదయ రైతుగా ఇన్నోవేషన్ ఫార్మింగ్ చేసినందుకు గాను అవార్డు ప్రకటించారు. ఈ అవార్డుకు తెలుగు రాష్ట్రాల నుంచి 14 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, పోతిని వెంకటరావు ప్రథమ స్థానంలో నిలిచారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అఖిలభారత సహకార సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా వెంకటరావును పలువురు అభినందించారు.

వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడిగా 'కన్నెగంటి'



కన్నెగంటి శ్రీనివాసరావు

మార్టూరు , ఫిబ్రవరి 26: తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం మార్టూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కన్నెగంటి శ్రీనివాసరావు, అర్వపల్లి కౌశిక్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించినట్లు ఆపార్టీ మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మార్టూరుకు చెందిన చెరుకూరి అంజిబాబు, గుడిపాటి సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అర్వ శ్రీనివాసరావు(వలపర్ల), తిరువీదుల మస్తాన్‌రావు(కోలలపూడి), అర్వపల్లి సురేంద్ర(మార్టూరు), కార్యదర్శిగా మారం సాయికుమార్(మార్టూరు), గట్టా మానదీరావు, అర్వపల్లి మల్లికార్జునరావు నియమితులైనట్టు తెలిపారు.

సభ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

మేదరమెట్ల , ఫిబ్రవరి 26: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం సభ ఏర్పాట్లను ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. సోమవారం పి.గుడిపాడు వద్ద సభ జరిగే ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. సభ నిర్వహించడానికి అనువైన సభాస్థలి, వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాల గురించి అధికారులతో చర్చించారు. గుంటూరు వైపు, ఒంగోలు వైపు, హైదరబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట చీరాల డీఎస్పీ ఎస్.ప్రసాద్‌రావు, సీఐలు మల్లికార్జునరావు, ఏ.శివరామకృష్ణారెడ్డి, కృష్ణయ్య, కె.నరసింహారావు, పి.సీతారామయ్య, సత్యనారాయణ, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మేదరమెట్ల ఎస్ఐ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో నూతనోత్సాహం

- అత్యధిక గ్రామాల నుంచి స్వచ్ఛందంగా
- గొట్టిపాటిని కలుస్తున్న కార్యకర్తలు, ఓటర్లు



ఎమ్మెల్యే రవికుమార్‌కు సంఘీభావం తెలుపుతున్న అద్దంకి పట్టణంలోని 13వ వార్డు నేతలు(ఫైల్)

అద్దంకి, ఫిబ్రవరి 26: టీడీపీ క్యాడర్ ఫుల్ జోష్‌లో ఉంది. తొలి జాబితాలోనే అద్దంకి టీడీపీ అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్‌ను ప్రకటించటంతో పాటు అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్ర స్థాయిలో కీలక అంశాలను చర్చించే సమయంలో కూడా గొట్టిపాటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనికితోడు గత మూడు, నాలుగు నెలల ముందు నుంచే గొట్టిపాటి ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలలో మమేకమై ప్రత్యర్థులకు అందనంత ముందులో ఉన్నారు. నియోజకవర్గంలో అత్యధిక గ్రామాలు కవర్ అయ్యే విధంగా సైకిల్ యాత్రలు నిర్వహించారు. సైకిల్ యాత్రలో కవర్ కాని గ్రామాలలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఏర్పాటుచేసి పాల్గొన్నారు.

ఇక ఎన్నికలు సమీపించటంతో తొలి విడతలో అన్ని మండలాల నేతలతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాలవారీ సమీక్షలు ప్రారంభించారు. ఒక్కో గ్రామం నుంచి 50 నుంచి వంద మందికి తగ్గకుండా సమీక్షకు హాజరయ్యేలా చేస్తున్నారు. వీటిన్నింటికి మించి ఆయా గ్రామాలలో తటస్థులు, టీడీపీ వైపు వచ్చే శ్రేణులను కూడా పిలిపించి అందరి సమక్షంలోనే సమీక్ష నిర్వహిస్తున్నారు.

బల్లికురవ, సంతమాగులూరు మండలాలలో గత 20 సంవత్సరాల నుంచి పరిచయాలు ఉండటం, మిగిలిన అద్దంకి, పంగులూరు, కొరిశపాడు మండలాలలో కూడా గత మూడు ఎన్నికలలో సంబంధాలు ఉండటం గొట్టిపాటికి కలిసి వచ్చే అంశంగా మారింది. నియోజకవర్గంలో సుమారు 80శాతం ఓటర్లు ఏదో ఒక సందర్భంలో రవికుమార్‌కు ఓటు వేసి ఉండటం, అత్యధిక శాతం ఓటర్లకు నేరుగా వ్యక్తిగత పరిచయం ఉండటం కలిసి వచ్చేఅంశంగా మారింది.

ఈనేపథ్యంలోనే నేతలతో పనిలేకుండా ఎక్కువ మంది ఓటర్లు గొట్టిపాటిని కలిసి సంఘీభావం తెలుపుతున్నారు. పలువురు నేతలు సైతం అధికారపార్టీలో ఉన్నా మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా వెళ్లి కలిస్తున్నారు. కొంతమంది అధికారపార్టీ నేతలు రవికుమార్‌కు సంఘీభావం తెలిపిన తరువాత అధికారపార్టీ నేతల నుంచి వస్తున్న ఒత్తిడి తో కొద్దిమంది వెనుకడుగు వేస్తున్నప్పటికీ వాళ్ళతో వెళ్లిన అత్యధిక శాతం క్యాడర్ మాత్రం గొట్టిపాటితోనే నడుస్తున్నారు. గత ఎన్నికలలో ఫ్యాన్ గాలి బాగా వీచినప్పటికి 13 వేలకు పైగా మెజారిటీతో గొట్టిపాటి గెలుపొందగా, ప్రస్తుతం మారిన పరిస్థితుల నేపథ్యంలో భారీ మెజార్టీ సాధించే దిశ గా టీడీపీ క్యాడర్, నేతలు అడుగులు వేస్తున్నారు. దీంతో అద్దంకి నియోజకవర్గ టీడీపీ క్యాడర్‌లో నూతనోత్సాహం వచ్చింది.

అసమర్థ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు మహిళలు సిద్ధం

అద్దంకి, ఫిబ్రవరి 26: రాష్ట్రంలో అసమర్థ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టి పాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం ఓప్రకటన విడుదలచేశారు. మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చారన్నారు. మద్యపాన నిషేధం పేరుతో మహిళల్ని దారుణంగా వంచించటమే కాక తన ఖజానాన్ని నింపుకోవటానికి ఏకంగా రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అమ్మకానికి గేట్లు ఎత్తారన్నారు.

భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం కూడా మద్యపాన నిషేధం అమలు చేయటానికి వీల్లేకుండా 15 ఏళ్ళపాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని జగన్ అప్పుల కోసం తాకట్టు పెట్టారన్నారు. జగన్‌రెడ్డి అమ్ముతున్న నాసిరకం మద్యం తాగి దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆస్పత్రి పాలయ్యారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 4 లక్షల బెల్ట్‌షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారని ఎమ్మెల్యే రవికుమార్ ధ్వజమెత్తారు. మూడు రాజధానులు చేస్తా నన్న జగన్‌రెడ్డి మూడు ప్రాంతాలలో మూడు ప్రధాన నగరాలను గంజాయి హబ్‌లుగా మార్చారని పేర్కొన్నారు.

'భవనాసి' రైతులకు సాగునీటి కష్టాలు

- చెరువులో పూర్తిస్థాయిలోలేని నీరు
- లోలెవల్ కాలువ నుంచి హైలెవల్‌కు పంపింగ్
- తప్పని అదనపు భారం



భవనాసి లోలెవల్ కాలువ నుంచి హైలెవల్ కాలువకు ట్రాక్టర్‌ల పంప్‌సెట్‌ల ద్వారా పంపింగ్ చేస్తున్న నీరు

అద్దంకి, ఫిబ్రవరి 26: భవనాసి ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు తప్పటం లేదు. భవనాసి చెరువు పరిధిలోని ఆయకట్టులో సుమారు వెయ్యి ఎకరాలు ఉంది. పాత తూము, లోలెవల్, హైలెవల్ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి విడుదల జరుగుతుంది. సాధారణంగా సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల జరిగితే భవనాసి చెరువు నిండా నీరు ఉంటాయి. అయితే, ఈ ఏడాది సాగర్ ఆయకట్టులో సాగుకు నీటి విడుదల జరగలేదు. దీంతో భవనాసి చెరువులో నీరు కూడా రోజురోజుకు తగ్గిపోతుంది. దీంతో హైలెవల్ కాలువకు నీరు పారుదలకు నిలిచిపోయింది. భవనాసి నీటిని నమ్ముకొని రైతులు హైలెవల్ కాలువ ఆయకట్టులో సుమారు 300 ఎకరాలలో మొక్కజొన్న, శనగ సాగు చేశారు.

మొక్కజొన్న పంటకు నీటి తడులు అవసరం కావటంతో రైతులకు సాగునీటి కష్టాలు తప్పటం లేదు. లోలెవల్ కాలువకు విడుదలవుతున్న నీటిని గోపాలపురం వద్ద హైలెవల్ కాలువకు ట్రాక్టర్‌లకు పంప్‌సెట్‌లు ఏర్పాటుచేసి పంపింగ్ చేస్తున్నారు. దీంతో రైతులకు అదనపు వ్యయం అవుతుంది. ఒక్కో ఎకరాకు నీటి తడుల కోసం సరాసరిన 5 వేల రూపాయల వరకు అదనపు భారం పడుతుంది. పంట చివర దశలో నీటి తడులు లేకపోవటంతో దిగుబడులు తగ్గే అవకాశం ఉండటంతో అదనపు వ్యయాన్ని సైతం రైతులు లెక్కచేయకుండా నీటి తడులు పెడుతున్నారు.

ఎన్నికల కోడ్ రాకముందే పనులు ప్రారంభించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అంకమ్మరెడ్డి

చినగంజాం, ఫిబ్రవరి 26: ఎన్నికల కోడ్ రాకముందే పనులు ప్రారంభించాలని ఎంపీడీవో యూబీ వరప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశానకి ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమాల గురించి అధికారులు ప్రజాప్రతినిధులకు తప్పని సరిగా తెలియజేయాలన్నారు. ఏఈ పవన్‌కుమార్ మాట్లాడుతూ డ్యాంలలో నీరు తక్కువగా ఉన్నందున వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా వాడుకోవాలని చెప్పారు. గ్రామ కార్యదర్శిలు గ్రామాల్లో పైపులు లీకుల లేకుండా, నీటిని వృథా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఏఈ డి.దాసు మాట్లాడుతూ కొత్తపాలెం, చినగంజాం-1,2, పెదగంజాం-1,2 సచివాలయల పరిధిలో సిమెంట్ రోడ్లు వేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.80 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. అయితే, టెండర్లు వేసేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదని తెలిపారు. ఇప్పటికి మూడు సార్లు టెండర్లు పిలిచినా ఎవరు టెండర్ వేయలేదని చెప్పారు.

పెదగంజాం గ్రామంలోని హిందూ శ్మశానాల్లో అ డ్డుగా ఉన్న మొక్కలను తొలగించాలని ఏపీవో లక్ష్మీదేవికి ఎంపీపీ సూచించారు. శ్మశానాల్లో మొక్కలు తొలగించాలంటే గ్రామ పంచాయతీలో తీర్మానం చేయాలని ఏపీవో సమాధానం ఇచ్చారు. మార్చి 8న మండల పరిధిలో జరిగే మహాశివరాత్రి తిరునాళ్లకు పరిసర గ్రామాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గ్రామ కార్యదర్శిలను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ఖర్చు చేసిన నిధులకు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాటుకూరి బాబురావు, టి.ప్రసన్నలక్ష్మి, పలుశాఖల అధికారులు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శిలు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు



విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తున్న రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ శివప్రసాదరావు, తదితరులు

చీరాల, ఫిబ్రవరి 26: రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్ అన్నారు. సోమవారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా రైల్వేస్టేషన్లలో పునరాభివృద్ధి కింద చేపట్టిన నూతన నిర్మాణాలను, ఆర్‌వోబీలను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. చీరాల రైల్వే స్టేషన్‌లో చేపట్టిన నూతన నిర్మాణాలు కూడా అందులో భాగంగా ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ శివప్రసాదరావు, స్థానిక స్టేషన్ మేనేజర్ సింగయ్య తదితరులు మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రయాణికులకు అందిస్తున్న సేవలు, సదు పాయాలను వివరించారు.

ముందుగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, పలువురు బీజేపీ నాయకులు, స్టేషన్ అధికారులు, సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

నేడు స్వామివారిని అభిషేకించనున్న సూర్యకిరణాలు

పంగులూరు, ఫిబ్రవరి 26: మండలంలోని చందలూరు గ్రామంలోగల శ్రీభూనీలా చెన్నకేశవస్వామి దేవస్థానంలో మూలవిరాట్‌ను సూర్యకిరణాలు అభిషేకిస్తాయని ఆలయ అర్చకులు రఘునాధాచార్యులు తెలిపారు. సౌరమానం అనుసరించి ఎప్పటిలాగే ఈ నెల 27, 28 తేదీలలో ఉదయం 6.30 నిముషాల నుండి 6.50 నిముషాల వరకు ఆలయ మూలవాట్‌ను సూర్య కిరణాలు అభిషేకిస్తాయని తెలిపారు.

భక్తులు ఈ అపురూప దృశ్యాన్ని తిలకించి తరించేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్లు అర్చకస్వామి తెలిపారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా లక్ష్మీకుమారి బాధ్యతల స్వీకరణ

చినగంజాం, ఫిబ్రవరి 26: చినగంజాం మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బొప్పన లక్ష్మీకుమారి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అద్దంకి తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న లక్ష్మీకుమారి డిప్యుటేషన్‌పై చినగంజాం వచ్చారు. చినగంజాం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం.సుబ్బారావు డిప్యుటేషన్‌పై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీకుమారిని కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

తాళ్లూరు, ఫిబ్రవరి 26 : కళాశాల స్థాయి నుంచే విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి ఉన్నతులుగా ఎదిగి సమాజ సేవలో భాగస్వాములు కావాలని వీకే జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీఎం శ్రీధర్ అన్నారు. స్థానిక వీకే జీజేసీ కళాశాల 46 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన సోమవారం జరిగిన వేడుకల్లో మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నార న్నారు. ఉన్నత శిఖరాలు అధిష్ఠించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మార్చిలో జరుగనున్న ఇంటర్ పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వై.గురవయ్య, పార్వతీబాయ్, కోటేశ్వరరావు, బి.లక్ష్మయ్య పాల్గొన్నారు.

చిదంబరేశ్వరస్వామికి సూర్యకిరణాభిషేకం



చిదంబరేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాలు

చినగంజాం, ఫిబ్రవరి 26: స్థానిక గంగాపార్వతి సమేత చిదంబరేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి లింగాకారాన్ని సోమవారం సూర్యదయ వేళ కొన్ని నిమిషాల పాటు భానుని లేలేత కిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ కార్తీక మాసం, శివుని పుట్టిన రోజు, మాఘమాసంలో సూర్య కిరణాలు స్వామి వారిని అభిషేకిస్తూ ఉంటాయని తెలిపారు. సోమవారం ఉదయం 7.05 గంటల నుంచి నాలుగు నిమిషాల పాటు స్వామి వారి లింగాకారాన్ని భానుడి కిరణాలు తాకినట్లు తెలిపారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యకిరణాలు స్వామి వారిని అభిషేకించే దృశ్యాన్ని భక్తులు తిలకించారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పర్చూరు: పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామంలోని శ్రీషిర్డిసాయినాథ దేవాలయంలో సోమవారం ఉదయం 6.55నిమిషాలకు స్వామివారి పాదాలను సూర్యకిరణాలు తాకాయని దేవస్థాన అర్చకులు నారాయణం సమీర్ కుమార్ తెలిపారు. ఈసూర్యకిరణాలు దక్షిణాయానం అక్టోబర్‌లో, ఉత్తయాణం ఫిబ్రవరి మానంలో స్వామివారి పాదాలను తాకుతాయని ఆయన తెలపారు. సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకటంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పంగులూరు, ఫిబ్రవరి 26: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా సెక్టోరియల్ అధికారిని కుమారి సోమవారం పలుగ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీ లించారు. మండలంలోని తూర్పుతక్కెళ్ళపాడు, కొప్పెరపాడు, చందలూరు, నూజెళ్ళపల్లి గ్రామాలలోని 9 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా గ్రామాలలో పోలింగ్ సందర్భంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యల గురించి స్థానికులతో చర్చించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్ల గురించి రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వీఆర్వో బాపయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

5న చినగంజాంలో ఆత్మీయ సమావేశం

చినగంజాం, ఫిబ్రవరి 26: స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో మార్చి 5వ తేది సాయంత్రం 4గంటలకు బాపట్ల పార్లమెంట్ స్థాయిలో బీసీ, టీఎన్‌టీయూసీ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు టీడీపీ బీసీ యాదవ సాధికార సమితి జిల్లా కన్వీనర్ నక్కల వీరరాఘవులు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో సోమవారం టీడీపీ బీసీ మండల అధ్యక్షుడు వాటుపల్లి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన టీఎన్‌టీయూసీ సభ్యులు, బీసీల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు, కార్మికులు ఎదుర్కొంటున సమస్యలపై ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు టీఎన్‌టీయూసీ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు నరహరి శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులు, బీసీల సమస్యలను టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పోద వీరయ్య, టీడీపీ పర్చూరు నియోజకవర్గ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు దండుప్రోలు తిరుపతిరావు, కె.రామాంజనేయులు, కె.విష్ణు, కె.రాముడు, సంఖ్యా శ్రీను, షేక్ జిలాని పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న కరణం వెంకటేష్

చీరాల, ఫిబ్రవరి 26: ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ సచివాలయం-1 వద్ద, వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ వద్ద సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ లబ్ధిదారులు, గ్రామస్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో దాదాపుగా పూర్తి చేస్తున్నామన్నారు. అర్హత ఉండీ సంక్షేమ పథకాల ఫలాలు అందనివారు ఎవరన్నా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

ఇంకొల్లు, ఫిబ్రవరి 26: మండలంలోని అన్ని ప్రయివేటు పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరంలో 1వ తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాల కోసం ప్రభుత్వం ప్రకటన విడుదల చేసినట్లు ఎంఈవో రాఘవరావు తెలిపారు. అర్హులైన తల్లిదండ్రులు మార్చి 14లోగా సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో సంబంధిత పత్రాలను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో సంవత్సర ఆదాయం రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ.1.44 లక్షలలోపు ఉన్నవారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పదో తరగతి పరీక్షలను పక్కాగా నిర్వహించాలి

చీరాలటౌన్, ఫిబ్రవరి 26: పదో తరగతి పరీక్షలను పక్కాగా నిర్వహించాలని పరీక్షల ప్రత్యేక అధికారి కె.రవీంద్రనాథ్‌రెడ్డి, డీఈవో నారాయణరావు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఇందుకుసంబంధించి సోమవారం స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో 18910 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. వీరిలో 9781 మంది బాలురు, 9129 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 108 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. అనంతరం మంగళవారం నుంచి సెయింట్‌ఆన్స్ కళాశాలలో జరిగే టెట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవోలు సుబ్రహ్మణ్యం, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత సెయింట్‌ఆన్స్ కళాశాల జట్టు



వాలీబాల్‌లో గెలుపొందిన జట్టుతో సెయింట్‌ఆన్స్ కళాశాల ప్రతినిధులు

చీరాల, ఫిబ్రవరి 26: నర్సరావుపేట ఈశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈశ్వర్ - 2024లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలలో వాలీబాల్ విభాగంలో సెయింట్‌ఆన్స్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు తదితరులు క్రీడాకారులను అభినందించారు. కళాశాల పీఈటీ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న జట్ల వివరాలు, విజేతలకు అందిన సర్టిఫికెట్స్, మెడల్స్‌ను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు ఆర్వీ రమణమూర్తి, వివిధ విభాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వింతదూడ జననం

పంగులూరు, ఫిబ్రవరి 26: పంగులూరులో వింత దూడ జన్మించింది. సోమవారం మధ్యాహ్నం రెండు తలలు, 8 కాళ్ళతో పుట్టిన ఈ దూడ కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయింది. గ్రామానికి చెందిన రైతు రాయిణి వీరరాఘవయ్యకు చెందిన నెలలు నిండిన గేదె గర్భం నుంచి దూడ ఎంతకూ బయటకు రాకపోవడంతో పశువైద్యశాలకు వెళ్లారు. పశువైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉండటం, డిప్యుటేషన్‌పై ఉన్న డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నిరాశతో ఇంటికి వచ్చారు. కొంత సమయానికి దూడ రెండు కాళ్ళు బయటకు రావడంతో కడుపులో పుట్టే దూడ అడ్డం తిరిగిందేమో అని భావిం చిన రైతులు బలంగా బయటకు లాగే ప్రయత్నం చేశారు. చాలాసేపటికి బయటకు వచ్చిన దూడకు రెండు తలలతో పాటు 8 కాళ్ళు ఉండటం చూసి విస్తుబోయారు. గర్భం నుంచి బయటకు తీసేక్రమంలో మృతి చెంది ఉంటుందని రైతులు తెలిపారు.



సోమశిలలో 17.745 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, ఫిబ్రవరి 26 : సోమశిల జలాశయంలో నీటినిల్వ పడిపోతోంది. డ్యాం సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా సోమవారం 17.745 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ డెల్టాకు 2,500, ఉత్తరకాలువకు 600, దక్షిణ కాలువకు 550 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

ప్లస్ తుస్!

ప్రశ్నార్థకంగా ఇంటర్ బాలికా కళాశాలలు

కూర్చునేందుకు తగినన్ని గదుల్లేవు.. బోధకుల నియామకం చేపట్టనేలేదు. పాఠ్యపుస్తకాలూ ఇవ్వలేదు. ప్రయోగశాల ఊసేలేదు. అయినా హడావుడి చేసి బాలికలను చేర్పించేశారు. జిల్లాలోని ఉన్నతీకరించిన 13 ఉన్నత పాఠశాలల్లోని ఇంటర్ విద్యార్థినుల పరిస్థితి ఇది. పాఠ్యపుస్తకాలు, అధ్యాపకులు లేకుండానే ఏడాది అంతా అతికష్టంగా పూర్తి చేశారు. ఇప్పుడు కీలకమైన ప్రధాన పరీక్షలు సమీపిస్తుండటంతో ఇటు విద్యార్థినులు, అటు తల్లిదండ్రుల్లో గుబులు మొదలైంది.

అధ్యాపకులు లేరు.. పుస్తకాలు లేవు...

పూర్తయిన విద్యా సంవత్సరం

మార్చి 1 నుంచి ఇంటర్ ప్రధాన పరీక్షలు

విద్యార్థినులు, తల్లిదండ్రుల్లో అయోమయం



నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 26 : బాలికల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 13 ఉన్నత పాఠశాలల్లో బాలికల జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేశారు. బైపీసీ, ఎంపీసీ, సీఈసీ గ్రూపుల్లో కనీసం రెండింటిని ఎంపిక చేసుకుని ప్రవేశాలు చేపట్టారు. అల్లూరు, ఆత్మకూరు, బోగోలు, ఇందుకూరుపేట, జలదంకి, కలువాయి, కొడవలూరు, మనుబోలు, ముత్తుకూరు, నెల్లూరు, సంగం, ఉదయగిరి, విడవలూరులలోని జడ్పీ ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్పు చేసి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 91 మంది, బైపీసీలో 40, సీఈసీలో 75 మంది అడ్మిషన్లు పొందారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 35, బైపీసీలో 25, సీఈసీలో 8 మంది పరీక్షలకు సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద ప్రథమ సంవత్సరంలో 206, ద్వితీయ సంవత్సరంలో 69 మంది కలిపి మొత్తం 275 మంది విద్యార్థులు 1వ తేదీ నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారు.

● బోధన లేకుండానే..

ఉన్నత పాఠశాలలు జూనియర్ కళాశాలలుగా మార్పు చేయడం కాగితాలకే పరిమితమైంది. ఒక్క కళాశాలలో కూడా అధ్యాపకుల నియామకాలు చేపట్టలేదు. ఆన్‌లైన్‌లో ప్రవేశాలు చేపట్టడంతో ఆలస్యంగా విద్యా సంవత్సరం ప్రారంభించారు. విద్యార్థుల జీవితానికి ఇంటర్ ఎంతో కీలకమైన నేపథ్యంలో ప్రభుత్వం అలసత్వంతో పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్, ఇంజనీరు, శాస్త్రవేత్త ఇలా ఏది కావాలన్నా ఇంటర్ విద్యే ప్రధానమని, పోటీతత్వంతో ఉండే ఈ దశను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. అధ్యాపకులు, పుస్తకాలు, వసతులు లేకుండానే ఏడాదంతా గడిచిపోవడంతో 1వ తేదీ నుంచి జరిగే వార్షిక పరీక్షలు ఎలా రాయాలో తెలియక విద్యార్థినులు ఆందోళనకు గురవుతున్నారు. హైస్కూళ్లలో టీచర్లుగా పనిచేస్తూ పీజీలు చేసిన ఉపాధ్యాయులు కొంతమందిని బోధనకు నియమించినా మొక్కుబడిగానే తరగతుల నిర్వహణ జరిగినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. కనీసం పాఠ్య పుస్తకాలను కూడా అందించకపోవడంతోనే తెలిసిన వారి దగ్గరో, సీనియర్స్ వద్ద పాత పుస్తకాలను తెచ్చుకుని చదువుకున్నారని తెలిపారు. అత్యధిక కళాశాలలో ఈ బోధనలు కూడా జరగలేదని తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో తమ పిల్లలు ఉత్తీర్ణత సాధిస్తారో లేదోనన్న దిగులు తల్లిదండ్రుల్లో నెలకొంది.

హద్దుల్లేని పద్దు!

రానున్న ఆర్థిక సంవత్సరానికి భారీ అంచనాలతో పద్దును సిద్ధం చేసిన నగర పాలక సంస్థ నగరవాసులపై ఆర్థిక భారానికే తొలి ప్రాధాన్యమిచ్చింది. ప్రజలకు ఆర్థిక ఉపశమనాన్ని ఎక్కడా కనబరచని యంత్రాంగం అన్ని వనరులను ఆదాయం వైపే మళ్లించింది. రూ.437,01, 85,000లతో 2024-25 పద్దును సిద్ధం చేసిన అధికారులు 54 డివిజన్లలోని అన్ని అవకాశాలను పన్నుల రూపేణా ప్రజల నుంచి వసూలు చేసేందుకు సిద్ధపడ్డారు. రాయితీలు, ఆర్థిక ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి ఖజానా నింపుకోవడానికే ధృష్టంతా సారించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ స్రవంతి అధ్యక్షతన పద్దును అధికారికంగా ప్రవేశపెట్టనున్నారు.

- ● రూ.437.01 కోట్లతో నగరపాలక సంస్థ బడ్జెట్
- ● అన్ని వనరులు ఆదాయం వైపే మళ్లింపు
- ● ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలకూ పన్ను
- ● నగరవాసులకు ఉపశమనం లేకుండా బాదుడు
- ● రేపు కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం





నెల్లూరు (సిటీ), ఫిబ్రవరి 26 : ప్రణాళికా వ్యయం రూ.243,62,85,000లతోపాటు ప్రణాళికేతర వ్యయం రూ.193.39 కోట్లు కలుపుకుని బడ్జెట్‌ను తయారు చేసిన కార్పొరేషన్ యంత్రాంగం కొత్త ఆర్థిక సంవత్సరానికి పద్దును బుధవారం బడ్జెట్ కౌన్సిల్ సమావేశం ప్రవేశపెట్టనుంది. ప్రారంభ నిల్వతో కలుపుకుని వివిధ మార్గాల ద్వారా రూ.444.88 కోట్లు కార్పొరేషన్ ఖజానాకు ఆదాయం సమకూరుతుందని లెక్కగట్టారు. ఇందులో పై మొత్తాన్ని ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల కింద ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు బడ్జెట్ సమావేశంలో ప్రకటించనున్నారు. కాగ నెల్లూరులోని ప్రజలపై ఆర్థిక భారాలను అమాంతం పెంచేసిన పాలకవర్గం ఎక్కడా ఉపశమనం కలిగించకపోవడం గమనార్హం. ఆస్తి పనుల ద్వారా రూ.71 కోట్లు, ఖాళీ స్థలాలపై రూ.8 కోట్లు పన్నుల రూపేణా వసూలు చేయనున్నారు. ఇక వాణిజ్య సముదాయాలపై ట్రేడ్ చార్జీల పేరుతో ఏకంగా రూ.3.50 కోట్ల వసూలుకు టార్గెట్‌గా పెట్టుకున్నారు. అలాగే ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్నందుకు కూడా పన్నులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. బిల్డింగ్ ప్లాన్లు జారీ చేసేందుకు రానున్న ఆర్థిక సంవత్సరంలో రూ.35 కోట్ల వరకు వసూళ్లు చేయాలని భారీ లక్ష్యం పెట్టుకున్నారు. తాగునీటి సరఫరాపై రూ.9 కోట్లు, కొళాయిలకు మీటర్లు పెట్టి రూ.5 కోట్లు వసూళ్లు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఇక లేఅవుట్ల రెగ్యులరైజ్ చేసే ఫీజుల ద్వారా రూ.15 కోట్లు రాబట్టాలని పద్దులో నిర్ణయించారు.



ముున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి

తీరు మారదేం!

● ఆత్మకూరులో వైసీపీ రెబల్ కౌన్సిలర్ నిరసన

ఆత్మకూరు, ఫిబ్రవరి 26 : 'మీరు మారరా!?. మున్సిపల్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు వివరాలు ఇవ్వాలని ఎన్నిసార్లు అడగాలి!? స్పందించకపోతే ఎలా!?' అంటూ ఆత్మకూరులో వైసీపీ రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తన అనుచరులతో కలిసి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బైఠాయించి అధికారుల తీరుపై మండిపడ్డారు. మున్సిపల్ నిధులు దుర్వినియోగం అయ్యాయని, కౌన్సిలర్లకు తెలియకుండానే కొన్ని అంశాలను తీర్మానించినట్లు రికార్డుల్లో పొందుపరిచారని విమర్శించారు. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయాలన్నీ కోరినా పట్టించుకోలేదని మండిపడ్డారు. రెండువారాల క్రితం కమిషనర్ ఇచ్చిన హామీ కూడా నెరవేర్చుకోలేక పోయారని అన్నారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి : యూటీఎఫ్

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 26 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విధులకు 58 ఏళ్ల పైబడిన ఉపాధ్యాయులకు, దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్నవారికి, మహిళలకు మినహాయింపు ఇవ్వాలని యూటీ ఎఫ్ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వీవీ.శేషులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో సమస్యలున్న వారికి ఎన్నికల విధుల నుంచి ఉపశమనం కలిగించాలన్నారు. దీనిపై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జీవీ.చలపతిశర్మ, ఉపాధ్యక్షుడు ఎంసీ.అచ్చయ్య, కోశాధికారి ఏ.మురళీధర్‌రావు, కార్యదర్శులు నాగిరెడ్డి, ఖాజావలి, సురేంద్ర బాబు, నేతలు పాల్గొన్నారు.

కట్టుకున్నోడినే కడతేర్చింది!

భర్త ప్రాణాల కోసం యముడితో పోరాడిన మహిళల చరిత్రలు చదువుకున్నాం.. ఎంతో సహనంగా, ఓర్పుగా ఉండే మహిళ తన భర్త జోలికొస్తే మహంకాళిగా మారి రాక్షస సంహారానికైనా వెనుకాడదన్న కథలు విన్నాం. అయితే, స్నేహితుడి కోసం అతికిరాతకంగా భర్తను హత్య చేయించిన ఓ భార్య ఉదంతమిది. నెల్లూరులోని నవాబుపేట రామచంద్రాపురంలో ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి జరిగిన హత్య కేసును నవాబుపేట పోలీసులు ఎంతో చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసు పూర్వాపరాలను నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సోమవారం తన కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు.

ప్రియురాలి కోసం ఓ ప్రబుద్ధుడి ఘాతుకం

కిరాతకంగా కత్తులతో పొడిచి హత్యచేసిన వైనం

నెల్లూరులో హత్యకేసును ఛేదించిన పోలీసులు

భార్య సహా ఏడుగురి అరెస్ట్.. పరారీలో మరో ఇద్దరు

నెల్లూరు (క్రైం), ఫిబ్రవరి 26 : నెల్లూరులోని రామచంద్రాపురం రామాలయం వీధికి చెందిన ఎం నరసింహులు, కాంతమ్మల కుమారుడు పెంచల ప్రసాద్ (35)కు తన పెద్ద అక్క ప్రసన్న కుమార్తె సుహితతో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి పెంచల గౌతమ్, పెంచల విహాంత్ కుమారులు. ట్రక్కు ఆటో నడుపుతూ ప్రసాద్ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 18వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో పెంచల ప్రసాద్ ఇంట్లో ఉండగా హత్యకు గురయ్యాడు.

● ఫోన్లో టాకింగ్.. చాటింగ్

తన బావ పెంచల ప్రసాద్‌ను పెళ్లి చేసుకోవడం సుహితకు ఇష్టం లేదు. అయిష్టంగానే ఇద్దరూ సంసారం చేస్తూ నిత్యం గొడవలు పడుతుండేవారు. కాగా, ప్రసాద్ ఉంటున్న ప్రాంతంలోనే పెంచల వరప్రసాద్ అలియాస్ వరలు మంచి స్నేహితులు. వరప్రసాద్ తరచూ ప్రసాద్ ఇంటికి వెళ్లి వస్తుండటంతో సుహితతో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ ఫోన్లో మాట్లాడుకోవడం, చాటింగ్ చేసుకునేవారు. ఈ విషయం పెంచల ప్రసాద్‌కు తెలియడంతో వరప్రసాద్‌ను కొట్టి తన భార్యతో దూరంగా ఉండాలని బెదిరించాడు. ఈ విషయంపై ఇద్దరికి పలుమార్లు తగాదాలు జరిగాయి. దీంతో ప్రసాద్‌పై వరప్రసాద్ కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా తన భర్తను అడ్డు తొలగించుకోవాలని సుహిత కూడా నిర్ణయించుకుంది. ఇదే విషయాన్ని వర ప్రసాద్‌కు చెప్పింది.

● అంతా పథకం ప్రకారమే..

ప్రసాద్‌ను హత్య చేసేందుకు నిర్ణయించుకున్న వరప్రసాద్ తన స్నేహితులు ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన దుర్గా సాగర్, అల్లీపురానికి చెందిన ఇనుకుర్తి వెంకటసాయి, రామచంద్రాపురానికి చెందిన పడినాకర్ మనోహర్ అలియాస్ మనో, వేలు లివింగ్‌స్టన్, బొగ్గవరపు నాగేంద్ర బాబు అలియాస్ చింగ్‌చాంగ్, నిరీక్షణ్, పసుపులేటి పెంలయ్య అలియాస్ పవన్ కుమార్‌లకు విషయం తెలియజేశారు. 18వ తేదీ రాత్రి ఇంట్లో ఎవరూ ఉండరని, తన భర్తను హత్య చేసేందుకు ఇదే సరైన సమయమని వరప్రసాద్‌కు సుహిత ముందుగా ఫోన్ ద్వారా తెలియజేసింది. అనుకున్న ప్రకారం రాత్రి ప్రసాద్ ఇంట్లో నిద్రపోయిన తర్వాత లోపల గడియ పెట్టకుండా సమాచారాన్ని వరప్రసాద్‌కు తెలియజేసింది. వెంటనే తన స్నేహితులతో వరప్రసాద్ ఇంట్లోకి ప్రవేశించాడు. నిద్రిస్తున్న ప్రసాద్‌ను కదలకుండా పట్టుకొని కత్తులతో విచక్షణా రహితంగా పొడిచాడు. అతడు మృతి చెందాడని నిర్ధారించుకున్న తర్వాత మృతుడి మొబైల్ తీసుకొని పరారయ్యారు.



నిందితుల (ముసుగులో ఉన్న వ్యక్తులు) వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

● పోలీసుల చాకచక్యం

మృతుడు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ బాబి హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు తొలుత మృతుడి భార్య సుహితను ప్రశ్నించారు. విచారణలో ఆమె చెబుతున్న విషయాలు, ఆమె ప్రవర్తన పోలీసులకు ఆశ్చర్యం కలిగించాయని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి నుంచి కత్తులు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు నగర డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో మృతుడి భార్యతోపాటు ఆరుగురిని అరెస్ట్ చేశామని నిరీక్షణ్, పసుపులేటి పెంచలయ్యను అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ ఎం బాబి, ఎస్‌ఐలు రహిమాన్, చంద్రావతి, జోజి, హెడ్‌కానిస్టేబుల్ పవన్‌కుమార్, కానిస్టేబుళ్లను డీఎస్పీ అభినందించారు.



కందుకూరు ప్రాంతంలో ఎండుముఖం పట్టిన పప్పుశనగ

బెట్టకొచ్చిన పప్పుశనగ

- ● పక్వానికి రాకముందే పండిపోతున్న కాయలు
- ● దిగుబడులు గణనీయంగా తగ్గే ప్రమాదం

కందుకూరు, ఫిబ్రవరి 26 : ఈ ఏడాది పప్పుశనగ సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. పూత, పిందె దశలో ఏపుగా పెరగాల్సిన పైరు బెట్టకొచ్చి పండిపోతున్నది. దీంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి చూస్తుంటే రబీలో కందుకూరు డివిజన్‌లో సాగుచేసిన పప్పుశనగ సాధారణ దిగుబడిలో సగం కూడా వచ్చే అవకాశం లేదని అంచనా వేస్తున్నారు. దిగుబడులు తగ్గటం ద్వారా ఈప్రాంతంలోని రైతులకు రూ.60 కోట్లకుపైగా నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. కాబూలీ రకం శనగలకు మంచి ధర ఉంది. ఈ ఏడాది శనగ సాగుచేస్తే లాభాలు కళ్లజూడవచ్చన్న ఆలోచనతో వేలకువేలు పెట్టుబడులు పెట్టి శనగ సాగుచేసిన రైతులు ప్రస్తుత పరిస్థితిని చూసి ఆందోళన చెందుతున్నారు.

● సాగు ఆలస్యం

ఈ ఏడాది అదనులో పప్పుశనగ సాగుకి వాతావరణం అనుకూలించక పోవటం, వర్షాలు ఆలస్యం కావటంతో శనగ సాగు నెల ఆలస్యంగా జరిగింది. కందుకూరు నియోజకవర్గంలోని కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లో వేలాది ఎకరాల్లో రైతులు పప్పుశనగ సాగుచేశారు. గుడ్లూరు మండలంలోని పలు గ్రామాల్లో కూడా రైతులు శనగ సాగుచేశారు. కందుకూరు సబ్ డివిజన్‌లోనే 12వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఈ ఏడాది శనగ సాగుచేశారు. కేవలం వర్షాధారంగా సాగుచేసే పప్పు శనగ పైరును సాధారణంగా నవంబరు మొదటివారం నుంచి మూడవ వారంలోగా సాగుచేస్తే మంచి దిగుబడులు వస్తాయి. నవంబరులో కురిసిన వర్షాలకు నల్లనేలలు పూర్తిస్థాయిలో పదునైతే ఆ తేమతోనే శనగ పండుతుంది. మూడునెలలకాలంలో పంటకొచ్చే శనగ ఎండలు ముదిరేలోగా కోతలు, నూర్పిళ్లు పూర్తయితే ఎకరానికి 8 క్వింటాళ్ల సరాసరి దిగుబడి, అత్యధిక దిగుబడి పది క్వింటాళ్లవరకు వస్తుంది. అయితే ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావటం డిసెంబరు మొదటివారం వరకు చెప్పుకోదగ్గ వర్షం కురవకపోవటంతో డిసెంబరు నెలాఖరులో రైతులు శనగ సాగుచేశారు. ఇప్పటికి 55 రోజులు మాత్రమే కాగా పూత, పిందె, కాయ దశలో ఉండాల్సిన పైరు భూమిలో తేమలేక పండిపోతోంది. దీంతో చెట్టుకు ఐదారు కాయలు మాత్రమే ఉండటంతో దిగుబడులు సగానికి సగం తగ్గిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాసిన కాయలు కూడా సరైన పోషకాలు అందక గింజ సైజు రావని దీనివల్ల కూడా దిగుబడి మరింత తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఎకరానికి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే అవకాశం లేదని, బాగా పండింది అనుకున్నా ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే అవకాశమే లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం క్వింటాల్ పదివేలు వరకు ధర ఉన్నందున రూ.40 వేలు చేతికొస్తాయని అయితే ఎకరానికి పొలం కౌలుతో కలుపుకుని రూ.50వేలకుపైగా పెట్టుబడి పెట్టి సాగుచేసినందున నష్టపోక తప్పదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ నాయకులను కలిసిన కాకర్ల సురేష్



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులతో సురేష్

వింజమూరు, ఫిబ్రవరి 26: ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ సోమవారం నెల్లూరులోని టీడీపీ నాయకులైన పుణ్యబైన చంచలబాబు యాదవ్, ఖమ్మం విజయరామిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, పార్టీ జిల్లా అధ్యక్షులను మర్యా దపూర్వకంగా కలిశారు శాలువా, పూలబొకేలతో సన్మానించారు. నియోజకవర్గంలో టీడీపీని గెలిపించి నారా చంద్రబాబునాయుడు, లోకేష్ నమ్మకాన్ని నిలబెడతానని ఆయన ఈ సందర్భంగా వారికి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కాకర్ల వెంకట్, మధురెడ్డి, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల అభ్యర్థిత్వంపై ప్రత్యేక పూజలు

ఉదయగిరి రూరల్: నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించడంతో గండిపాళెం గ్రామ జలాశయం వద్ద వెలసిన సిద్దేశ్వరాలయంలో సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు. కాకర్లకు టిక్కెట్ వస్తే స్వామికి ప్రత్యేక పూజలు చేపడతామని అందులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రానున్న ఎన్నికల్లో కాకర్ల అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో గండిపాళెం, యర్రంరెడ్డిపల్లి, ఇస్కపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు సందిరెడ్డి మాలకొండయ్య, అడుసుమ ల్లి వెం కటసుబ్బయ్య, వెంక టేశ్వర్లు, నల్లబోతుల రమణయ్య, నాదిండ్ల రంగనా యకులు, రాయవరపు మాలకొండ రావు, యర్రగుంట్ల చెన్నకృష్ణయ్య, కనకాద్రి, నాదిండ్ల రంగారావు, యాదాల మోహన్‌రావు, వడ్డె బాలకేశవులు పాల్గొన్నారు.



సిద్దేశ్వరాలయంలో టెంకాయలు కొడుతున్న నాయకులు

రైల్వే అండర్‌పాస్ ప్రారంభం

కావలి, ఫిబ్రవరి26: స్థానిక ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలో తాళ్ల పాలెం వరవ కాలువ వద్ద రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు వీలుగా రైల్వే శాఖ నిర్మించిన అండర్ పాస్‌ను సోమవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. టీఆర్‌డీ ఏఈ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాని ప్ర సంగాన్ని వీడియో స్క్రీన్ ద్వారా ప్రదర్శించగా దాన్ని తిలకించిన అనంతరం వర్చువల్‌గా అండర్‌పాస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పె ట్టుకుని 20 రోజుల కిందట ఆర్ఎస్ఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్, గౌరవ రం జడ్పీ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్ర మంలో టీఆర్‌డీ ఏఈ టీ. సురేష్, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, బీ జేపీ నేతలు జీ. భరత్‌కుమార్, కే. బ్రహ్మానందం, సీవీసీ సత్యం, వైసీపీ నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి నారాయణ పాల్గొన్నారు.

● **ఉలవపాడులో..**

ఉలవపాడు : మండలంలోని సుబ్బరాయుడిసత్రం గ్రామానికి అనుసం ధానంగా నిర్మించిన అండర్‌పాస్‌ను సోమవారం ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వే ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉలవపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు షేక్ హుస్సేన్, ఆర్ నాగరాజు, అశోక్, శివ నాగేశ్వరావు, ఆంజనేయులు, సర్పంచు మానికల నాగలక్ష్మి, నియోజకవర్గ బీజేపీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, జొన్నాదుల రాఘవయ్య, మన్నేపల్లి వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



కావలి : ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించిన రైల్వే అండర్‌పాస్

సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి



ఏడీఈకి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకుడు కాకు వెంకటయ్య

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 26: వ్యవసాయరంగానికి ఎలాంటి అంతరాయాలు లేకుండా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం నాయకుడు వెంకటయ్య సోమవారం ట్రాన్స్‌కో ఏడీఈ కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కొన్ని రోజులుగా వ్యవసాయరంగానికి ఏడు గంటల విద్యుత్ సరఫరా మాత్రమే ఇస్తుండడం, అందులోనూ అంతరాయాలు అధికంగా ఉండడంతో పంటలు ఎండు దశకు చేరుతున్నాయని పేర్కొన్నారు. రైతు ప్రభుత్వ మని చెప్పుకొనే వైసీపీ ప్రభుత్వం ఇలా ఇబ్బందులను పెట్టడం సరికాదన్నరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యవసాయరంగానికి తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేయాలని, లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళ నలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.

ప్రధాన రోడ్లపైనే మూగజీవాల తిష్ట

● ఆవులను వీధుల్లోకి తోలుతున్న యజమానులు
● పశువుల సంచారంతో ప్రజల అవస్థలు



బస్టాండ్ సెంటర్‌లో రాత్రివేళ రోడ్లపై పశువులు

ఉదయగిరి, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై పశువుల తిష్ట వేస్తుండటంతో వాహనదారులు, పాదాచారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. వీటివల్ల తరుచూ ప్రమాదాలబారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. పశువుల సంచారం కారణంగా ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ నియం త్రించేందుకు పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతు న్నారు. పశువుల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడితే యజమానులపై చర్యలు తీసుకొం టామని చెబుతున్నా ఇప్పటివరకు ఎవరిపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు..

పశువుల సంచారంపై స్థానికులు అనేకసార్లు పంచాయతీ, మండలస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం కనిపించడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. పాత బస్టాండ్, ఎంపీడీవో కార్యాలయం, మార్కెట్, ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, వైద్యశాల, పోలీస్‌స్టేషన్, తహసీల్దారు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అవులు, గేదెలు ప్రధాన రహదారిపై తిరుగుతూ పరిగెత్తడం, పండుకోవడం వంటి పనులు చేయడం వల్ల వీటితో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. ఆవుల దాడి వల్ల అనేక మంది వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాల బారిన పడుతున్నాం...

ఆవుల సంచారంతో పాదాచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టాలని కోరుతున్నారు.




ఎంపీడీవో కార్యాలయం ఎదుట.. రహదారులపై పశువుల సంచారం

వీరబ్రహ్మం ఆలయంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

చిట్టగుంట, ఫిబ్రవరి 26: బోగోలులోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఉదయం మృత్యుంజయ, ఆయుష్షుహోమం, శిఖర కుంభాభిషేకం, మహాపూ ర్ణాహుతి, బలిహరణ, గోదర్శనం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వ హించారు. ధ్వజస్తంభ దాతలు అమరా బచ్చు ట్రస్ట్ నిర్వాహకులు కృష్ణకు మార్ సంధ్య దంపతులతో యంత్రాలకు అభిషేకాలు చేయించారు. అనంత రం పీ బాలకేశవులు-అనుపమ దంపతులు ఉభయకర్తలుగా వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల శాంతికల్యాణం జరిగింది. సీహెచ్ వేంకటేశ్వర్లు-శో భారాణి దంపతులు అన్నసంతర్పణ ఉభయకర్తలుగా వ్యవహరించారు. కా ర్యక్రమంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రసన్న వేంకటేశ్వరుడి ఆల య పాలక మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఎంపీపీ అంకులయ్య, సులోచ నమ్మ, బాబుజీ, మఠం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● **సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ**

బోగోలు మండలం వెంకటేశ్వరపాలెంలో సోమవారం సీతా సమేత కోదం డరామ, లక్ష్మణాంజనేయుల విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వార్డు స భ్యులు రాజు, నాగార్జునరెడ్డి, గ్రామస్థులు కావలి టీడీపీ అభ్యర్థి కావ్యకృష్ణారె డ్డిని ఆహ్వానించారు. హోమ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వామి,అమ్మవా ర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి, స్థానిక వైసీపీ నేతలు కూడా ప్రతిష్ఠలో పాల్గొన్నారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచు వెంగమాబ-వేణుగోపాల్‌రెడ్డి దంపతులు, స్థానిక వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న దాతలు, భక్తులు

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు



ప్రశ్నపత్రాలను సరి చూసుకుంటున్న అధికారులు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 26: వచ్చేనెల 1 నుంచి 18వరుజరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రశ్న పత్రాలు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నా యి. జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక వాహనంలో స్టేషన్‌కు చేరుకొన్న సెట్-2 ప్రశ్నపత్రాల బండిల్స్‌ను చీఫ్, డిపార్టు మెంట్ అధికారులు ఏ.రమణ, పీ.కమలహాసన్‌లు సరి చూసుకొని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయగిరి ఏఆర్ఆర్ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో 355 మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ల్లేకుండా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు.

డిగ్రీ కళాశాలలో స్పోర్ట్స్ మీట్

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 26: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా నెహ్రూ యువకేంద్రం సౌజన్యంతో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్-2024 కార్యక్రమం నిర్వహించారు. లాయల్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసిం హులు పోటీలను ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్ పోటీల్లో విజేతలైన విన్నర్, రన్నర్స్‌కు ప్రశంసాపత్రాలు, మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో ప్రసాద్, విజయమ్మ, పీడీ రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

ఆత్మకూరు, ఫిబ్రవరి 26: పమిడిపాడులో మురుగు కాలువలు, జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికి పైప్ లైను నిర్మాణం, సీసీ రోడ్ల విస్తరణ పనులను సోమవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన పమిడిపాడు, నబ్బీనగరం, ముర్గల్లో విజయాభవయాత్ర నిర్వహించా రు. పార్టీ మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆదిశేషయ్య, జితేంద్రనాగ్‌రెడ్డి, పాల్గొన్నారు.

వరికుంటపాడు: మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వరికుంటపాడు, జంగంరెడ్డిపల్లిలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహమ్మద్, పీఏసీఎస్ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, జేసీఎస్ కన్వీనర్ బొడ్డు వెంటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వేద దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ

వింజమూరు, ఫిబ్రవరి 26: పట్టణ శివాలయంలో శనివారం భక్తులు వేద దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ దాత సీహెచ్ కోటేశ్వర్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.మల్లికార్జున్‌రెడ్డి, ఆలయ పూజారి పనిస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

ఎంపీడీవోకు అభినందనలు

వరికుంటపాడు, ఫిబ్రవరి 26: ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన తోటా వెంకటకృష్ణకుమారికి సోమవారం పంచా యతీ కార్యదర్శులు ప్రత్యేక అభినం దన లు తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సికిందర్, కార్యద ర్శుల సంఘం అధ్యక్షుడు ప్రభుదాసు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



ఎంపీడీవోకి అభినందనలు తెలుపుతున్న కార్యదర్శులు

డప్పు కళాకారుల ఆందోళన

అనంతసాగరం, ఫిబ్రవరి 26: తమ సమస్యల పరిష్కారం కోరుతూ సోమవా రం డప్పు కళాకారులు మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయంకు చేరుకొని సమస్యలు వివరించారు. తమకు నెలకు రూ.5వేలు పింఛన్ ఇవ్వాలని, దరఖాస్తు చేసుకొన్న అర్హులందరికీ త్వరగా మంజూరు జాబితాలో పేర్లు ఎక్కించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో తాజ్‌మన్సూర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్వర్‌బాష, కళాకారుల జిల్లా కార్యదర్శి సీనయ్య తదితరులు పాల్గొన్నారు.



డప్పు వాయిస్తూ నిరసన తెలియచేస్తున్న కళాకారులు

పార్టీ గుర్తుతోనే కావలి నుంచి పోటీ !

అల్లూరు, ఫిబ్రవరి 26 : రానున్న ఎన్నికల్లో కావలి నుంచి తాను పోటీ చేస్తానని, అది కూడా పార్టీ గుర్తుతోనే నని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అది ఏ పార్టీనో కూడా త్వరలో తేల్చి చెప్తానని అన్నారు. అల్లూరులోని ఆయన నివాసంలో సోమవారం అభిమానులు, కార్యకర్తలతో కలసి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారంతా విష్ణు నడిచే దారిలోనే తామంతా న డుస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తన జీవితమంతా ప్రజాసేవతోనే గడిపానని, రానున్న రోజుల్లో కూడా ప్రజలతోనే కలసి ఉంటానన్నారు. టీడీపీకి రాజీనామాతోపాటు తన అభిప్రాయంపై ఒక నిర్ణ యం తీసుకొని ఈ సమావేశం ద్వారా ప్రకటించాల్సి ఉన్నా వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు. త్వరలోనే నిర్ణయాన్ని వెల్లడిస్తానని అన్నారు. కార్యక్రమంలో అనంతరాజు బాలకృష్ణంరాజు, యరటపల్లి శేఖర్‌రెడ్డి, బిజ్జం వేణుగోపాల్ రెడ్డి, గోసల గోపాల్‌రెడ్డి, పాలవెల్లి పద్మనాభరెడ్డి, పూనూరు మురళి, సుబ్బయ్యలతోపాటు బుచ్చి, కొడవలూరు, కోవూ రు, విడవలూరు మండలాల నుంచి తరలివచ్చిన అనుచ రులు కూడా పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలి : విష్ణు



రక్తదానం చేస్తున్న కాటంరెడ్డి విష్ణువర్థన్‌రెడ్డి

అల్లూరు, ఫిబ్రవరి 26 : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అల్లూరు మండలం ఇందుపూరు కాలువ స మీపంలోని దేవిరెడ్డి శారద చారిట బుల్ ట్రస్ట్‌లో దేవిరెడ్డి శారద 7వ వర్ధంతిని పురస్కరించుకొని సోమ వారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా నెల్లూరు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తొలుత విష్ణు రక్తదా నం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవిరెడ్డి శారదమ్మ జ్ఞాపకార్థగా ట్రస్ట్‌ను ఏ ర్పాటు చేసిన సుధాకర్‌రెడ్డి ఉచిత విద్య, వైద్యంతోపాటు సామాన్యులకు అందుబాటులో కల్యాణ మండపం ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చి వారి అభ్యున్నతికి పాటు పడుతున్నారన్నారు. శిబిరంలో 90 మంది రక్తదానం చేశారు. కా ర్యక్రమంలో ట్రస్టీ దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, టీడీపీ నేత బీద గిరిధర్, అడ్మిన్ మేనేజరు అనిల్ కుమార్, వైద్యులు జెట్టి రమేష్, ప్రిన్సిపాల్ శ్రీలతాచౌదరి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చా ర్జి రామచంద్రారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం, ఫిబ్రవరి 26 : మండలంలోని వీఆర్ కోట సమీపంలోని మన్నేరు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు.ముందుగా అందిన సమాచారం మేరకు ఎస్సై ఎం బాజీబాబు, సి బ్బంది ఆదివారం అర్ధరాత్రి వీఆర్ కోటలోని మన్నేరులో ఇ సుక నింపుకొని గ్రామంలోని రైస్‌మిల్లు వద్దకు రాగానే ప ట్టుకొని ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించా రు.ఈ సంఘటనలో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు.

సామాజిక న్యాయానికి వైసీపీ తూట్లు

కందుకూరు : అసెంబ్లీ అభ్యర్థులను నిర్ణయించే విష యంలో వైసీపీ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిం దని టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచి పాతల మోషే సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. టీడీపీ తొలివిడతగా ప్రకటించిన 94 మంది అభ్యర్థుల జా బితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రజా ప్రతినిధుల ఎంపికలోనూ, నామినేటెడ్ పదవుల్లోనూ, పా ర్టీ పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎంతో ప్రా ధాన్యతనిస్తున్నదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా వాస్తవాలను అర్థం చేసుకుని వైసీపీకి తగినబుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

టీడీపీ నేతల సమావేశం

జలదంకి: స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవా రం మండలంలోని పలుగ్రామాలకు చెందిన నేతలు సమా వేశమయ్యారు. ఈ సమావేశంలో కాకర్ల సురేష్‌ను ఉదయ గిరి అభ్యర్థిగా అదిష్ఠానం ఎంపిక చేయడంపై ఆసక్తికర చర్చ జరిగింది. మాజీ ఎమ్మెల్యే బొల్లినేనితో త్వరలో సమా వేశం కావాలని నాయకులు తీర్మానించారు. "సమావేశంలో నాయకులు మధురెడ్డి, జయచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మా ల్యాద్రి యాదవ్, వినోద్‌నాయుడు తదితరులు పాల్గొన్నా రు. కాగా కాకర్ల సురేష్ మధురెడ్డిని కలుసుకునేందుకు వె ళ్లగా ఆయన ఇంటి వద్ద లేకపోవడంతో అక్కడ నుంచి అన్నవరం వెళ్లి భాస్కర్‌రెడ్డిని కలుసుకుని పార్టీ విజయా నికి కృషిచేయాలని కోరారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

జలదంకి : మార్చి3న జరిగే పల్స్‌పోలియోను విజయ వంతం చేయాలని కావలి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బ్రిజిత ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. స్థానిక పీహెచ్‌సీ లో సోమవారం ఆరోగ్యసిబ్బంది, ఆశావర్కర్లకు శిక్షణ అవ గాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో వై ద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ లక్ష్మీ, కమ్యూనిటీ ఆరోగ్యాధికారి సోమేశ్వరరావు, హెల్త్‌ఎడ్యుకేటర్ హరిప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

కావలి : నెల్లూరు జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జ ట్టు ఎంపిక బుధవారం స్థానిక ఉదయగిరి రోడ్డులోని మి నీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షుడు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీ నివాసులు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎంపిక కోసం వచ్చే క్రీడాకారులు బరువు 85 కేజీల లోపు ఉండాలన్నారు. వారు 28వ తేదీ మధ్యాహ్నం మూడు గం టలకు రిపోర్టు చేయాలన్నారు. వివరాలకు 94405 03548, 92989 50860 నంబర్లను సంప్రదించాలన్నారు.

స్థలం ఆక్రమణకు యత్నించడం దారుణం

కందుకూరు : ప్రజానాయకుడు దామా చెంచయ్య కు మార్తె జోయాకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని ము న్సిపాలిటీ ఆక్రమించటానికి ప్రయత్నించటం దారుణమని నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టరు కొల్లా రాజమో హనరావు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కో ర్టు ఇంజక్షన్ ఆర్డర్ అమలులో ఉన్నా ఆ స్థలాన్ని తమ స్వాధీనంలోకి తీసుకునేందుకు మున్సిపల్ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

గ్రావెల్ అక్రమంగా తవ్వుకునే ఎమ్మెల్యే దొరకడం దురదృష్టకరం



మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

అల్లూరు, ఫిబ్రవరి 26 : విమానాశ్రయానికి సేకరించిన భూముల్లో గ్రావెల్‌ను అక్రమంగా త వ్వుకునే ఎమ్మెల్యే దొరకడం కావ లి నియోజకవర్గ ప్రజల దురదృ ష్టకరమని కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్లమెం టు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అ ధ్యక్షతన సోమవారం మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు గత ప్రభుత్వం రైతుల నుంచి భూము లు కొనుగోలు చేస్తే ఈ ఎమ్మెల్యే గ్రావెల్ తవ్వుకొని సొమ్ము చేసుకోవడం దౌర్భాగ్యమన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టులకు కూడా గత టీడీపీ హయాంలోనే శంకుస్థాపన చేసి నిధులను కేటాయించడం జరిగిందన్నారు.అయితే నేటి ప్రభుత్వంలో అవి తమ ఫలితం అని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అల్లూరు మండల పరిసర ప్రాం తాల రైతాంగం సాగునీటిని తెచ్చుకునేందుకు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వాటిల్లిందన్నారు. తా ను సంపాదించుకునేందుకు రాలేదని, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని కావ్య అ న్నారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, బుల్లా కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, పలగా టి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు ఇంటికొస్తే కడిగిపారేయాలి : ఇంటూరి



ఇంటింటి ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, ఫిబ్రవరి 26: వైసీపీ నాయకులు మీ ఇంటి కొస్తే హామీల అమలు విషయమై కడిగిపారేయాలని టీడీపీ ని యోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్ట ణంలోని 32వ వార్డులో సోమ వారం బాబు ష్యూరిటీ భవిష్య త్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సూ పర్‌సిక్స్ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, ముప్పవరపు వేణు, ఉన్నం వీరాస్వామి, డబ్బుగొట్టు మల్లికా ర్జున, దామా వెంకటేశ్వర్లు, మెట్ల అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వేళల మార్పుతో పంటలు నష్టపోతాం..

ఉలవపాడు, ఫిబ్రవరి 26 : విద్యుత్ వేళల మార్పుతో ఆకుకూర పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని కరేడు గ్రామ రైతులు సోమవారం మండల విద్యుత్ ఏఈ పీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. తీరప్రాంతమైన కరేడులో వేరుశనగతోపాటుగా సుమారు 100 ఎ కరాల్లో ఆకుకూరులు కూడా పండిస్తున్నామన్నారు. ఉదయం 5గంటలకు విద్యుత్ సరఫరాతో ఆకుకూర పంటకు నీళ్లు పెట్టుకుంటామన్నారు. అయితే 15 రోజుల నుంచి ఉదయం 8 గం టలకు విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఎండ సమయంలో నీళ్లు పెట్టినా ఫలితం ఉండ దన్నారు. ఎస్ఈతో మాట్లాడి ఎప్పటిలాగే ఉదయం 5గంటలకు కరెంటు సరఫరా వచ్చేలా చూస్తానని ఏఈ చెప్పారు.

'విశ్వకర్మ'కు బడుగులు పనికిరారా ?

కావలి,ఫిబ్రవరి26: విశ్వకర్మ పథకం కింద రుణాలు పొందటానికి బీజేపీ కార్యకర్తలే అ ర్హులా.. బడుగు, బలహీన వర్గాలవారు పనికి రారా..? అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అ ధ్యక్షుడు ఎస్. మల్లి ప్రశ్నించారు. సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేసి, ఆర్డీవో శీనానాయక్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లతో చేతివృత్తులవారికి, చిన్న వ్యాపారులకు రూ.లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు రుణసౌకర్యం కల్పిస్తున్నదని అన్నారు. ఈ పథకంలో దళిత, గిరిజనులకు అవకాశం ఇవ్వకుండా బీజేపీ కార్యకర్తలే దరఖాస్తులు చేసుకున్నారని ఆ యన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులకు పథకం వర్తించేలా చూడా లన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జే విజయరత్నం, చౌటూరు లక్ష్మ య్య, కత్తి వెంకటరత్నం, ఎస్‌కే హుస్సేన్, ఖాదర్ బాషా, సుబ్రహ్మణ్యం, విడవలూరు వెంక య్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలి

కావలి : పట్టణ జనాభా పెరుగుతున్నందున, కొన్ని గ్రామాలను మున్సిపాలిటీలో కలిపి నందున పారిశుధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని సీఐటీయూ నాయకులు పసు పులేటి పెంచలయ్య కోరారు. ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలి సి సోమవారం ఆర్డీవో శీనానాయక్‌కు వినతిపత్రం అందచేశారు. మున్సిపాలిటీలో ముసునూ రు, మద్దూరుపాడు,బుడంగుంట తదితర గ్రామాలను కలిపినా కొత్తగా పారిశుధ్య కార్మికు లను పెంచలేదన్నారు. చనిపోయిన, పదవీ విరమణ చెందిన వారి స్థానంలో కొత్త వారి ని యామకాలు చేపట్టలేదన్నారు.పట్టణ అవసరాలకు తగినట్లుగా కార్మికులను నియమించాల న్నారు. లేకుంటే ఉద్యమం చేపట్టాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వై. క్రిష్ణ మోహన్, టీ శీనయ్య, ఎం. పోలయ్య, క్రాంతికుమార్, వో రమేష్, కే. బాబు పాల్గొన్నారు.

బస్టాండ్లలో తాగునీటి వసతి లేక అవస్థలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 26: పట్ట ణంలోని ఆర్టీసీ, మున్సిపల్ బస్టాం డ్లలో ప్రయాణికులకు తాగునీటి వ సతి లేక అవస్థలు పడాల్సిన పరి స్థితి నెలకొని ఉంది. అవసరమైన సదుపాయాలన్ని కల్పిస్తామని ఆర్టీ సీ అధికారులు చెబుతున్నా వాటి ఆచరణలో అమలులోకి తీసుకరావ డం లేదు. దాహం వేస్తే ప్రయాణి కులు కూల్ డ్రింక్‌షా పులు, హోట ల్ దుకాణాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న తాగునీటి కుళా యిలు అలంకారప్రాయంగా దర్శనమిస్తు న్నాయి. వాటి ద్వారా నీరు వచ్చినా అవి వెచ్చగా ఉండడం, సకాలంలో వాటర్ ట్యాంకును శుభ్రం చేస్తున్నా రో, లేదో అన్న అనుమానాలతో ప్రయాణికులు నీటిని తాగలేకపోతు న్నారు. కొందరు ఆ నీటితో ముఖం, చేతులు శుభ్రం చేసుకుని సేదతీరుతున్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో నీరు రాని కుళాయిలు



శుభ్రతకు నోచుకోని వాటర్‌ట్యాంక్